

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

వరంగల్ fb.com/vaartha Digital

Published from Warangal, Karimnagar, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Ongole, Nizamabad, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

6-9-2026 ఆదివారం సంపుటి: 32 సంచిక: 218 పేజీలు: 8+16 వెల: 8.00



ఆఫ్రికా పెద్దది.. గ్రీన్‌లాండ్ చిన్నది! 5

లారీని ఢీకొన్న కారు.. 8 మంది యువకులు మృతి


# రెండేళ్లు ఓపిక పట్టండి



శనివారం న్యూఢిల్లీలో జాతీయ అవార్డులు గెలిచిన ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న ప్రధాని మోడీ

## డ్రగ్స్, మొబైల్స్ నుంచి విద్యార్థులను కాపాడండి

### వారిలో 'స్క్రీన్ బానిసత్వం' తగ్గించండి

### టీచర్లకు దిశానిర్దేశం చేసిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 5:** డ్రగ్స్, మొబైల్‌ఫోన్లకు బానిసలు కాకుండా చిన్నారులను నియంత్రించాల్సిన ప్రధాన బాధ్యత ఉపాధ్యాయులదేనని ప్రధాని నరేంద్రమోడీ పేర్కొన్నారు. శనివారం జాతీయ ఉపాధ్యాయుల దినోత్సవంసందర్భంగా జాతీయ టీచర్ అవార్డులు గెలిచిన వారితో ప్రధాని మోడీ మాట్లాడారు. ఢిల్లీలోని 7,లోక్‌కల్యాణ్ మార్గ్‌లో ఈ కార్యక్రమం జరిగింది. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుగెలిచిన వారితోమాట్లాడుతూ పిల్లలు ఎక్కువగా స్క్రీన్‌కు బానిస అవుతున్నట్లు చెప్పారు. మొబైల్ ఫోన్లకు పిల్లలు హత్తుకుపోతున్నారన్న ఉద్దేశాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఒకవేళ క్రీడల పట్ల పిల్లలో ఆసక్తి పెరిగితే, అప్పుడు ఆ స్క్రీన్ బానిసత్వం నుంచి వాళ్లు బయటపడే అవకాశాలు ఉంటాయని ప్రధాని మోడీఅన్నారు. క్రీడలు అంటే వీడియో గేమ్స్ కాదు అని ఆయన స్పష్టం చేశారు. పిల్లల్లో సృజనాత్మక పెంచాలని, వారిలో ఆటల

>>2

## హైదరాబాద్‌లో అతిపెద్ద ఎఐ డేటా సెంటర్

### రూ.70 వేల కోట్ల పెట్టుబడి

### 7 వేల మందికి ఉద్యోగావకాశాలు

### ప్రభుత్వంతో హైపర్ వాల్ట్ ఎంఒయు

### సిఎం రేవంత్‌తో సంస్థ ప్రతినిధుల భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబరు5:** హైదరాబాద్‌లో దేశంలోనే అతిపెద్ద ఏఐ డేటా సెంటర్ క్యాంపస్‌ను ఏర్పాటు చేయనున్నట్లు టీసీఎస్ అనుబంధ సంస్థ హైపర్ వాల్ట్ ప్రకటించింది. అందుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. టీసీఎస్ ప్రతినిధుల బృందం ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డితో శనివారం సచివాలయంలో సమావేశమైంది. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, మంత్రులు ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. టీసీఎస్ సీఈఓ కె. కృతివాసన్, సీఓఓ ఆర్తి సుబ్రమణియన్, హైపర్‌వాల్ట్ ప్రెసిడెంట్ వి. రాజన్న, హైపర్ వాల్ట్ సీఈఓ, ఎండీ దీపేష్‌నందా సమావేశంలోపాల్గొన్నారు. అమెరికా నుంచి వీడియో

>>2



శనివారం కొడంగల్‌లో సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న సిఎం రేవంత్. చిత్రంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రి దామోదర తదితరులు

## రోడ్డెక్కి ధర్నాలు చేయకండి..

### టీచర్ల పెండింగ్ సమస్యలన్నీ పరిష్కరిస్తా

### విద్యార్థుల భవిష్యత్తుపైనే గురిపెట్టండి..

### ఉపాధ్యాయ దినోత్సవంలో సిఎం రేవంత్‌రెడ్డి

### 123 మంది ఉత్తమ టీచర్లకు ఘన సత్కారం

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** దేశ భవితవ్యాన్ని తీర్చి దిద్దడంలో ఉపాధ్యాయులే కథానాయకులని ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌రెడ్డి అన్నారు. వెయ్యి రోజుల తమ పాలనలో విద్యావ్యవస్థను తీర్చి దిద్దడమే కాకుండా టీచర్ల సమస్యలను పరిష్కరించామని తెలిపారు.

>>2




5 అమెరికా ఉద్యోగం ఆశలు ఆవిరి!

హెచ్1బి వీసా ఫీజులు ఇక రెండులక్షల డాలర్లు పైనే!



2 'సర్' పొడిగించండి

సిఇసికి సిఇఒ సుదర్శన్‌రెడ్డి లేఖ



7 మహిళల ఆసియాకప్

భారత్ హ్యాట్రిక్ విక్టరీ

పాక్‌పై భారత్ జట్టు విజయం

సెమీస్‌కు దూసుకెళ్లిన హార్మన్‌ప్రీత్ జట్టు


## కాశ్మీర్‌లో భారీ ఎన్‌కౌంటర్

### లష్కరే టాప్ కమాండర్ యాసిర్ హతం

**శ్రీనగర్,సెప్టెంబరు 5:** జమ్ము కశ్మీర్‌లో ఉగ్రవాదుల ఏరివేత ప్రక్రియ కొనసాగుతోంది. శనివారం మధ్య కశ్మీర్‌లోని బుద్గాం జిల్లాలో భద్రతా బలగాలకు, ఉగ్రవాదులకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో పాకిస్థాన్‌కు చెందిన లష్కరే తోయి



బా (ఎల్‌ఈటీ) కమాండర్ యాసిర్ హతమయ్యాడు. యూస్‌మార్గ్ అటవీ ప్రాంతంలో ఈ ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. యూస్‌మార్గ్ ప్రాంతంలో ఉగ్రవాదుల సంచారంపై నిఘా వర్గాల నుంచి అందిన కచ్చితమైన సమాచారంతో స్పెషల్ ఫోర్సెస్, 53 రాష్ట్రీయ రైఫిల్స్ దళాలు సంయుక్తంగా కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించాయి. భద్రతా బలగాల రాకను గమనించిన ఉగ్రవాదులు కాల్పులకు

>>2

## రూ.18,250 కోట్ల ధాన్యం కొనుగోళ్లు



శనివారం సమీక్షలో మాట్లాడుతున్న మంత్రి ఉత్తమ్


### వానాకాలంలో 65 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణకు తెలంగాణ సన్నద్ధం

### అక్టోబరు 1 నాటికి రాష్ట్రవ్యాప్తంగా 8,283 కొనుగోలు కేంద్రాలు

### లోటుపాట్లకు తావులేకుండా ఏర్పాట్లు: మంత్రి ఉత్తమ్ ఆదేశం

**హైదరాబాద్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** వానాకాలం ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎక్కడా లోటుపాట్లకు తావులేకుండా పకడ్బందీగా రూ.18,250 కోట్ల అంచనా విలువతో చేపట్టడానికి కార్యాచరణను అమలు చేయాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డులు, రాష్ట్ర మరియు కేంద్ర గిడ్డంగుల సంస్థల గోదాములు, రైతు వేదికలు, ప్రభుత్వ భవనాలు, ఇతర అనుమతించబడిన ప్రదేశాలను పరిగణనలోకి తీసుకుని ప్రతి జిల్లా సమగ్ర నిల్వ ప్రణాళికను సిద్ధం చేయాలని మంత్రి సూచించారు. ధాన్యం రవాణా వాహనాలకు జీపీఎస్ ఆధారిత ట్రాకింగ్‌ను తప్పనిసరిగా అమలు చేయడంతోపాటు పొరుగు రాష్ట్రాల నుంచి అనధికారికంగా ధాన్యం రాకుండా సరిహద్దు తనిఖీ కేంద్రాలను మరింత బలోపేతంచేయాలని ఆదేశించారు. ధాన్యంకొనుగోలు యంత్రాంగం అంతా రైతు ప్రయోజనాల పరిరక్షణే పరమావధిగా పనిచేయాలి. కొనుగోలు కేంద్రాలను నిరంతరం తనిఖీ చేయాలి. రైతుల ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి. తూకం, నాణ్యత పరీక్షల్లో పూర్తి పారదర్శకత పాటించాలి. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు తరలిస్తూ, రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చూడాలి అని మంత్రి స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు నిరీక్షించాల్సిన పరిస్థితి రాకూడదని, ధాన్యం విక్రయించిన అనంతరం నగదు చెల్లింపుల్లోనూ ఎలాంటి జాప్యం జరగకూడదని స్పష్టం చేశారు.వానాకాలం ధాన్యం కొనుగోళ్లపై రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అదనపు కలెక్టర్లు, జిల్లా పౌర సరఫరాల అధికారులు, తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్లు, ఇతర ఉన్నతాధికారులతో శనివారం మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో శనివారం రోజు నిర్వహించిన సమీక్షా సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడారు. ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్-2026-27లో రాష్ట్రవ్యాప్తంగా 65 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణకు ప్రభుత్వం సన్నద్ధమవుతోందని వెల్లడించారు.రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 8,283 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. వీటిలో 3,180 ఐకేపీ కేంద్రాలు, 4,372 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కేంద్రాలు, మరో 731 ఇతర కొనుగోలు కేంద్రాలు ఉంటాయని వివరించారు. అక్టోబర్ 15 నుంచి ధాన్యం కొనుగోళ్లు ప్రారంభం కానున్న నేపథ్యంలో అక్టోబర్ 1 నాటికే అన్ని కొనుగోలు కేంద్రాలను సిద్ధం చేసి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను

>>2

3 పన్నీర్, డెయిరీ ఉత్పత్తులపై టిజిసేఫ్ దాడులు

వెయ్యి కిలోల పామాయిల్, 756 కిలోల గ్లిసెరాల్ సహా పలు రసాయనాలు జప్తు




మండలి సమావేశ మందిరంలో శనివారం జరిగిన సన్నాహక సమావేశంలో స్పీకర్ గడ్డం ప్రసాద్, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్, మంత్రి శ్రీధర్‌బాబు

## అసెంబ్లీ సమావేశాలకు అంతా సిద్ధం

### పోలీసు, ఇంటెలిజెన్స్ అధికారులు అప్రమత్తం

### కావాలి: ఛైర్మన్ గుత్తా సుఖేందర్

### సభ్యులు సహకరించాలి: స్పీకర్ ప్రసాద్ కుమార్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబరు5:** సోమవారం నుండి ప్రారంభం కానున్న అసెంబ్లీ). కౌన్సిల్) వర్షాకాల సమావేశాలు హాట్ హాట్‌గా జరిగే అవకాశం ఉంది. బిఆర్ఎస్,బిజెపి పక్షాలు అధికార పక్షంపై తీవ్ర విమర్శలు చేసేందుకు సన్నదం కాగా, అధికార పక్షం విపక్షాల దాడులను పకడ్బందీగా ఎదుర్కొనేందుకు పెద్ద ఎత్తున కసరత్తు చేస్తోంది. ఈ నేపథ్యంలో అసెంబ్లీ,మండలి సమావేశాల నిర్వాహణ, వసతులు, భద్రతా ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు, పోలీసు శాఖ ఉన్నతాధికారులతో శనివారం శాసన పరిషత్ సమావేశ మందిరంలో శనివారం సాయంత్రం సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశాన్ని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసన వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్ నిర్వహించారు. ఈ సమావేశంలో కౌన్సిల్ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, శాసన పరిషత్

>>2

## తెలంగాణ 'ఆర్ఆర్ రియల్ ఎస్టేట్'



హైదరాబాద్‌లో శనివారం నిర్వహించిన భూభారతిపై బిజెపి మహాదీక్షలో ప్రసంగిస్తున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

### రాహుల్ - రేవంత్ కంపెనీగా మార్చేశారు..

### 22ఎ భూములను బేషరతుగా తొలగించాలి

### భూభారతిపై బిజెపి మహాదీక్షలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్ (ధర్నాచౌక్), సెప్టెంబర్ 5, ప్రభాతవార్త:** 22ఏ నిషేధిత జాబితాలో చేర్చిన రైతుల, ప్రజల భూములను బేషరతుగా తొలగించాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. శనివారం ఇందిరాపార్కు ధర్నా చౌక్‌లో బీజేపీ రాష్ట్రశాఖ ఆధ్వర్యంలో భూభారతిపై చేపట్టిన మహాదీక్షకు ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్

>>2



రైతు మహాధర్నాలో హరీష్‌రావు

## షాపుల్లోని యూరియా యాప్‌ల్లో ఎలా వస్తుంది?

### సిఎం రేవంత్ దిగిపోవాలి

### రైతు మహాధర్నాలో హరీష్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి / దుబ్బాక, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త :** సిఎం రేవంత్‌రెడ్డి రైతులను రాబందుల్లా

>>2

### డిసెంబరు 7 నుంచి

## తెలంగాణ గ్లోబల్ సమ్మిట్

### ప్రపంచస్థాయి పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యం: మంత్రి శ్రీధర్‌బాబు



**హైదరాబాద్, సెప్టెంబరు 5 ప్రభాతవార్త:** పపంచస్థాయి పెట్టుబడులను ఆకర్షించి, కొత్త పరిశ్రమల ఏర్పాటు ద్వారా ఇక్కడి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నదే మా ప్రభుత్వ సంకల్పం అని మంత్రి శ్రీధర్‌బాబు వెల్లడించారు. శనివారం ప్రభుత్వం డిసెంబర్ 7,8,9 తేదీల్లో అత్యంత ప్రతిష్మాత్మకంగా నిర్వహించనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2026 ఏర్పాట్లు, రోడ్ షోలు, ఎంవోయూలు, ఇతర అంశాలపై ఆబిడ్స్‌లోని ఇండస్ట్రీస్ డైరెక్టర్ కార్యాలయంలో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించి, అధికారులకు మంత్రి శ్రీధర్ బాబు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్లోబల్ సమ్మిట్‌ను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకుంటామని, తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2026ను రాష్ట్ర ప్రతిష్ఠను ఇనుమడింపజేసేలా అత్యంత ప్రతిష్మాత్మకంగా నిర్వహించేలా ఏర్పాట్లు

>>2



హైదరాబాద్‌లో సిఎం రేవంత్‌తో భేటీ అయిన టిసిఎస్ ప్రతినిధుల బృందం. చిత్రంలో మంత్రులు శ్రీధర్‌బాబు, ఉత్తమ్

# అతిపెద్ద ఎఐ డేటా సెంటర్

>> కన్సర్సెన్స్ ద్వారా ఓపెన్ ఏఐ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ ఉదయ్ రుద్రరాజు(అమెరికా నుంచి వర్చువల్‌గా) సమావేశంలో పాల్గొన్నారు.ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ప్రభుత్వ సలహాదారు కె.రామకృష్ణారావు, ఇన్వెస్ట్ తెలంగాణ సీఈఓ బి. అజిత్‌రెడ్డి, టీజీఐఐసీ ఎండీ కె.శశాంక, పరిశ్రమల శాఖ ప్రత్యేక కార్యదర్శి కృష్ణాదిత్య, డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ నిఖిల్ చక్రవర్తి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. హైదరాబాద్‌లో 250 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో 1 గిగావాట్ (1,000 మెగావాట్లు) సామర్థ్యంతో ఈ అత్యాధునిక ఏఐ డేటా సెంటర్ క్యాంపస్‌ను అభివృద్ధి చేయనున్నారు. హైపర్‌వాల్ట్‌తో పాటు భాగస్వామ్య సంస్థలు ఈ ప్రాజెక్టు నిర్మాణం, నిర్వహణకు దాదాపు రూ.70 వేల కోట్లు పెట్టుబడి పెట్టనున్నాయి. ఈ ప్రాజెక్టుతో ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 7 వేల ఉద్యోగాలు అందుబాటులోకి రానున్నాయి. ప్రపంచంలోని అగ్రశ్రేణి ఏఐ కంపెనీలు, హైపర్‌స్కేలర్లు, గ్లోబల్ ఎంటర్‌ప్రైజెస్‌కు అవసరమైన భారీ కంప్యూటింగ్ మౌలిక వసతులను ఈ క్యాంపస్ అందించనుంది. అధిక సామర్థ్యమున్న కంప్యూటింగ్ వ్యవస్థలు, లిక్విడ్ కూలింగ్ వంటి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఈ కేంద్రాన్ని తీర్చిదిద్దనున్నారు. దేశంలోనే అత్యంత అధునాతన, అతిపెద్ద ఏఐ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ క్యాంపస్‌లలో ఇది ఒకటిగా నిలవనుంది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణకే కాకుండా దేశానికి ఇది చారిత్రాత్మక ప్రాజెక్టు అని అన్నారు. ఏఐ విప్లవంలో హైదరాబాద్ ప్రపంచస్థాయిలో అగ్రగామిగా ఎదుగుతోందని అభిప్రాయపడ్డారు. ఇంత పెద్ద ఇన్వెస్ట్‌మెంట్ తెలంగాణకు రావడం సంతోషంగా ఉందని తెలిపారు. తెలంగాణకు ఇది మంచి గుడ్ న్యూస్ అని చెప్పారు. టాటా సన్స్ చైర్మన్ చంద్రశేఖరన్‌ను దావోస్‌లో కలిసి పెట్టుబడులు పెట్టాలని తాము కోరామని ప్రస్తావించారు. టాటా, టీసీఎస్, హైపర్ వాల్ట్ చేపట్టిన వన్ గిగావాట్ డేటా సెంటర్ రాష్ట్రంలో రూ.70 వేల కోట్ల భారీ పెట్టుబడి పెడుతోందని వెల్లడించారు. ఈ ప్రాజెక్టుతో 7 వేల మందికి ఉద్యోగాలు వస్తాయని చెప్పుకొచ్చారు. టాటా ప్రాజెక్టుతో బ్లూకాలర్ ఉద్యోగాలు పెరుగుతాయని పేర్కొన్నారు. గ్లోబల్ సమ్మిట్‌లో చెప్పినట్లుగానే తాము పనిచేస్తున్నామని సీఎం పేర్కొన్నారు. 2037 నాటికి వన్ ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యమని ఉద్ఘాటించారు. 2047 నాటికి త్రీ ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యంగా పనిచేస్తున్నామని వివరించారు. తమ ప్రభుత్వ లక్ష్యాలను చేరుకోవడానికి తాము కష్టపడి పనిచేస్తున్నామని అన్నారు. ఏఐ అసిస్టెంట్ రోల్స్ ప్లేస్ చేస్తోందని.. కానీ బ్లూ కాలర్ జాబ్స్‌ను రిప్లేస్ చేయదని చెప్పారు. 2037 వరకు తామే తెలంగాణలో అధికారంలో ఉంటామని వెల్లడించారు. 2028 జూన్ 2వ తేదీన ఈ ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉండాలని అన్నారు. పర్యావరణానికి అనుకూలంగా గ్రీన్ ఎనర్జీ, వాటర్ న్యూట్రల్ డిజైన్‌తో ఈ క్యాంపస్‌ను అభివృద్ధి చేయనున్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన చర్చలకు 2026 జనవరిలో దావోస్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, టాటా సన్స్ చైర్మన్ ఎన్. చంద్రశేఖరన్ మధ్య జరిగిన సమావేశం నాంది పలికింది. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం, టీసీఎస్ ప్రతినిధులతో పలుమార్లు చర్చలు జరిపి కొద్ది నెలల్లోనే ప్రాజెక్టును కార్యరూపంలోకి తీసుకొచ్చాయి. దేశంలోని మరో ఐదు రాష్ట్రాల నుంచి పోటీ ఉన్నప్పటికీ తెలంగాణ ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును సాధించింది. ఈ ప్రాజెక్టుతో హైదరాబాద్‌ను గ్లోబల్ ఏఐ, డేటా సెంటర్ హబ్‌గా తీర్చిదిద్దాలన్న ప్రభుత్వ లక్ష్యం మరింత చేరువైంది.

## 'సర్' పొడిగించండి: సిఇసికి సిఇఒ సుదర్శన్‌రెడ్డి లేఖ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబరు5:** ఎస్ఐఆర్ గడువు పొడిగించాలని కేంద్ర ఎన్నికల కమిషన్‌కు సీఈవో సుదర్శన్‌రెడ్డి లేఖ రాశారు. అభ్యంతరాలు, క్లెయిమ్‌ల గడువు ఈనెల 16తో ముగియనుండగా, 3 వారాలు పొడిగించాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ఇవాళ్టి వరకు 47.79లక్షల ఓటర్లకు నోటీసులు జారీ చేశారు. నోటీసులో ఇచ్చిన సమయానికి 32.39 లక్షల మంది ఓటర్లు హాజరు కాలేకపోయారు. రాష్ట్రవ్యాప్తంగా 5,74,504 మంది హియరింగ్ పూర్తి అయింది. ప్రస్తుత షెడ్యూల్ ప్రకారం ముసాయిదా ఓటర్ల జాబితాపై ఫిర్యాదులు, అభ్యంతరాలను ఈనెల 16 వరకు స్వీకరిస్తారు. అనంతరం నోటీసుల జారీ, విచారణ, అభ్యంతరాల పరిష్కార ప్రక్రియ అక్టోబర్ 15 వరకు కొనసాగుతుంది. చివరగా అక్టోబర్ 19న తుది ఓటర్ల జాబితా ప్రచురించాల్సి ఉంది. రాజకీయ పార్టీలు,ఓటర్ల వినతి మేరకు మరో ఛాన్స్ ఇవ్వాలని సీఈవో సుదర్శన్‌రెడ్డి కేంద్ర ఎన్నికల సంఘానికి విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే సిఎం రేవంత్‌రెడ్డి సైతం గడువు పొడిగించాలని లేఖ రాశారు.

## 'ఆర్‌ఆర్ రియల్ ఎస్టేట్'

>> నేడు ప్రజా పీడనగా వ్యవహరిస్తూ, తెలంగాణ రాష్ట్రాన్ని రేవంత్‌రెడ్డి-రాహుల్‌గాంధీ ప్రైవేట్ లిమిటెడ్ రియల్ ఎస్టేట్ కంపెనీగా మార్చేశారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో 22ఏ జాబితా, భూముల అమ్మకాలు, ప్రైవేట్ సెటిల్మెంట్ల ద్వారా దోచుకున్న వేలాది కోట్ల రూపాయల సంపదను కాంగ్రెస్ అధిష్టానానికి, రాహుల్ గాంధీకి ఢిల్లీకి కప్పం కడుతున్నారని, ఇతర రాష్ట్రాల ఎన్నికల ఖర్చులకు తెలంగాణ ప్రజా ధనాన్ని తరలిస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల విధానం ఒక్కటేనని, దోపిడి, అవినీతి, అహంకారం, నిర్లక్ష్యంలో రెండు పార్టీలకు తేడాలేదని స్పష్టం చేశారు. నాడు కేసీఆర్ కుటుంబం దోచుకుంటే నేడు కాంగ్రెస్ నేతలు ఎక్కడికక్కడ దోచుకుంటూ, ఉద్యోగులకు నెలనెలా జీతాలు కూడా ఇవ్వలేని దుస్థితికి రాష్ట్రాన్ని తీసుకువచ్చారని ఆరోపించారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో సుమారు 60లక్షల ఎకరాలకు పైగా భూములను 22ఏ కింద చేర్చి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ధ్వజమెత్తారు. ధరణిలోని లోపాలను సరిదిద్దాల్సింది పోయి, వాటిని రెండింతలు మూడింతలు చేసి, మరింత అవినీతికి తెరలేపారని అన్నారు. అధికారులు, నేతలు చేస్తున్న ప్రతి అక్రమం బీజేపీ నాయకుల, కార్యకర్తల సెల్ ఫోన్లలో సేవ్ అవుతోందని, 2029లో కేంద్రంలో, రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రతి పైగా లెక్కతేల్చి, జుట్టుపట్టి వసూలు చేసి, పేద ప్రజలకు న్యాయం చేస్తామని స్పష్టం చేశారు. పేద ప్రజలకు అన్యాయం జరుగుతూ ఉంటే బీజేపీ చూస్తూ ఊరుకోదని, ఫీజు రీయింబర్స్‌మెంట్ మొదలుకొని 22ఏ భూ సమస్య వరకు ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్రరావు మాట్లాడుతూ రైతులను, పేదలను భయభ్రాంతులకు గురిచేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం 22ఏ చట్టం తీసుకువచ్చిందని, ఈ చట్టం కేవలం అవినీతిని న్యాయబద్ధం చేసేందుకు, పేద ప్రజల భూములను గుంజుకునేందుకు తీసుకువచ్చారని అని ఆరోపించారు. బంగారు కలలు కని, సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో గతంలో బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ ఫ్యామిలీ బాగుపడితే, నేడు కాంగ్రెస్ పాలనలో రేవంత్ అండ్ బ్రదర్స్ బాగుపడుతున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణలో 22ఏ తో 50లక్షల మంది పేదలు తమ భూమిపై హక్కును కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

పేద ప్రజల పక్షాన పోరాడేందుకు బీజేపీ అనుమతి ఇవ్వలేదని, అసెంబ్లీ వంకతో బీజేపీ ధర్నాకు అనుమతి నిరాకరించారని, కోర్టు నుంచి అనుమతి తెచ్చుకుని, ధర్నా చేస్తున్నామని తెలిపారు. తెలంగాణలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమేనని, ప్రజలకు న్యాయం చేసేది కేవలం బీజేపీ పార్టీ మాత్రమేనని స్పష్టం చేశారు. ఎంపీ ఈటెల రాజేందర్ మాట్లాడుతూ హిట్లర్ కంటే క్రూరమైన పాలన రేవంత్‌రెడ్డి కొనసాగిస్తున్నాడని, ప్రజల ఉసురు పోసుకుంటున్న రేవంత్ సర్కార్ గద్దె దిగేవరకు విశ్రమించేది లేదని శపథం చేస్తున్నామన్నారు. రంగనాథ్ మీద తనకు ఎటువంటి వ్యక్తిగత కోపం లేదని, కానీ పేద ప్రజల జోలికి వస్తే మాత్రం ఊరుకోబోమని హెచ్చరించారు. రాత్రికి రాత్రే భూభారతిలో మార్పులు చేస్తున్నారని, 22ఏ వల్ల ఎక్కువ వేదన అనుభవిస్తున్నది మల్కాజ్‌గిరి నియోజకవర్గ ప్రజలేనని స్పష్టం చేశారు. పేదల ఇళ్లను కూలుస్తున్న రేవంత్ సర్కార్‌ను గద్దె దించే వరకు విశ్రమించేది లేదని, రక్తం చిందించైనా ఈ ప్రభుత్వ దుర్మార్గాలను అడ్డుకుంటామని తెలిపారు. ఈ దీక్షా కార్యక్రమంలో హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, డి.కె.అరుణ, అదిలాబాద్ ఎంపీ గోడం నగేష్, ఎంపీ డాక్టర్ కే.లక్ష్మణ్, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డి, వెంకట్‌రమణారెడ్డి, రామారావు పటేల్, ఎమ్మెల్సీ కొమురయ్య, మాజీ ఎమ్మెల్యే రత్నం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ గౌతంకుమార్, మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### వారం - వర్జ్యం

**06-09-2026, ఆదివారం**
**శ్రీ పరాభవ నామ సంవత్సరం,**
**శ్రావణం మాసం, దక్షిణాయణం,**
**వర్ష ఋతువు, కృష్ణపక్షం, పుబ్బ కార్తె,**
తి.దశమి రా.7.29, న.ఆరుద్ర రా.7.52
వ. లేదు
దు.సా.4.33 - సా.5.22
రాహు. సా.4.30-సా.6.00
శుభ ఉ.6.00-ఉ.7.00.

### వార్తాఫలం

**మేషం :** ఉద్యోగయత్నాలకు అనుకూలమైన కాలం.కుటుంబ సభ్యులతో ఏర్పడిన మాటపట్టింపులు తొలగుతాయి.

**వృషభం :** ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి.భూవివాదాలు తీరి లబ్ధి పొందుతారు.

**మిథునం :** కాంట్రాక్టులు పొందుతారు. వివాహ యత్నాలు ఫలిస్తాయి. వస్తు, లాభాలు పొందుతారు.

**కర్కాటకం :** నూతన వ్యాపారాలు ప్రారంభించి విజయవంతంగా పూర్తి చేస్తారు.ఉద్యోగాలలో హోదాలు పొందుతారు.

**సింహం :** కొత్త వ్యాపారాలలో తొందరపాటు వద్దు. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి.కొత్త పరికరాలు కొనుగోలు .

**కన్య :**దూరప్రాంతాల నుండి వచ్చిన సమాచారం ఆశ్చర్య పరుస్తాయి. నూతన వ్యాపారాలు ప్రారంభిస్తారు.

**తుల :**ప్రముఖుల నుండి ఆహ్వానాలు అందుతాయి. ఆర్థిక పరిస్థితి సంతృప్తి కరంగా వుండును. నూతన వస్తు, వస్త్ర కొనుగోలు.

**వృశ్చికం :**పాత మిత్రులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. సోదరుల నుండి కీలక సమాచారం అందుతుంది.

**ధనుస్సు :** బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు. పనుల్లో జాప్యం జరిగినా చివరికి పూర్తి చేస్తారు.

**మకరం :** పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. జీవిత భాగస్వామి సలహాతో ముందుకు సాగుతారు.

**కుంభం :** ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు. విందు, వినోదాలు, శుభకార్యాలలో చురుకుగా పాల్గొంటారు.

**మీనం :**పనులు సకాలంలో పూర్తిచేస్తారు. దూరప్రాంతాలనుండి విలువైన సమాచారం అందుతుంది. ప్రోత్సాహం లభిస్తుంది.

-శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# అసెంబ్లీ సమావేశాలకు అంతా సిద్ధం

>> కార్యదర్శి డాక్టర్ వి. నరసింహా చార్యులు, శాసనసభ కార్యదర్శి రేండ్ల తిరుపతి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ప్రిన్సిపల్ సెక్రటరీ జిఏడి అహ్మద్ నదీమ్, డిజిపి సివి ఆనంద్, ప్రిన్సిపల్ సెక్రటరీ (హోం) శిఖా గోయల్, డిబి (లా ఆర్డర్) మహేష్ భగవత్, అడిషనల్ డిజి (ఇంటెలిజెన్స్) విజయకుమార్, హైదరాబాద్ సిటీ కమిషనర్ విసి సజ్జనార్, ఇంటెలిజెన్స్ ఐజి కార్తికేయ, అసెంబ్లీ, కౌన్సిల్ చీఫ్ మార్షల్స్ కర్ణాకర్,సంజీవ రెడ్డి తదితరు పాల్గొన్నారు. సమావేశంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ సోమవారం నుండి తెలంగాణ రాష్ట్ర శాసనసభ, శాసన పరిషత్ సమావేశాలు ప్రారంభం అవుతున్నాయని పేర్కొన్నారు. గత సమావేశాలు సజావుగా జరగడానికి సహకరించిన రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, పోలీసు శాఖ, శాసనసభ అధికారులు, సిబ్బంది అందరికీ ధన్యవాదాలు తెలిపారు. గతంలో లాగానే ఈ సమావేశాలకు కూడా రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు సహకారం అందించాలి,సభ్యులు అడిగిన సమాచారాన్ని సాధ్యమైనంత త్వరగా అందించాలని సూచించారు. సభ్యులకు అందించే మెటీరియల్ ను తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషలలో ముందస్తుగా సమర్పిస్తే, సభ్యులు చదువుకుని సమావేశాలకు హాజరవుతారని చెప్పారు.శాఖలకు సంబంధించిన చర్చ జరుగుతున్నప్పుడు సంబంధిత శాఖల అధికారులు అందుబాటులో ఉంటూ మంత్రులకు, సభ్యులకు తగిన సమాచారం అందిస్తూ సహకరించాలని చెప్పారు. శాసనసభ, శాసనమండలి సమావేశాలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా జరగడానికి పోలీసు శాఖ తరుపున అవసరమైన చర్యలు తీసుకోవాలని చెప్పారు. సభ లోపల, బయట కూడా ప్రశాంత వాతావరణం ఉంటేనే సమావేశాలు సజావుగా జరుగుతాయని, తెలంగాణ పోలీసు శాఖకు దేశ వ్యాప్తంగా సమర్థవంతమైనదిగా పేరుంది. ఈసారి సమావేశాలు కూడా విజయవంతంగా జరగడానికి అవసరమైన రక్షణ,బందోబస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ శాసన మండలి, శాసన సభ సమావేశాలు విజయవంతంగా నిర్వహించాలి. సభలు సజావుగా జరిగేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని చెప్పారు. గతంలో మాదిరిగా కాకుండా ఇంకా వేగంగా అధికారులు పని చేయాలని,సమావేశాలు జరిగే సమయంలో అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉండాలని చెప్పారు. నోడల్ అధికారులను నియమించి, సమావేశాలు సక్రమంగా నిర్వహించాలని చెప్పారు. ఈ సారి సమావేశాలు హాట్ హాట్ గా జరిగే అవకాశం ఉందని, పోలీస్ శాఖ చాలా అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది, ఇంటెలిజెన్స్ అధికారులు త్వరగా సమాచారం అసెంబ్లీ అధికారులకు అందించాలని చెప్పారు. ధర్నాలు, రాస్తారోకోలు జరగకుండా ప్రశాంతంగా సమావేశాలు జరిగేలా అధికారులు చూడాలని చెప్పారు. శాసన వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ చైర్మన్, స్పీకర్ సూచనలను ఖచ్చితంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. ఒకరోజు ముందే సంబంధిత ప్రశ్నలకు జవాబులను అందజేయాలని చెప్పారు. ఉభయ సభల సమావేశాల సమయంలో ప్రభుత్వం బాధ్యతగా ఉంటూ పూర్తి స్థాయిలో సహకరిస్తామన్నారు. ప్రతి శాఖ తరుపున ఒక అధికారి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారు.

ప్రభుత్వం నుంచి పూర్తి స్థాయిలో సహకరిస్తామని చెప్పారు. ప్రభుత్వ కార్యనిర్వాహక వ్యవస్థ సమర్థతకు ఉభయ సభల సమావేశాలు నిదర్శనం. అందుకే ప్రభుత్వ యంత్రాంగం తరుపున పటిష్టమైన చర్యలు తీసుకుని సమావేశాలు విజయవంతంగా జరపడానికి సహకరిస్తామన్నారు. కాగా, ఈ వర్షాకాల సమావేశాల్లో పలు కీలక బిల్లులు ప్రవేశపెట్టడంతో పాటు, ప్రజలు ఎదుర్కొంటున్న పలు ముఖ్యమైన సమస్యలపై సుదీర్ఘంగా చర్చించే అవకాశాలు ఉన్నాయి. మరోవైపు, ప్రజా సమస్యలపై ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు విపక్షాలు కూడా సిద్ధమవుతున్నాయి. దీంతో ఈసారి వర్షాకాల సమావేశాలు వాడీవేడిగా సాగే సూచనలు కనిపిస్తున్నాయి. వర్షాకాల సమావేశాలు ఎన్ని రోజుల పాటు కొనసాగుతాయనేది బిజినెస్ అడ్వైజరీ కమిటీబీఏసీ సమావేశంలో నిర్ణయించనున్నారు. రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు, కొత్త బిల్లుల ఆమోదం లాంటివి ప్రభుత్వ అజెండాగా ఉంటాయి.

## రూ.18,250 కోట్ల ధాన్యం కొనుగోళ్లు

>> ఆదేశించారు.కేంద్ర ప్రభుత్వం గ్రేడ్-ఏ రకం ధాన్యానికి క్వింటాలుకు రూ.2,461, సాధారణ రకం ధాన్యానికి రూ.2,441 కనీస మద్దతు ధరగా నిర్ణయించిందని తెలిపారు. దీనికి అదనంగా రాష్ట్ర ప్రభుత్వం గుర్తించిన ఏడు ప్రాధాన్య సన్న రకాల ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్ చెల్లించనున్నట్లు చెప్పారు.బీపీటీ-5204, ఆర్ఎన్ఆర్-15048, కెఎన్ఎం-1638, జై శ్రీరామ్, హెచ్ఎంటీ-సోనా, డబ్ల్యూజీఎల్-44, కేఎన్ఎం-7715 రకాలకు ఈ బోనస్ వర్తిస్తుందని వెల్లడించారు. ఈ ఏడు రకాలను ఏకపక్షంగా ఎంపిక చేయలేదని, దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లలో ఉన్న డిమాండ్‌ను శాస్త్రీయంగా అధ్యయనం చేసిన అనంతరమే మెరుగైన ధర లభించే అవకాశమున్న రకాలను గుర్తించామని వివరించారు.ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించినా, బహిరంగ మార్కెట్‌లో అమ్ముకున్నా రైతుకు గిట్టుబాటు ధర లభించాలన్నదే ప్రభుత్వ అంతిమ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. తెలంగాణ బియ్యానికి దేశీయ మార్కెట్‌తోపాటు అంతర్జాతీయ స్థాయిలోనూ స్థిరమైన ఎగుమతి మార్కెట్‌ను అభివృద్ధి చేసేందుకు దీర్ఘకాలిక వ్యూహాన్ని రూపొందించాలని అధికారులకు సూచించారు.ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేసిన ధాన్యాన్ని కొన్ని సందర్భాల్లో కొనుగోలు ధర కంటే తక్కువకు విక్రయించాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. తెలంగాణ బియ్యం ఎగుమతులను ప్రోత్సహించి, అంతర్జాతీయ మార్కెట్‌లో స్థిరమైన డిమాండ్‌ను సృష్టించగలిగితే రాష్ట్ర రైతులకు మెరుగైన ధర లభించడంతోపాటు ధరల వ్యత్యాసం కారణంగా ప్రభుత్వంపై పడుతున్న ఆర్థిక భారాన్ని కూడా తగ్గించవచ్చని అభిప్రాయపడ్డారు.తెలంగాణలో పంటల సాగు విధానంలో వస్తున్న సానుకూల మార్పులను మంత్రి ప్రస్తావించారు. ప్రస్తుత వానాకాలంలో 57.70 లక్షల ఎకరాల్లో వరి సాగు జరిగిందని, 119.57 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని ప్రభుత్వం అంచనా వేసినట్లు తెలిపారు. ఇందులో తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ ద్వారా 45 లక్షల మెట్రిక్ టన్నుల సన్న ధాన్యం, 20 లక్షల మెట్రిక్ టన్నుల దొడ్డు ధాన్యం కలిపి మొత్తం 65 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. నవంబర్, డిసెంబర్ నెలల్లో ధాన్యం రాక గరిష్ఠ స్థాయికి చేరుతుందని మంత్రి తెలిపారు. నవంబర్‌లో 24.72 లక్షల మెట్రిక్ టన్నులు, డిసెంబర్‌లో 25.32 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉన్నందున ముందస్తుగానే గోదాములు, గన్నీ సంచులు, రవాణా వాహనాలు, హమాలీలు, తూకం మరియు నాణ్యత నిర్ధారణ పరికరాలను సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. ఈ సీజన్‌కు మొత్తం 16.25 కోట్ల గన్నీ సంచులు అవసరమవుతాయని, ప్రస్తుతం 3.50 కోట్ల సంచులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మిగిలిన సంచుల సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, సంచాలకుడు శ్యామ్ ప్రసాద్, అదనపు సంచాలకుడు రోహిత్ సింగ్‌తోపాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## డిసెంబరు 7 నుంచి తెలంగాణ గ్లోబల్ సమ్మిట్

>> చేస్తున్నామన్నారు. పెట్టుబడుల గమ్యస్థానంగా తెలంగాణను మరింత బలోపేతం చేసేలా, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా నిలిచేలా పలు పాలసీలను ఆవిష్కరించేందుకు కసరత్తు చేస్తున్నామన్నారు. తెలంగాణ బ్రాండ్ ఇమేజ్‌ను విశ్వవ్యాప్తం చేసేలా దేశీయ, అంతర్జాతీయ స్థాయిలో సమ్మిట్‌కు విస్తృత ప్రచారం లభించేలా రోడ్ షోలను నిర్వహించేలా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించామని వెల్లడించారు. తెలంగాణలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, పరిశ్రమల ఏర్పాటుకు ఉన్న అనుకూలతలపై ఈ సమ్మిట్ వేదికగా పారిశ్రామికవేత్తలకు విస్తృత అవగాహన కల్పించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. సమ్మిట్‌లో కుదిరిన ఎంవోయూలను క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయిలో ల్యాండింగ్ అయ్యేలా ప్రత్యేక చొరవ తీసుకుంటున్నామని, ప్రతి ఎంఒయుపై ఎప్పటికప్పుడు పకడ్బందీగా ఫాలో అప్ చేస్తున్నట్లు తెలిపారు. భారీగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే రంగాలకు ఈ సమ్మిట్‌లో అత్యంత ప్రాధాన్యం ఇవ్వనున్నాం విదేశీ డెలిగేట్లు, పారిశ్రామిక దిగ్గజాలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా లాజిస్టిక్స్, ప్రోటోకాల్, హాస్పిటాలిటీ ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించామని, శాఖల మధ్య సమన్వయం లోపించకుండా ప్రతి శాఖకు స్పష్టమైన బాధ్యతలు, టైమ్‌లైన్లు నిర్దేశించినట్లు తెలిపారు.



న్యూఢిల్లీలో శనివారం మెట్రో రైలులో ప్రయాణిస్తూ చిన్నారితో ముచ్చటిస్తున్న ప్రధాని మోడీ

## మెట్రోలో ప్రయాణించిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 5:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శనివారం శ్రీరామ్ కాలేజ్ ఆఫ్ కామర్స్ శతాబ్ది వేడుకలకు హాజరయ్యేందుకు ఢిల్లీ మెట్రోలో ప్రయాణిస్తూ కళాశాలకు చేరుకున్నారు.ఎస్ఆర్‌సీసీ శతాబ్ది వేడుకల్లో ప్రసంగించేందుకు వెళ్లే ముందు మోడీ మెట్రో కార్డుతో రైలులో ప్రయాణించారు. ఈ సందర్భంగా మెట్రోలో ఉన్న ప్రయాణికులు, విద్యార్థులతో ఆయన ముచ్చటించారు. సాధారణ ప్రయాణంగా ఉండే మెట్రో ప్రయాణం ప్రధాని తమతో కలిసి ప్రయాణించడంతో అక్కడి వారికి ప్రత్యేక అనుభవంగా మారింది.మెట్రోలో ప్రయాణిస్తున్న సమయంలో మోడీ పలువురు ప్రయాణికులు, విద్యార్థులతో మాట్లాడారు. అనంతరం ఎస్ఆర్‌సీసీకి చేరుకున్నారు. 100 ఏళ్ల ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న ఎస్ఆర్‌సీసీఎస్ఆర్‌సీసీ స్థాపించి 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శతాబ్ది వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ప్రధాని మోడీముఖ్య అతిథిగా హాజరయ్యారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఈ వేడుకలు నిర్వహించటం విశేషం.

## డ్రగ్స్, మొబైల్స్ నుంచి విద్యార్థులను కాపాడండి

>> పట్ల ఆసక్తి పెంచేలా చేయాలన్నారు. ఈ నేపథ్యంలో ఇలాంటి ప్రోగ్రామ్‌లను డిజైన్ చేయాలని టీచర్లకు ప్రధాని సలహా ఇచ్చారు. డ్రగ్స్ అంశాన్ని కూడా ఆయన ప్రస్తావించారు. కొన్ని ప్రధాన నగరాలు, యూనివర్సిటీల్లో ఈ సమస్య ఉందని, కానీ దీని పట్ల సరైన అవగాహన లేదని, ఎటువంటి వివరణ లేకుండానే కొన్ని సార్లు ఆంక్షలు అమలు చేస్తున్నారని అన్నారు. పిల్లల ప్రవర్తన పట్ల టీచర్లు ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, వారిలో జరుగుతున్న బిహేవియర్ మార్పులను పరిశీలించాలన్నారు. యావత్ విద్యా వ్యవస్థకు తాను ఒక్క విషయాన్ని చెప్పాలనుకుంటున్నానని, కేవలం పాఠ్య పుస్తకాల బోధనలతో మాత్రమే కాదు, పిల్లలతో మమేకంగా కలిస్తేనే వారిలో మార్పు వస్తుందన్నారు. బాల్యాన్ని అంతం చేయవద్దు అని, ఆ బాల్యాన్ని రక్షించే సామర్థం టీచర్లకు ఉందని, పిల్లలు సజీవంగా ఉండేందుకు కావాల్సిన చర్యలన్నీ చేపట్టడమే టీచర్ల బాధ్యత అని ప్రధాని మోదీ తెలిపారు. టీచర్స్ డే సందర్భంగా ఆయన మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఎస్ రాధాకృష్ణన్‌కు నివాళి అర్పించారు.

## యాప్‌ల్లో ఎలా వస్తుంది?

>> పీక్కుతింటున్నారు.. సమయం వచ్చినప్పుడు అదే రైతులు నీ రెక్కలు విరుస్తారని మాజీ మంత్రి, బిఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీష్‌రావు అన్నారు. సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం హబ్సీపూర్‌లో శనివారం నిర్వహించిన రైతు మహాధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. రైతుల పాలిటి సిఎం రేవంత్‌రెడ్డి రాక్షసుడిలాగా మారిండని ధ్వజమెత్తారు. కష్టకాలంలో కెసిఆర్ కాళేశ్వరం కట్టి మల్లన్నసాగర్ ద్వారా నీటిని విడుదల చేసి దుబ్బాక ప్రాంతంలోని కూడవెల్లి వాగుతో పాటు చెరువులు, కుంటలు, చెక్ డ్యాంలు నింపారని తెలిపారు. రేవంత్‌రెడ్డి మాత్రం కాళేశ్వరం మొత్తం పనిరాకుండ చేశాడని పేర్కొన్నారు.దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి తదితరులు మాట్లాడారు. అనంతరం రైతులో కలిసి వంటావార్పు నిర్వహించి రైతులకు స్వయంగా భోజనం వడ్డించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ యాదవరెడ్డి, నాయకులు రాధాకృష్ణశర్మ, సోలిపేట సతీష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రెండేళ్లు ఓపిక పట్టండి

>> తెలంగాణ వచ్చిన పదేళ్ల పాటు గత పాలకులు విద్యను, టీచర్ల సమస్యలను గాలికొదిలేశారని గుర్తు చేశారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శనివారం కొడంగల్‌లో 123 మంది రాష్ట్ర ఉత్తమ టీచర్లను ఘనంగా సత్కరించారు. సీఎం మాట్లాడుతూ రానున్న రెండేళ్ల పాటు విద్యార్థులపైనే గురి పెట్టాలని టీచర్లకు సూచించారు. దేశంలోనే ఆదర్శమైన విద్యావిధానానికి తెలంగాణ దిక్సూచిగా మార్చాలని ఆశాభావం వ్యక్తం చేశారు. జాతీయ స్థాయిలో మన విద్యావిధానంపై చర్చ జరగాలన్నారు. రానున్న రెండేళ్లలో టీచర్ల పెండింగ్ సమస్యలన్నీ పరిష్కరిస్తామని పరోక్షంగా హామీ ఇచ్చారు. టీచర్లు తమ సమస్యల కోసం రోడ్లెక్కి ధర్నాలు చేయడం శుభసూచికం కాదని హితవు పలికారు. దానివల్ల విద్యార్థులలో దురభిప్రాయం ఏర్పడుతుందన్నారు.

రాష్ట్రంలో అటెండర్ నుంచి ఐఏఎస్ వరకు ప్రతినెలా వెయ్యిమంది పదవి విరమణ పొందుతున్నారని గుర్తు చేశారు. ఒక్కొక్కరికి రూ.50 లక్షల నుంచి కోటి రూపాయల వరకు వారి బెనిఫిట్స్ చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. గత పాలకులు 8 వేల కోట్ల రూపాయల వరకు బెనిఫిట్స్ పెండింగ్ పెట్టి ఫాంహౌజ్‌లో పండుకున్నారని వ్యాఖ్యానించారు. అధికారంలోకి వచ్చిన వెయ్యి రోజుల్లో తాను బాధ్యతలు నిర్వహిస్తున్న విద్యాశాఖకే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చానని రేవంత్‌రెడ్డి తెలిపారు. చిన్న వివాదం లేకుండా 25,950 మంది టీచర్లకు పదోన్నతులు కల్పించామని, 34,706 మంది టీచర్లను బదిలీలు చేశామని గుర్తు చేశారు. ఐఏఎస్, ఐపీఎస్‌లను ఒక్క పెన్ను పోటుతో బదిలీ చేయవచ్చని, ఒక్క టీచర్ బదిలీ చేయాలంటే ఆలోచించాల్సిన విషయమని నవ్వుతూ వ్యాఖ్యానించారు. ప్రజలతో మంచి సంబంధాలు ఉండే టీచర్లకు ప్రభుత్వాలను ఎటువైపైనా తిప్పే సమయస్ఫూర్తి ఉందన్నారు. 317 జీవో ద్వారా టీచర్ల సమస్యలు పరిష్కరించినట్లు తెలిపారు. ఎక్కడా లేని విధంగా విద్యాకమిషన్ నియమించామన్నారు.

ప్రభుత్వ ఖర్చుతో టీచర్లను స్టడీ టూర్లకు విదేశాలకు పంపిస్తున్నామని సీఎం తెలిపారు. అక్కడ నాణ్యమైన విద్యావిధానం గురించి తెలుసుకుని తెలంగాణలో అమలు చేస్తామని చెప్పారు. టీచర్లకు భత్యాల కన్నా గౌరవం, గుర్తింపు ఉంటేనే రెట్టింపు ఉత్సాహంతో పని చేస్తారని అభినందించారు. విద్యారుల భవిష్యత్తుతో పాటు టీచర్ల, లెక్చరర్ల, ప్రిన్సిపాళ్ల భవితవ్యానికి ప్రాధాన్యత ఇస్తున్నామని సీఎం చెప్పారు. ఐటీఐ, పాలిటెక్నిక్, ఇంజనీరింగ్ వ్యవస్థలో సాంకేతిక నైపుణ్యత పెంచి ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించేందుకు కృషి చేస్తున్నామని రేవంత్‌రెడ్డి వివరించారు. కార్యక్రమంలో స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మంత్రులు దామోదర రాజనర్సింహా, ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావు, విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, ఎమ్మెల్యేలు రామ్మోహన్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, కార్పొరేషన్ చైర్మన్ గురునాథ్‌రెడ్డి, కలెక్టర్ దీపక్ తివారీ, మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కాశ్మీర్‌లో భారీ ఎన్‌కౌంటర్

>> తెగబడటంతో దళాలు ప్రతిదాడి చేశాయి. ఈ కాల్పుల్లో యాసిర్ అక్కడికక్కడే మృతి చెందినట్లు అధికారులు ధ్రువీకరించారు. యాసిర్ గతంలో లష్కరే తోయిబాలోని సులేమాన్ మూసా గ్రూప్‌లో సభ్యుడిగా ఉండేవాడని, అయితే సుమారు ఏడాది క్రితం ఆ విభాగం నుంచి విడిపోయి సొంతంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు భద్రతా వర్గాలు వెల్లడించాయి. గత కొంతకాలంగా యూస్‌మార్గ్ పరిసర ప్రాంతాల్లో అతడి కదలికలపై నిఘా ఉంచినట్లు అధికారులు తెలిపారు. యాసిర్ మృతి నేపథ్యంలో అతడి నెట్‌వర్క్, లష్కరే సభ్యులతో ఉన్న సంబంధాలు, అలాగే ఇటీవల జమ్ము కశ్మీర్‌లో జరిగిన ఉగ్ర దాడుల్లో అతడి ప్రమేయంపై దర్యాప్తు సంస్థలు విచారణ జరుపుతున్నాయి. కాగా, 2025 పహల్గాం ఉగ్రదాడికి సూత్రధారి అయిన సులేమాన్ మూసాను గతంలోనే భద్రతా బలగాలు హతమార్చిన సంగతి తెలిసిందే. కశ్మీర్‌లో ఉగ్రవాద నిర్మూలనకు చేపట్టిన ఆపరేషన్లలో యాసిర్ ఎన్‌కౌంటర్ కీలక విజయమని అధికారులు పేర్కొన్నారు.

# పీకాక్స్ భూగర్భ అణుకేంద్రంపై దాడి చేస్తాం

## అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరిక

**వాషింగ్టన్, సెప్టెంబరు 5:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌కు మరోసారి తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. ఇరాన్‌లోని పికాక్స్ పర్వతం కింద ఉన్న భూగర్భ అణుకేంద్రంపై త్వరలోనే దాడి చేస్తామని స్పష్టం చేశారు. ఓవల్ ఆఫీస్‌లో మీడియాతో మాట్లాడుతూ, పికాక్స్‌లో ఏదైనా అనుమానాస్పద కార్యకలాపం జరిగితే, మేము దానిపై చాలా త్వరగా దాడి చేయవచ్చని వ్యాఖ్యానించారు. పికాక్స్ అణు కేంద్రంలో ప్రతీ కదలికను అమెరికా నిశితంగా గమనిస్తోందని ట్రంప్ తెలిపారు. పికాక్స్‌లో ఎవరు కదులుతున్నారో, ఇరాన్ వ్యాప్తంగా ఎవరు ఎక్కడ తిరుగుతున్నారో మాకు తెలుసు. ఏదైనా తప్పు జరిగితే, మేము



వారిని గట్టిగా దెబ్బతీస్తామని అన్నారు. గత ఐదు నెలలుగా అమెరికా చేపడుతున్న సైనిక చర్యల వల్లే ఇరాన్ అణ్వాయుధాన్ని పొందకుండా నిరోధించగలిగామని ట్రంప్ పేర్కొన్నారు. ఇరాన్‌లోని నటాంజ్ యురేనియం శుద్ధి కేంద్రానికి సమీ పంలో ఒక పర్వతాన్ని తొలిచి భూమికి 80 నుంచి 100 మీటర్ల లోతులో ఈ కేంద్రాన్ని నిర్మిస్తున్నారు. అమెరికా ప్రయోగించే శక్తిమంతమైన బంకర్‌బస్టర్ బాంబులు కూడా దీనిని ఛేదించడం కష్టమని నిపుణులు అంచనా వేస్తున్నారు. 2020 నుంచి దీని నిర్మాణం జరుగుతుండగా, ఇక్కడ సెంట్రి ఫ్యూజ్‌లను అసెంబుల్ చేస్తామని ఇరాన్ అంతర్జాతీయ అణు ఇంధన సంస్థకు గతంలో వెల్లడించింది. ట్రంప్ ఈ స్థావరంపై హెచ్చరికలు చేయడం ఇదే మొదటిసారి కాదు. ఈ ఏడాది జులై నుంచే ఆయన పికాక్స్ గురించి పదేపదే ప్రస్తావిస్తున్నారు.



ట్రైన్ (ఫైల్)

# 10న పలు రైళ్లు రద్దు

## కాజీపేట-బలార్షా మార్గంలో రైళ్లకు బ్రేక్

**హైదరాబాద్ (తార్నాక), సెప్టెంబరు 5, ప్రభాతవార్త :** మరమ్మతుల కారణంగా 10న పలు రైళ్ల రద్దు. కాజీపేట – బల్లార్ష మార్గంలో జమ్మికుంట పోత్కపల్లి మధ్య 17 కి.మీ. దూరానికి ఆటోమేటిక్ బ్లాక్ సిగ్నలింగ్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకురావడం కోసం చేపట్టిన నాన్‌ఇంటర్ లాకింగ్ పనుల కారణంగా ఈ నెల 10న కొన్ని రైళ్లను పూర్తిగా, మరి కొన్నింటిని పాక్షికంగా రద్దు చేస్తున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. కాజీపేట–సిర్పూర్ కాగజ్‌నగర్ మధ్య నడిచే 17003/04 రామగిరి మెమూ ఎక్స్‌ప్రెస్ రైలును 10న పూర్తిగా రద్దు చేశారు. భద్రాచలం రోడ్డు, బల్లార్ష మధ్య నడిచే 17033/34 సింగరేణి ఎక్స్ ప్రెస్ వరంగల్‌భద్రాచలం మధ్య మాత్రమే నడుస్తుంది. 17011/12 హైదరాబాద్ నుంచి సిర్పూర్‌కాగజ్‌నగర్ మధ్య నడిచే ఇంటర్‌సిటీ రైలు కాజీపేట సికింద్రాబాద్ మధ్య మాత్రమే తిరుగుతుంది. 10న సికింద్రాబాద్ నుంచి భాగ్యనగర్ ఎక్స్‌ప్రెస్ (17233) గంట ఆలస్యంగా బయలుదేరుతుంది. 9న దానాపూర్ నుంచి ఎస్‌ఎంవీటీ బెంగళూరు సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ (22365), ఎస్‌ఎంవీటీ బెంగళూరు నుంచి దానాపూర్ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ (22366), 10న చెన్నై సెంట్రల్ నుంచి శ్రీమాత వైష్ణోదేవి కాట్రా అండ మాన్ ట్రైవీక్లీ ఎక్స్‌ప్రెస్ (16033), 9న ఢిల్లీ నుంచి చెన్నై సెంట్రల్ తమిళ నాడు సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ (12622) రైళ్లు ఆలస్యంగా నడుస్తాయి.

# ఓటు హక్కు పరిరక్షణే ప్రజాస్వామ్యానికి పునాది

## 'సర్' పేరుతో ఓట్ల తొలగింపునకు కేంద్రం కుట్ర

## కాంగ్రెస్‌ను ఓడించేందుకు ఈ కుట్రలో బిజెపికి బిఆర్ఎస్ మద్దతు: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**కొడంగల్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో కీలకమని పేర్కొంటూ అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా అప్రమత్తంగా పనిచేయాలని పార్టీ శ్రేణులకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ నేపథ్యంలో శనివారం వికారాబాద్ జిల్లా కొడంగల్‌లోని నివాసంలో కార్యకర్తలు, స్థానిక నాయకులతో నిర్వహించిన సమావేశంలో సిఎం రేవంత్‌రెడ్డి చేసిన వాఖ్యలు రాజకీయంగా ప్రాధాన్యత సంతరించు కున్నాయి. సిఎం సొంత నియోజకవర్గం కొడంగల్ నుంచే దేశ రాజకీ యాలకు కీలక సందేశం ఇచ్చారు. ఓటర్ల జాబితా సవరణను కేవలం రాజకీయ అంశంగా కాకుండా ప్రజల ఓటు హక్కుతో ముడిపడిన అంశగా చూడాలని సూచించారు. ప్రతి బూత్ పరిధిలో ఓటర్ల జాబితాను పరిశీ లించాలని, అర్హులైన వారి పేర్లు జాబితాలో ఉన్నాయా లేదా అన్నది క్షేత్రస్థాయిలో నిర్ధారించుకోవాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. కొడంగల్ ప్రజలు నన్ను గుండెల్లో పెట్టుకోవడం వల్లే జాతీయ స్థాయిలో కొడంగల్ నియోజకవర్గానికి ఈ గుర్తింపు, గౌరవం వచ్చిందన్నారు. ఎస్ఐఆర్‌ను రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని సిఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఎస్ఐఆర్ పేరుతో కేంద్ర ప్రభుత్వం ఓట్లను తొలగించే కుట్ర చేస్తుందని ఆరోపించారు. బిజెపియేతర ప్రభుత్వాలు ఉన్న రాష్ట్రాలను టార్గెట్ చేసిందన్న సిఎం రేవంత్‌రెడ్డి మహారాష్ట్ర, బీహార్, పశ్చిమబెంగాల్ ఎన్నికల్లో అలాగే గెలిచారని అన్నారు. తెలంగాణాలోనూ అలానే గెలవాలని బీజేపీ ప్రయత్నిస్తున్నదన్నారు. చిన్న తప్పిదాలను సాకుగా చూపి బీజేపీ పేదల ఓట్లను తొలగించే కుట్ర చేస్తోందని, కాంగ్రెస్‌ను ఓడించేందుకు ఈ కుట్రకు బీఆర్ఎస్ కూడా బీజేపీకి మద్దతు ఇస్తుందని ఆరోపించారు.

సమావేశంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనరసింహ మాట్లాడుతూ ఎస్ఐఆర్‌పై కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనరసింహ అన్నారు. సమావేశంలో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గురునాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




కొడంగల్‌లో నాయకులు, కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

# ఎక్స్‌పోర్ట్ హబ్‌గా తెలంగాణ

## 31 జిల్లాల్లో డిస్ట్రిక్ట్ హబ్‌లు

## స్థానిక ఉత్పత్తులకు గ్లోబల్ గుర్తింపు

## వరల్డ్ మార్కెట్లకు ఉత్పత్తుల అనుసంధానం

## హన్మకొండ, భువనగిరి మినహా అన్ని జిల్లాలు ఎంపిక

## రాష్ట్ర ప్రతిపాదనలకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్

**హైదరాబాద్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** ఎక్స్‌పోర్ట్ హబ్‌గా తెలంగాణ ఉత్పత్తులు గ్లోబల్ గుర్తింపు పొందనున్నాయి. తెలంగాణ జిల్లాలను అంతర్జాతీయ ఎగుమతి కేంద్రాలుగా అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని 31 జిల్లాలను డిస్ట్రిక్ట్ ఎక్స్‌పోర్ట్ హబ్ కార్యక్రమం కింద కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసింది. హనుమకొండ, భువనగిరి మినహా అన్ని జిల్లాలు ఈ గ్లోబల్ మార్కెట్ల అనుసంధానికి ఎంపికయ్యాయి. ఈ మేరకు కేంద్రం రాష్ట్ర ప్రభుత్వానికి సమాచారం అందించింది. స్థానికంగా ప్రపంచ స్థాయి సామర్థ్యం ఉన్న ఉత్పత్తులు, సేవలను గుర్తించి గ్లోబల్ మార్కెట్లకు అనుసంధానించే సమ్మిళిత ఎగుమతి వృద్ధి కార్యక్రమం ఈ పథకం ప్రధాన లక్ష్యం. గతంలోని ఒక జిల్లా ఒక ఉత్పత్తి కార్యక్రమం అమలవుతుండగా, దాన్ని విస్తరించి కొత్తగా డిస్ట్రిక్ ఎక్స్‌పోర్ట్ హబ్ కార్యక్రమాన్ని అమలు చేయనున్నారు. రాష్ట్రస్థాయిలో సీఎస్ అధ్యక్షతన, జిల్లాల్లో కలెక్టర్ల అధ్యక్షతన ఎగుమతి ప్రోత్సాహక కమిటీలు ఏర్పడి స్థానిక ఉత్పత్తులకు బ్రాండింగ్, మార్కెటింగ్, ఎగుమతి అవకాశాలు కల్పించనున్నాయి. ఇందులో భాగంగా తెలంగాణ ప్రభు త్వం జిల్లాల వారీగా ఎగుమతులకు అనువైన ఉత్పత్తుల జాబితాను కేంద్రానికి పంపింది.

రాష్ట్రం నుంచి పంపిన ప్రతిపాదనలను పరిశీలించిన కేంద్రం హనుమకొండ, యాదాద్రి భువనగిరి జిల్లాలు మినహా మిగిలిన 31 జిల్లాలను డిస్ట్రిక్ట్ ఎక్స్‌పోర్ట్ హబ్ కార్యక్రమం కింద ఎంపిక చేసింది. ప్రతి జిల్లాలో స్థానికంగా ప్రధానంగా ప్రత్యేకత కలిగిన ఉత్పత్తులు, సేవలను గుర్తించి వాటికి బ్రాండింగ్, మార్కెటింగ్, నాణ్యత ప్రమాణాలు, ఎగుమతి అవకాశాలను కల్పించనున్నారు.

జిల్లాల వారీగా ఎంపిక చేసిన ఉత్పత్తులను అంతర్జాతీయ మార్కెట్లకు తీసుకెళ్లేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, సంబంధిత సంస్థలు, పరిశ్రమలు, ఎగుమతిదారులను ఒకే వేదికపైకి తీసుకురానున్నారు. ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేసేందుకు రాష్ట్రస్థాయిలో ఎగుమతి ప్రోత్సాహక కమిటీని ఏర్పాటు చేయనున్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన ఈ కమిటీ పనిచేస్తుంది. జిల్లాల స్థాయిలో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా ఎగుమతి ప్రోత్సాహక కమిటీలను ఏర్పాటు చేస్తారు. జిల్లాల్లో ఎగుమతులకు అనువైన ఉత్పత్తులకు గాను ఎంపికైనా స్థానిక ఉత్పత్తులకు సంబంధించిన జాబితాలో కొత్తగూడెం జిల్లాలో స్పాంజ్ ఐరన్, అటవీ ఉత్పత్తులు, మిర్చి, ఆదిలాబాద్‌లో డ్వాక్రా కళోత్పత్తులు, సోయాబీన్, ఫర్నిచర్, పత్తి, హైదరాబాద్‌లో రత్నాలు, ఆభరణాలు, ముత్యాలు, భూపాలపల్లిలో మిరప, చెక్క కళాకృతులు, గద్వాలలో చేనేత చీరలు, కామారెడ్డిలో కోడి మాంసం, ఆయిల్‌పామ్, కోడిగుడ్లు, జగిత్యాలలో మామిడి, బియ్యం, పసుపు, బంగారు ఆభ రణాలు, జనగామలో బియ్యం, ఇత్తడి కళాఖండాలు, పెంబర్తి లోహకళ, కరీంనగర్‌లో బియ్యం, వెండి ఫిలిగ్రీ, గ్రానైట్, ఖమ్మంలో మామిడి, మిరప, గ్రానైట్, బొగ్గు, ఆసిఫాబాద్‌లో పత్తి, చిరుధాన్యాలు, మహబూ బాబాద్‌లో మామిడి, పసుపు, మిరప, మంచిర్యాలలో మామిడి, పత్తి, మహబూబ్ నగర్‌లో మామిడి, జొన్న, జనరల్ ఇంజినీరింగ్, ఫ్యాబ్రికేషన్, ఖనిజాలు, మెదక్ జిల్లాలో టెక్స్‌టైల్స్‌కు సంబంధించిన ఉత్పత్తులు వరల్డ్ గ్లోబల్ మార్కెట్లకు అనుసంధానం కానున్నాయి.

# శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి మూడు ప్రతిష్టాత్మక గ్లోబల్ గుర్తింపులు

**హైదరాబాద్ (శంషాబాద్) సెప్టెంబరు 5, ప్రభాతవార్త :** శంషాబాద్ జీఎంఆర్ అంతర్జాతీయ విమానాశ్రయానికి ఎయిర్‌పోర్ట్స్ కౌన్సిల్ ఇంటర్నేషనల్ (ఏసీఐ) వరల్డ్ నుంచి మూడు ప్రతిష్ఠాత్మక గుర్తింపులు లభించాయి. అసాధారణమైన ప్రయా




ప్రతిష్టాత్మక గ్లోబల్ గుర్తింపులను అందజేస్తున్న పలువురు ప్రతినిధులు

ణికుల అనుభవాలను అందించడం, యాక్సెసిబిలిటీ మరియు ఇన్‌క్లూజన్‌ను ప్రోత్సహించడం, అలాగే ప్రపంచ స్థాయి సేవా ప్రమాణాలను కొనసాగించడంలో విమా నాశ్రయం చూపుతున్న నిబద్ధతను ఈ గుర్తిం పులు స్పష్టం చేస్తు న్నాయి. ప్రయాణికుల ప్రయాణం లోని ప్రతి దశను మెరుగుపరిచే ఇన్నోవేషన్, ఆపరేషనల్ ఎక్సలెన్స్ మరియు కస్టమర్‌సెంట్రిక్ కార్య క్రమాలపై విమానాశ్రయం నిరంతరం దృష్టి సారిం చడాన్ని ఈ విజయాలు ప్రతిబింబిస్తున్నాయి.

### కస్టమర్ ఎక్స్‌పీరియన్స్ ఎక్సలెన్స్

హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ ఏసీఐ ఎయిర్‌పోర్ట్ కస్టమర్ ఎక్స్‌పీరియన్స్ అక్రెడిటేషన్ స్థాయి 5ను సాధించింది. ఇది ఏసీఐ వరల్డ్ కస్టమర్ ఎక్స్‌పీరియన్స్ ఫ్రేమ్‌వర్క్ కింద అత్యున్నత స్థాయి. తమ స్ట్రాటజీ, కల్చర్, ఆపరేషన్స్, ఇన్నోవేషన్ మరియు స్టేక్‌హోల్డర్ ఎంగేజ్‌మెంట్‌లో కస్టమర్ ఎక్స్‌పీరియన్స్‌ను విజయవంతంగా అంతర్భాగంగా చేర్చిన విమానాశ్రయాలను ఇది గుర్తిస్తుంది. యాక్సెసిబిలిటీ,ఇన్‌క్లూజివ్ ట్రావెల్: తగ్గిన చలన సామర్థం కలిగిన ప్రయాణికులు మరియు విభిన్న యాక్సెసిబిలిటీ అవసరాలు కలిగిన ప్రయాణికుల కోసం సీమ్లెస్, గౌరవ ప్రదమైన, ఇన్‌క్లూజివ్ ట్రావెల్ ఎక్స్‌పీరియన్స్‌ను సృష్టించేందుకు విమానాశ్రయం కొనసాగిస్తున్న ప్రయత్నాలను గుర్తిస్తూ, ఏసీఐ యాక్సెసిబిలిటీ ఎన్‌హాన్స్‌మెంట్ అక్రెడిటేషన్ స్థాయి 2ను అందుకుంది.

### అరైవల్స్ ఎక్స్‌పీరియన్స్‌కు గ్లోబల్ గుర్తింపు

ఏసీఐ ఎయిర్‌పోర్ట్ సర్వీస్ క్వాలిటీ (ఏఎస్‌క్యూ) ప్రోగ్రామ్ ద్వారా ప్రయాణికుల ఫీడ్‌బ్యాక్ ఆధారంగా, స్మూత్, వెల్‌కమింగ్, హైక్వాలిటీ అరైవల్స్ ఎక్స్‌పీరియన్స్‌ను అందించ డంలో ఎక్సలెన్స్‌ను గుర్తిస్తూ, హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ ఏసీఐ ఏఎస్‌క్యూ కస్టమర్ ఎక్స్‌పీరియన్స్ అవార్డు 2025-బెస్ట్ ఎయిర్‌పోర్ట్స్ ఎట్ అరైవల్స్ గ్లోబల్లీ'ను అందుకుంది.

# 2017 నుండి చెల్లించని ప్రయోజనాలు

## నిర్లక్ష్యం చూపుతున్న సంస్థ యాజమాన్యం

## కోర్టును ఆశ్రయించేందుకు సిద్ధంగా ఉన్నాం

## తెలంగాణ ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల ఐక్యవేదిక

**హైదరాబాద్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** ఆర్టీసీకి జీవితాన్ని ధారపోసి పదవీ విరమణ చేసిన ఉద్యోగుల పట్ల ఆ సంస్థ యాజమాన్యం తీవ్ర నిర్లక్ష్యం చూపుతోందని, వారికి చెల్లించాల్సిన ప్రయోజనాలను నిలుపుదల చేసి అడ్డగోలుగా వ్యవహరిస్తోందని ఆరోపిస్తూ ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల ఐక్యవేదిక శనివారం ఒక ప్రకటన విడదల చేసింది. అతి తక్కువ జీతాలతో 2017కు ముందు, తర్వాత రిటైర్డ్ అయిన వారందరికీ ఇప్పటి వరకూ పెన్షన్ లేక బకాయిలు సైతం అందాల్సినవి రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేసింది. 2017, 2021 సంవత్సరాలకు సంబంధించి 2025 మే, ఈ ఏడాది జూన్ నెలల్లో వేతన సవరణ చేసినా ఇంతవరకూ తమకు వాటి ప్రయోజనాలు అందలేదని వెల్లడించింది. తమకు ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉండగా, రెగ్యులర్ ఉద్యోగులక మాత్రం అమలు చేసి, ఆయా సంవత్సరాల ఎరియర్స్, వేతనాల తేడా కాని తమకు ఇవ్వకుండా యాజమాన్యం నిలిపివేసిందని ఆవేదన వ్యక్తం చేసింది. అంతేకాకుండా ప్రస్తుతం రిటైర్డ్ అయిన ఉద్యోగులకు కూడా గత ఏడాది కాలంగా అదే రోజు ఇవ్వాల్సిన గ్రాట్యుటీ, లీవ్ ఎన్ క్యాష్‌మెంట్, ఆఖరి నెల జీతం, ఇతర బకాయిలు ఏవి ఇవ్వకుండా ఇబ్బంది పెట్టడం సరికాని తెలిపింది.

**హోమీ భాభా సెంటర్ ఫర్ సైన్స్ ఎడ్యుకేషన్**
టాటా ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్

**ఖగోళ శాస్త్రం, జీవ శాస్త్రం, రసాయనిక శాస్త్రం, భౌతిక శాస్త్రం జూనియర్ సైన్స్‌లో**
**నేషనల్ ఒలింపియాడ్ ప్రోగ్రాం 2026-27**

పై ప్రోగ్రాంలో పాల్గొనదలచిన విద్యార్థులందరూ **నవంబర్ 21 మరియు 22 2026న ది ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిక్స్ టీచర్స్ (IAPT)**చే నిర్వర్తించబడే **నేషనల్ స్టాండర్డ్ పరీక్షలు అనుగుణంలో (NSEs)** (సైన్స్ సబ్జెక్ట్‌ల కొరకు) తప్పక హాజరు కావలెను.

**NSE**లో **అర్హత, ఇంటర్నేషనల్ ఒలింపియాడ్స్ ఆఫ్ 2027** సంబంధితంలో పాల్గొనటానికి ప్రథమ అడుగు అయివున్నది.

ప్రవేశానికి:
**NSEs:** https://www.iapt.org.in (ఆగస్టు 21–సెప్టెంబర్ 14, 2026)
మరిన్ని ఎక్కువ వివరాలకు: https://olympiads.hbcse.tifr.res.in
https://www.iapt.org.in

**CBC 48143/11/0006/2627**

# ప్రజాసమస్యలు విస్మరించిన ప్రతిపక్ష నేత కెసిఆర్ రాజీనామా చేయాలి

## బిఆర్ఎస్ వైఫల్యాలను ఎండగడుతూ

## నేడు ధర్నాచౌక్ వద్ద కాంగ్రెస్ ఆధ్వర్యంలో మహాధర్నా

## సన్నాహక సమావేశంలో ఇన్‌చార్జి మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు

**హైదరాబాద్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** మాజీ ముఖ్య మంత్రి కెసిఆర్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివారం ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మహా ధర్నాను విజయవంతం చేయాలని హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల ఇంచార్జి మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు పిలుపునిచ్చారు. మహా ధర్నా ఏర్పాట్లపై హైదరాబాద్‌లో నిర్వహించిన సన్నాహక సమావేశంలో మంత్రులు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల ప్రజా పాలనలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించడంతో పాటు, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రజా సమస్యలపై ప్రతి పక్ష నేతగా వ్యవహరించ కుండా అసెంబ్లీకి హాజరు కాకపోవడాన్ని ప్రజల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. వెయ్యి రోజులుగా జీతం తీసుకుంటూ ప్రజా సమస్యలను పట్టించుకోరా? వెయ్యి రోజులుగా ఎమ్మెల్యేగా జీతం తీసుకుంటూ అసెంబ్లీకి హాజరు కాకుండా, తన నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో లేకుండా, ప్రతిపక్ష పాత్రను నిర్వర్తించకుండా కెసిఆర్ వ్యవహరిస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన ప్రజాప్రతినిధి తన బాధ్యతలను నిర్వర్తించనప్పుడు ఎమ్మెల్యే పదవిలో కొనసాగడం ఎందుకని ప్రశ్నించారు. కెసిఆర్ తన ఎమ్మెల్యే పదవికి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. గత రెండు రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో కెసిఆర్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. ప్రజా పాలనలో క్షేత్రస్థాయిలో సంక్షేమ ఫలాలుగత బిఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల పాలనలో రాష్ట్రానికి తీవ్ర నష్టం జరిగిందని, పదేళ్లలో 100 ఏళ్ల విధ్వంసం జరిగిందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇళ్లు, రైతు సంక్షేమం, విద్య, వైద్యం తదితర రంగాల్లో ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని పార్టీ శ్రేణులకు సూచించారు.

ఆదివారం జరిగే మహా ధర్నాకు కాంగ్రెస్ పార్టీ ముఖ్యనేతలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు హాజరవు తారని మంత్రులు తెలిపారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లోని ప్రతి నియోజకవర్గం నుంచి భారీ సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు తరలివచ్చేలా డిసిసి అధ్యక్షులు, నియోజకవర్గ ఇంచార్జిలు సమన్వయం చేయాలని ఆదేశించారు. ఎన్ఎస్‌యుఐ, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ అనుబంధ ఫ్రంటల్ ఆర్గనైజేషన్లు పెద్ద సంఖ్యలో పాల్గొని మహా ధర్నాను విజయవంతం చేయాలని సూచించారు. మహా ధర్నా బహిరంగ సభ ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు శనివారం సాయంత్రం ఎంపి అనిల్‌కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో డిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్యేలు ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద సమావేశమై ఏర్పాట్లను పరిశీలించారు.

మంత్రి శ్రీధర్‌బాబు టెలికాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. సమావేశం లో మంత్రి అజారుద్దీన్, రాజ్యసభ సభ్యులు అనిల్‌కుమార్‌యాదవ్, మాజీ ఎంపీలు మధుయాష్కి గౌడ్, అంజన్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యే నవీన్ యాదవ్, హైదరాబాద్, రంగారెడ్డి, ఖైరతాబాద్, సికింద రాబాద్ తదితర డిసిసి అధ్య క్షులు తది తరులు పాల్గొన్నారు.

# పన్నీర్, డెయిరీ ఉత్పత్తులపై టిజిసేఫ్ దాడులు

## బొద్దింకలు, ఈగలు సహా పురుగులు తిరిగే అపరిశుభ్ర ప్రాంతంలో తయారీ

## వెయ్యి కిలోల పామాయిల్, 756 కిలోల గ్లిసెరాల్ సహా పలు రసాయనాలు జప్తు

## మూడింటి లైసెన్స్‌లు జప్తు, మదర్ డెయిరీ సహా రెండింటికి షోకాజ్ నోటీసులు

**హైదరాబాద్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** కల్తీ ఆహార వస్తువులపై ఉక్కుపాదం మోపేందుకు సర్కారు కొత్తగా ఏర్పాటు చేసిన రాష్ట్ర స్టాండర్డ్స్ అథారిటీ ఫర్ ఫుడ్ అండ్ ఎసెన్షియల్ డ్రగ్స్ (టిజి సేఫ్) శనివారం గ్రేటర్ పరిధిలో గల 14 డెయిరీ ఉత్పతులు, పన్నీర్ తయారీ కేంద్రాలపై దాడులు నిర్వహించింది. ఈ సందర్భంగా అంతటా అపరిశుభ్ర పరిస్థితుల్లో డెయిరీ ఉత్పతులు, పన్నీర్‌ను తయారుచేస్తున్నట్లు తేలింది. ఈ సందర్భంగా మూడింటి లైసెన్స్‌లను సస్పెండ్ చేయగా హయత్ నగర్‌లోని ప్రభుత్వ రంగ సంస్థ మదర్ డెయిరీ సహా మరో డెయిరీకి షోకాజ్ నోటీసులు ఇచ్చారు. టిజి సేఫ్ డైరెక్టర్ అవినాష్ మొహంతి దీనికి సంబంధించిన వివరాలను మీడియాకు వెల్లడించారు. దేశవ్యాప్తంగా పన్నీర్ తయారీపై విమర్శలు రావడం, చాలాచోట్ల నకిలీ వస్తువులు వున్నట్లు తేలడంతో టిజి సేఫ్ గ్రేటర్ పరిధిలో 14 డెయిరీ ఉత్పతుల కేంద్రాలపై 12 బృందాలతో దాడులు నిర్వహించింది. జీడిమెట్లలోని యశోద డెయిరీ, రాందేవ్ డెయిరీ, గగన్‌పహాడ్‌లోని లక్ష్మీఫుడ్స్, మైలార్ దేవు పల్లిలోని ధనలక్ష్మీ డెయిరీ, ఇబ్రహీంపట్నంలోని మాన్సా డెయిరీ, మహాలక్ష్మీ కేంద్ర, తిరుమల డెయిరీ, నాదర్‌గుల్‌లోని గీతా డెయిరీ, హాయత్‌నగర్‌లోని అనిత డెయిరీ, ప్రభుత్వ రంగ సంస్థ నార్ముల్‌డెయిరీ, (మదర్ డెయిరీ,) బహదూర్‌పురాలోని శక్తీ ట్రేడర్స్, హుస్సేని ఆలంలోని కరముంగి ట్రేడర్స్, ముచ్చింతల్‌లోని వికె డెయిరీ, అల్వాల్‌లోని నటరాజ్ మిల్క్ అండ్ మిల్క్‌లపై ఈ దాడులు జరిగాయి. దాడుల సందర్భంగా అన్నిచోట్ల అపరిశుభ్ర వాతావరణం కనిపిం చింది. లూజ్‌గా వున్న పాంఆయిల్ అపరిశుభ్రంగా వున్నచోట వుంది. దీంతోపాటు గ్లిసెరాల్ సహ పలురకాల రసాయనాలు కూడా ఇలాగే వున్నాయి. అనలోగల్ పేరిట పన్నీర్‌ను తయారుచేస్తుండడం కనిపించింది. కృత్రిమంగా రసాయనాలు వాడి పన్నీర్‌ను తయారుచేస్తున్నట్లు తేలింది. పాలు సహా ఇతర ఉత్పత్తులకు సంబంధించి సరైన లెక్కలను నిర్వాహకులు చూపలేదు. ఈ సందర్భంగా 21 శాంపుళ్లను టిజి సేఫ్ అధికారులు సేకరించారు. ఏడు లక్షల 19 వేల 340 రూపాయల ఖరీదు చేసే ఆహార వస్తువులను జప్తు చేశారు. జప్తు చేసిన వస్తువుల్లో వెయ్యి కిలోల పాం ఆయిల్, 476 కిలోల గ్లిసెరాల్ సహ రసాయన వస్తువులు, 1760 ప్యాక్ చేసిన వస్తువులు, 150 కిలోల స్కిండ్ మిల్క్‌పౌడర్ వున్నాయి. ఈ నేపథ్యంలో మహాలక్ష్మీ కేంద్ర, అనిత్ డెయిరీలకు ఇంప్రూవ్‌మెంట్ నోటీసులు జారీ చేశారు. గీత డెయిరీ, నార్ముల్ డెయిరీ, (మదర్ డెయిరీ)ల కు షోకాజ్ నోటీసు ఇచ్చారు.

సరైన నాణ్యత పాటించకపోవడం, అపరిశుభ్ర వాతావరణంలో పన్నీర్ సహా డెయిరీ, ఉత్పతులను తయారు చేస్తుండడంతో లక్ష్మీ ఫుడ్స్, ధనలక్ష్మీ డెయిరీ, ప్రొడక్ట్స్, నటరాజ్ మిల్క్ అండ్ మిల్క్‌ల లైసెన్స్‌లను సస్పెండ్ చేశారు. ఆహార వస్తువుల తయారీలో ఆయా సంస్థలు కచ్చితంగా నాణ్యత ప్రమాణాలను పాటించాలని, లేని పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని టిజి సేఫ్ డైరెక్టర్ అవినాష్ మొహంతి హెచ్చరించారు.

**వండర్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**
(CIN No. U65999RJ2017PLC059619)
వండర్ కార్పొరేట్ కార్యాలయం: 620, 6వ అంతస్తు, నార్త్ బ్లాక్, వరల్డ్ ట్రేడ్ పార్క్, మాల్వీయ నగర్, జెఎల్ఎన్ రోడ్, జైపూర్-302017, టెల్: 0141 - 4750000

**వేలం కమ్ అమ్మకం కొరకు బహిరంగ ప్రకటన**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం రుణగ్రహీతల నుండి బకాయిల వసూలు నిమిత్తం, అధికారులు నిర్దేశించిన విధంగా హామీగా ఉంచిన ఆస్తిని స్వాధీనం చేసుకునేందుకుగాను, **M/s.** వండర్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి అధీకృత అధికారులచే స్థిరాస్తి కొనుగోలు నిమిత్తం, క్రింద పేర్కొన్న విధంగా సీల్డ్ కవర్‌లో, "ఏది ఎక్కడ" 'ఎలా ఉన్నవీ అక్కడ అలా' 'ఏవి ఎలా ఉన్నవీ' మరియు 'అక్కడ ఏదో అలాగే' దరఖాస్తులను ఆహ్వానిస్తున్నాము. భౌతికంగా అందుబాటులో ఉన్న వారి వివరాలు క్రింద ఇవ్వబడ్డాయి:

| రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/ హామీదారు పేరు/రుణ ఖాతా నం. | డిమాండ్ నోటీస్, స్వాధీనత యొక్క తేదీ మరియు మొత్తం | స్థిరాస్తుల యొక్క వివరాలు | రిజర్వ్ విలువ | EMD మొత్తం | ఆ తేదీనాటికి మొత్తం బకాయి సొమ్ము | వేలం వేయు స్థలం |
|---|---|---|---|---|---|---|
| (Loan A/C No.) LN37070HE23-24012850 & LN37070TU24-25021833, Sh. బానోతు స్వాతి (రుణగ్రహీత), శ్రీమతి. బానోతు వీరన్న (సహ-రుణగ్రహీత), Sh. గుగులోతు శ్రీను (హామీదారు) | 17-12-2025 రూ.6,92,740/- ఆరు లక్షల తొంభై రెండు వేల ఏడు వందల నలభై & రూ. 5,02,483/- ఐదు లక్షల రెండు వేల నాలుగు వందల ఎనభై మూడు 10.12.2025 తేదీ నాటికి తేది: 26.08.2026న భౌతికంగా స్వాధీనం చేసుకున్నారు | తెలంగాణ రాష్ట్రం-506330 వరంగల్ జిల్లా, సంగెం మండలం, నల్లబెల్లి గ్రామం & గ్రామ పంచాయతీ పరిధిలోని బాలునాయక్ తండాలో, ఇంటి నంబర్ 3-35/1 వద్ద ఉన్న శ్రీ బానోతు స్వాతికి చెందిన నివాస ఆస్తి మొత్తం అదంతా. సుమారు కొలత: 3390.30 చదరపు అడుగులు | రూ. 16,13,160/- పదహారు లక్షల పద మూడు వేల ఒక వంద అరవై రూపాయలు మాత్రమే | రూ. 1,61,316/- ఒక లక్ష అరవై ఒక్క వేల మూడు వందల పదహారు రూపాయలు మాత్రమే | 29.08.2026 తేదీ నాటికి రూ.8,33,937.36 మరియు 29.08.2026 తేదీ నాటికి రూ.6,01,578.38 చెల్లింపుతోపాటు తదుపరి వడ్డీ, జరిమానా వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కూడా చేర్చబడ్డాయి | 620, 6వ అంతస్తు, నార్త్ బ్లాక్, వరల్డ్ ట్రేడ్ పార్క్, మాల్వీయా నగర్, JLN రోడ్, జైపూర్-302017 |

వేలం తేదీ: 08.10.2026; బిడ్‌లను సమర్పించడానికి చివరి తేదీ: 07.10.2026, సాయంత్రం 5:00 గంటల వరకు.
తనిఖీ తేదీ మరియు సమయం: 05.10.2026 (కార్యాలయ పని వేళల్లో).
టెండర్ నిబంధనలు మరియు షరతులు:
1. టెండర్‌లో పాల్గొనే వ్యక్తి, కంపెనీ అందించిన టెండర్ ఫారమ్‌లో తన ఆఫర్‌ను సమర్పించాలి. ఈ ఫారమ్‌ను పని దినాలలో కార్యాలయ పని వేళల్లో 'వండర్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్' నుండి పొందవచ్చు. సీల్ చేసిన కవరుపై పైన పేర్కొన్న ఆస్తికి టెండర్ ఆఫర్ అని రాసి, దానితో పాటు 'వండర్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్' పేరుతో జైపూర్‌లో చెల్లించదగిన రిజర్వ్ ధరలో 10% మొత్తాన్ని 'అర్నెస్ట్ మనీ డిపాజిట్' (EMD)గా DD లేదా పే ఆర్డర్ రూపంలో జతచేసి పైన పేర్కొన్న కార్యాలయంలో సమర్పించాలి. సీల్ చేసిన కవర్లను 'వండర్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్' కార్యాలయంలో, ఆసక్తి గల వ్యక్తుల సమక్షంలో తెరుస్తారు. అవసరమైతే, హాజరైన బిడ్డర్ల మధ్య 'ఇంటర్‌సే బిడ్డింగ్' నిర్వహించబడుతుంది. బిడ్ విజయవంతం కాకపోతే EMD తిరిగి చెల్లించబడుతుంది. 2. విజయవంతమైన బిడ్డర్, ఆస్తి కొనుగోలుకు సంబంధించి, బిడ్డింగ్ మొత్తంలో 10% మొత్తాన్ని ఇప్పటికే చెల్లించిన EMDని సర్దుబాటు చేస్తూ ప్రారంభ డిపాజిట్‌గా వెంటనే చెల్లించాలి. ఒకవేళ విజయవంతమైన బిడ్డర్ ఈ 10% ప్రారంభ చెల్లింపును చేయడంలో విఫలమైతే, డిపాజిట్ చేసిన EMD మొత్తం జప్తు చేయబడుతుంది. 3. అమ్మకం ధృవీకరించబడిన తర్వాత 30 రోజులలోపు అమ్మకం ధరలో మిగిలిన మొత్తాన్ని చెల్లించాలి; లేకపోతే, వారు చెల్లించిన ప్రారంభ డిపాజిట్ మొత్తం జప్తు చేయబడుతుంది. 4. టెండర్ విధానం మరియు నిబంధనలు/షరతుల గురించి తెలుసుకోవాలనుకునే ఆసక్తి గల వ్యక్తులు 9828999412 నంబర్‌ను సంప్రదించవచ్చు లేదా కార్యాలయ పని వేళల్లో పైన పేర్కొన్న బ్రాంచ్ కార్యాలయాన్ని సందర్శించవచ్చు.
గమనిక: పైన పేర్కొన్న తేదీన జరిగే టెండర్/బిడ్డింగ్ అమ్మకం గురించి, సంబంధిత రుణ ఖాతాల రుణగ్రహీతలు/హామీదారులు/తాకట్టుదారులకు ఇది రూల్ 8(6) ప్రకారం 30 రోజుల నోటీసు కూడా.

అధీకృత అధికారి,
వండర్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్.
తేది: 05.09.2026 ప్రదేశం : వరంగల్, తెలంగాణ

వార్త, వరంగల్, ఆదివారం 6, సెప్టెంబరు 2026

రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలను వివరి స్తున్న నిపుణుల మాటలను సర్కారీ విభాగాలు ఇకనైనా పట్టించుకోవాల్సిన అవసరం వుంది. డ్రైవర్ల నిర్లక్ష్యానికి కళ్లెం వేయడంతో పాటు రోడ్డు ఇంజనీరింగ్‌ను మెరుగుపరచాల్సిన అవసరాన్ని నిపుణులు పదేపదే గుర్తుచేస్తున్నారు. రోడ్డుఇంజినీరింగ్‌ను ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా మార్చాల్సిన అవసరం వుంది. ప్రమాదకర మలుపులను సరిచేయాల్సి వుంది. దీనివల్ల అనేక ప్రాంతాలలో రహదారులు ఇప్పటికీ నెత్తు రోడుతున్నాయి. ఇక దీని తరువాత వాహనాలను నడిపే డ్రైవర్లు డ్రైవింగ్‌పై పూర్తిస్థాయిలో దృష్టి సారించాలి. వాహనాలను నడిపే డ్రైవర్ అంతకుముందు కచ్చితంగా ఆరుగంటల పాటు విశ్రాంతి తీసుకోవాలనే నిబంధన వున్నా ఇది ఎక్కడా అమలవడం లేదు. డ్రైవర్ పక్కన కూర్చునే వ్యక్తి ఎట్టి పరిస్థితుల్లోనూ నిద్రపోకూడదు. ఇలా చేస్తే డ్రైవర్‌కు నిద్ర మత్తు ఆవహించి మొదటికే మోసం వచ్చే వీలుంది. మలుపుల వద్ద, చౌరస్తాల వద్ద కచ్చితంగా ఒకటికి పదిమార్లు గమనించిన తరువాతే వాహనాలను ముందుకు తోలాలి. ఇక అన్నింటికి మించి డ్రైవర్లు పాటలు వినడం లేదా, ఇతర ఆలోచనలో వుండడం, సెల్‌ఫోన్లు మాట్లాడడం వంటివి చేయడం మరింత ప్రమాదకరంగా చెప్పాలి. ఇక దీనికితోడు వాహనాలను నడిపే డ్రైవర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం సేవించరాదు. ఇటీవల జరిగిన అనేక ప్రమాదాలలో బస్సులు, ఇతర వాహనాల డ్రైవర్లు మద్యం సేవించడం వల్ల జరిగాయని తేలింది. ఇక అన్నింటికి మించి తగిన అర్హత లేనివారు అంటే ద్విచక్ర వాహనం డ్రైవింగ్ లైసెన్స్ వున్న వారు కారు లేదా బస్సును నడపడం ఎంత మాత్రం సరికాదని రవాణా రంగ నిపుణులు చెబుతున్నారు. ఈ విషయంలో రెండు రాష్ట్రాల విభాగాలు ఇకనైనా దృష్టి సారించాలని నిపుణులు కోరుతున్నారు.

# ఆంక్షలున్నా.. అడుగడుగున ప్రమాదాలే

దేశ వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలు ఏయేటికాయేడు పెరిగిపోతున్నాయి. జాతీయ రహదారులతో పాటు రాష్ట్రస్థాయి రహదారులు, ఆఖరుకు మారుమూల ప్రాంతాలలోని రోడ్లు సైతం రక్తం రుచి చూడని రోజులేదంటే అతిశయోక్తి కాదు. గడచిన కొన్నేళ్లలో దేశంలోని అనేక ప్రాంతాలలో రహదారులు భారీగా అభివృద్ధి చెందడం ఒక ఎత్తయితే ఇదే సమయంలో ప్రమాదాలు సైతం అంతే స్థాయిలో పెరగడం గమనార్హం. రోడ్డు ప్రమాదాలకు మానవ తప్పిదాలు 70 శాతం వరకు ఉంటే రహదారుల నిర్మాణంలో ఇంజినీరింగ్ లోపం, ఇతరత్రా కారణాలు మరో 30శాతం వరకు ఉన్నాయని, వీటిని సరిచేస్తే ప్రమాదాల నివారణ సాధ్యమని నిపుణులు పదేపదే చెబుతున్నా ఆ దిశగా సర్కారీ విభాగాలు పటిష్టమైన చర్యలుతీసుకోకపోవడంతో ప్రమాదాలు నిత్యకృత్యంగా మారాయి. రోడ్డు ప్రమాదాలు అంటే రెండు వాహనాలు ఢీ కొనడమో, లేదా కొందరు మరణించడం లేదా ఇంకొందరు గాయపడడం కాదు. కొన్ని కుటుంబాలు వీధిన పడడం అనే విషయం అందరికి తెలిసిందే. ముఖ్యంగా బీద, మధ్య తరగతి ప్రజలు రోడ్డు ప్రమాదాల బారిన పడిన సమయంలో అనేక కుటుంబాలు కోలుకునేందుకు చాలాకాలం పడుతుందనేది కూడా విదితమే. దేశవ్యాప్తంగా ఏటా లక్షా 83వేల మందికి పైగా రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తుండగా ఐదు లక్షల మందికి పైగా క్షతగాత్రులవుతున్నారు. ఇందులో తెలుగు రాష్ట్రాల నుంచి 15 వేలమంది వరకు మృత్యువాత పడుతున్నారు. తెలంగాణ నుంచి ఏడు వేలకు పైగా మృత్యువాత పడుతున్నారు. రోడ్డు ప్రమాదాలకు మానవ తప్పిదంతోపాటు రోడ్ ఇంజినీరింగ్ లోపాలు, ప్రమాదకర మలుపులు, రోడ్లపై గోతులు ఉండడం వంటి కారణాలు ప్రధానంగా చెప్పాలి. ఇక వీటి నివారణలో ప్రభుత్వవిభాగాలు కృషి చేయకపోవడం వాహనదారుల పాలిటశాపంగామారింది. తెలంగాణలోని చేవెళ్లలో ఏడాదిన్నర క్రితం ఓ ఆర్టీసీబస్సును కంకర లోడుతో వెళుతున్న టిప్పర్ ఢీకొన్న ఘటనలో 18 మంది ప్రయాణీకులు మరణించడం తెలిసిందే. తాజాగా సూర్యాపేట్ జిల్లాలో రోడ్డుపై ఆగివున్న లారీని ప్రైవేటు బస్సు ఢీకొనగా ఆరుగురు మరణించారు. మూడేళ్ల క్రితం

డి. మురళీధర్ అమర్‌నాథ్

కర్నూలు జిల్లా వెల్దుర్తి వద్ద హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళుతున్న ప్రైవేటు బస్సు అతివేగంతో వెళుతూ ఒక వాహనదారుడిని తప్పించపోయి డివైడర్‌ను దాటి మరో మార్గంలో వెళుతున్న తుఫాన్ వాహనాన్ని ఢీ కొంది. ఈ ప్రమాదంలో తుఫాన్ వాహనంలోని 15 మంది, రోడ్డు పక్కన ఆగివున్న మరో ప్రయాణీకుడు మొత్తం 16 మంది మరణించారు. ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా వుండే వెల్దుర్తి జంక్షన్ వద్ద బస్సు డ్రైవర్ 120 కిలోమీటర్ల వేగంతో బస్సును నడపడం ప్రమాద



తీవ్రతను పెంచింది. అంతకు ముందు తెలంగాణలోని ప్రజాపూర్ వద్ద ఆర్టీసీ డ్రైవర్, లారీ డ్రైవర్‌ల నిర్లక్ష్యం కారణంగా 13మంది బలయ్యారు. ఈ రెండు వాహనాలు అతి సమీపం నుంచి మితిమీరిన వేగంగా వెళ్లడం, ఎదురుగా వాహనాలు వస్తున్న విషయాన్ని కూడా గమనించలేకపోవడం వల్ల ఏక కాలంలో నాలుగు వాహనాలు ఒకదానితో మరొకటి ఢీకొనడంతో మొత్తం 13మంది దుర్మరణం చెందారు. ఈ ప్రమాదాలకు కారణమైన ఆర్టీసీ, లారీ డ్రైవర్లు సురక్షితంగా బయట పడడం విశేషం. ఈ ఘటనకు ఆర్టీసీ డ్రైవర్ నిర్లక్ష్యం ఎక్కువగా వుండడంతో అతనిపై పోలీసులు కేసు కూడా నమోదుచేశారు. దీని తరువాత కొండగట్టు వద్ద ఆర్టీసీ బస్సు ప్రయాణీకులతో క్రిక్కిరిసి పోయి ఘాట్ రోడ్డులో వెళుతూ ఒక్కసారిగా లోయలో బోల్తా పడడంతో 65మంది మరణించడం దేశవ్యాప్తంగా సంచలనం రేపింది. తెలుగు రాష్ట్రాల ఆర్టీసీ చరిత్రలో ఇంత మంది ఒక ప్రమాదంలో మరణించడం ఇదే తొలిసారిగా చెప్పాలి. ఒక్క తెలుగురాష్ట్రాలే కాదు దేశంలోని అన్ని రాష్ట్రాల్లో రోడ్డు ప్రమాదాల తీవ్రత ఎక్కువగా వుంది. ఇందు లో తమిళనాడు రాష్ట్రంమొదటి స్థానంలో వుంది. గతఏడాది దేశ వ్యాప్తంగా ఐదు లక్షల 13వేల 474ప్రమాదాలు సంభవించగా లక్షా 83వేల 434మంది మరణించారు. సగటున రోజుకు 502 మంది రోడ్డు ప్రమాదాలలో మరణిస్తున్నారు. దేశంలో గంటకు 59ప్రమాదాలు సంభవిస్తుండగా 21మంది చనిపోతున్నారు. ప్రమాదాలలో మరణిస్తున్నవారిలో ద్విచక్ర వాహనదారులు 46.2 శాతం, పాదచారులు 20.60 శాతం వుంది. ఈఏడాది జూలై నెలాఖరు వరకు రెండులక్షల 96 వేల 447 ప్రమాదాలు సంభవించగా లక్షా 1139 మంది చనిపోయారు.

**వాహనదారులు పాటించాల్సిన నియమాలు ఏమిటంటే**

అనారోగ్యంతో వున్నవారు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నవారు వాహనాలను నడపరాదు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు డ్రైవింగ్‌ను వృత్తిగా తీసుకుంటే వైద్యుల సూచనలతో మందులు వాడుతూ నిబంధనల మేరకుసుదూర ప్రయాణాలు కాకుండా స్వల్ప దూరం మేరకు వాహనాలను నడపవచ్చు. వాహనాలను రోడ్డుపై తీసుకువచ్చే సమయంలో వాటి కండిషన్ సరిగ్గా వుందో? లేదో? చూసుకోవాలి. ఒకవేళ కండిషన్ బాగా లేకున్నా, వాహనం పాతది అయినా, టైర్లు సరిగ్గా లేకుంటే వాహనాలు రోడ్డుపైకి తేరాదు. ఒకవేళ రహదారులపై వాహనం పాడై ఆగిపోతే వాటిని వెంటనే రోడ్డుపై కాకుండా ఇతర వాహనాలకు ఇబ్బంది లేకుండా పక్కననిలిపి, దీనిపై వెంటనే పోలీసులకు సమాచారం అందించి వీలైనంత త్వరలో ఆ వాహనాన్ని మరమ్మతులకు పంపాలి. వాహనం నడిపే సమయంలో కారు అయితే డ్రైవర్‌తో పాటు పక్కన వున్న వ్యక్తి సీటు బెల్టు, ద్విచక్ర వాహనం అయితే వాహనదారుడితో పాటు వెనకాలవున్న వ్యక్తి కూడా హెల్మెట్ తప్పకుండా ధరించాలి. సుదూర ప్రయాణించే సమయంలో వాహనదారులు ప్రతి రెండు గంటలకు ఒకసారి ఆగి పావు గంట పాటు విశ్రాంతి తీసుకోవాలి. ఇదే సమయంలో వాహనం కండిషన్ చూడాలి. వీలైతే ఇద్దరు డ్రైవర్లు వుండేలా చూసుకోవాలి. ద్విచక్ర వాహనంపై సుదూర ప్రయాణం మంచిదికాదు. వాహనం నడిపే సమయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం సేవించకూడదు. భోజనం కానీ టిఫిన్‌కానీ పరిమితంగా భుజించాలి. ఒకవేళ అంతకు ముందు పరిమితంగా మద్యం సేవించి వుంటే కనీసం ఎనిమిది నుంచి పది గంటల పాటు విశ్రాంతి తీసుకోవాలి. అతిగా మద్యం సేవించి వుంటే 24 గంటల నుంచి 36గంటలపాటు డ్రైవింగ్‌కు దూరంగావుండాలి. వాహనం నడిపే వారు పూర్తిగా డ్రైవింగ్ పైనే దృష్టి సారించాలి. డ్రైవింగ్ చేస్తూ పాటలు వినడం, ఇతర అంశాలపై దృష్టిసారించడం వంటివి చేయకూడదు. వాహనదారులు ఎడమవైపునుంచే ఓవర్ టేక్ చేయాలి. ఓవర్ టేక్ చేసే సమయంలో ముందువున్న వాహన డ్రైవర్‌నుంచి సిగ్నల్ అందుకున్న తరువాతే ముందుకు కదలాలి. అడ్డదిడ్డంగా ఓవర్ టేక్ చేయకూడదు. వాహనాలు నడిపే డ్రైవర్ నిద్రవస్తుందని అనిపిస్తే వెంటనే వాహనాన్ని పెట్రోల్ సురక్షితమైన చోట ఆపి కొద్దిసేపు విశ్రాంతి తీసుకున్నాక మళ్లీ డ్రైవింగ్ చేయాలి. జాతీయ,రాష్ట్ర స్థాయి రహదారులపై నడిపే వాహనాలను ఆయా వాహనాల కండీషన్‌ను బట్టి 80 కిలోమీటర్ల నుంచి 120 కిలోమీటర్ల వేగం వరకు నడపవచ్చు. అయితే మన రహదారులపై వంద కిలోమీటర్ల వేగంతో మాత్రమే ప్రయాణించేందుకు అనుమతి వుంది. ఒకవేళ రోడ్లపై వాహనాలు లేకున్నా ఇంతకు మించి వేగంతో వెళితే అనుకోని ఘటనలు ఎదురైతే వాహనంపై నియంత్రణ తప్పి ప్రమాదంలో పడే అవకాశం వుంది. రాత్రి వేళల్లో, తెల్లవారు జామున ప్రయాణాలు సాగించిన సమయంలో డ్రైవర్లు మరింత జాగ్రత్తగా వుండాలి. తెల్లవారు జామున వాహనాలు నడిపే సమయంలో కళ్లరెప్పవాల్చి అనుకోకుండా కునుకువచ్చే అవకాశాలు ఎక్కువగా వుంటాయి. సరిగ్గా ఇదే సమయంలోనే క్షణ కాలంలో వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలకు గురవుతుంటాయి. రాత్రి వేళల్లో డ్రైవింగ్ చేస్తే ప్రతి గంట ఓసారి వాహనాన్ని ఆపి ముఖాన్ని నీటితో శుభ్రం చేసుకోని టీతాగాలి. వర్షాకాలంలో వాన పడిన సమయంలో తక్కువ వేగంతో వెళ్లాలి. వాహనాలలో పరిమితికి మించి ప్రయాణీకులు వుండరాదు. దీంతో పాటు గ్యాస్ సిలిండర్లు, పేలుడు పదార్థాలు తరలించే సమయంలో పూర్తి జాగ్రత్త చర్యలు తీసుకోవాలి.

# ఆరని మంటలు!

మణిపూర్

మణిపూర్ లో మంటలు ఇంకా ఇంకా ఎగసి పడుతున్నాయి. యేడాదిపాటు సాగిన రాష్ట్రపతి పాలన తర్వాత కూడా రాష్ట్రంలో పరిస్థితులు చక్కబడకపోవడం, తర్వాత ఏర్పడిన ప్రభుత్వం నిర్దిష్టమైన పరిష్కారప్రణాళిక రూపొందించకపోవడంతో ఈ మంటలు ఇప్పట్లో చల్లారుతాయా? అనే సందేహం కలుగుతోంది. గత ఫిబ్రవరి 4న రాష్ట్రపతి పాలన ఎత్తివేసి ఖేమ్ చంద్ సింగ్ నాయకత్వంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేశారు. అంతకు ముందు ఉన్న బీరేన్ సింగ్ ప్రభుత్వం శాంతిభద్రతల పరిరక్షణలో పూర్తిగా విఫలం కావడంతో మణిపూర్ సంక్షోభం దేశంలో అందరి దృష్టిని ఆకర్షించింది. రాష్ట్రపతి పాలన తర్వాత కొత్త ప్రభుత్వం ఏర్పాటైనా అశాంతి అంతా పాతదే కొనసాగడంతో ఇప్పుడు మళ్లీ సంక్షోభం తలెత్తింది. మరో యేడాదిలో ఎన్నికలు జరగవలసి ఉన్నా, తెగల మధ్య రాజీ కుదిర్చే ప్రయత్నాలు జరగకపోవడం బిజెపి ప్రభుత్వ వైఫల్యమనే చెప్పాలి. ప్రధానంగా ఉన్న మెయితీ, కుకీ జో సమస్యకు నాగాల సమస్య తోడవడంతో ఇప్పుడది మరింతగా ముదిరిపోతోంది. ముఖ్యమంత్రి ఖేమ్‌చంద్ మెయితీ వర్గానికి చెందినవారు కాగా, ఇద్దరు ఉప ముఖ్యమంత్రులు కుకీ, నాగా వర్గాలకు చెందినవారు. నాగాలు, కుకీలు బయట ఎన్ని ఘర్షణలకు పాల్పడుతున్నారో అదే దృశ్యం అసెంబ్లీలో కూడా కనిపించడమే విచారకరం. మెజారిటీ మెయితీలు మైనారిటీలైన కుకీ, నాగాలతో తలపడడం రానురాను రావణకాష్టంలా మారుతోంది. గత మంగళవారం జరిగిన దారుణ సంఘటన చాలు ప్రస్తుతం మణిపూర్ కుంపటి ఎలా రగులుతున్నదో చెప్పడానికి. మూడు నాగా గ్రామాలపై కుకీలు పెద్ద ఎత్తున దాడులు జరిపి నానా బీభత్సం సృష్టించారు. కొన్నిడజన్ల ఇళ్లనుబూడిద చేశారు. ఆ ఘటనల్లో నలుగురు మరణించడంతో పాటు పెద్దసంఖ్యలో నాగాలు నిరాశ్రయులయ్యారు. మరోవంక మెయితీలతో కూడా కుకీల ఘర్షణలు కొనసాగుతూనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఇద్దరు కుకీ జో ఎమ్మెల్యేలు గత బుధవారం అసెంబ్లీలోకి ప్రవేశించి కలకలం సృష్టించారు. మెయితీల ఆధిక్యత ఉన్న అసెంబ్లీలోకి ప్రవేశించవద్దంటూ కుకీల అత్యున్నత సంస్థ అయిన

ఎ.వి.వి ప్రసాద్

'కుకీ ఇన్పీ మణిపూర్' గతంలోనే ఆదేశాలిచ్చింది. అయితే వాటిని ధిక్కరిస్తూ కుకీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి వెళ్లారు. కుకీ పీపుల్స్ అలయెన్స్‌కు చెందిన ఎమ్మెల్యే కిమ్నో హాకిప్ హ్యాంగ్ సింగ్ , మరో ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అసెంబ్లీలో కూర్చున్నారు. కుకీ జోల కోసం ప్రత్యేక పాలనా యంత్రాంగం ఏర్పాటుచేసే దాకా తమ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి రాబోరని కుకీ ఇన్పీ ప్రకటించింది



ఖేమ్ చంద్

కానీ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకే తాము అసెంబ్లీకి వచ్చామని వారు అంటున్నారు. కుకీ జో వర్గానికి ప్రస్తుతం తొమ్మిది మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. అసెంబ్లీలోని మొత్తం 60 మంది సభ్యుల్లో దాదాపు 40 మంది మెయితీ వర్గానికి చెందినవారు కాగా, కుకీ, నాగాలకు చెందిన వారు తొమ్మిది మంది చొప్పున ఉన్నారు. నాగాలకు చెందిన ఎనిమిది మంది ఎమ్మెల్యేలు కొద్దిరోజుల క్రితం కేంద్ర హోం మంత్రి అమిత్ షాకు ఓ లేఖ రాస్తూ, కుకీ నేషనల్ ఫ్రంట్ నాయకులపై వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని, వారివల్ల నాగాలు తీవ్ర హింసలకు గురవుతున్నారనీ తెలిపారు. గత మే నెలలో పలువురు నాగాలు కిడ్నాప్‌కు గురి కావడం, తర్వాత వారి మృత దేహాలను కనుగొనడం అందరికీ దిగ్భ్రాంతిని కలిగించింది. కేంద్రానికి నాగాలు రాసిన లేఖ బయటకు పొక్కడంతో కుకీలు మరింతగా రెచ్చిపోయి హింసాత్మక చర్యలకు పాల్పడుతున్నారు. మెయితీల ఆధిక్యత ఉన్న అసెంబ్లీలో అడుగు పెట్టవద్దని కుకీ ఇన్పీ నేతలు జారీ చేసిన ఆదేశాలను ఇద్దరు ఎమ్మెల్యేలు ధిక్కరించడంతో వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకొంటారని తెలుస్తోంది. అదే జరిగితే ఘర్షణలు మరింత అధికమయ్యే అవకాశం ఉంది. గత ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ ఎంత నిర్లిప్తంగా ఉండేవారో, ఇప్పుడు ఖేమ్ చంద్ కూడా అదే బాటలో నడుస్తున్నారు. ఆయన మెయితీ వర్గానికి చెందినవారు కావడం వల్లనే కుకీల సమస్య పట్టించుకోవడం లేదనే ఆరోపణలు కూడా ఉన్నాయి. మెజారిటీ వర్గమైన మెయితీలు ఎస్టీ హోదా డిమాండ్ చేస్తూ చాలా కాలం నుంచే ఆందోళనలు జరుపుతున్నారు. దానిని వ్యతిరేకిస్తున్న కుకీలు ఘర్షణలకు పాల్పడుతున్నారు. ఈహింసా కాండలో గత మూడేళ్లలోను 250 మంది చనిపోగా, 60 వేల మంది పైగా నిరాశ్రయులయ్యారు. ఈ ఘర్షణలు దారికి రాకపోవడంతో గత సంవత్సరం రాష్ట్రపతి పాలన విధించారు కానీ తర్వాత కూడా అదే పరిస్థితి కొనసాగింది. ఆ తర్వాత మళ్లీ ప్రభుత్వం ఏర్పాటైనా సమస్యకు పరిష్కారం లభించనే లేదు. మెయితీలకు ఎస్టీ హోదా ఇస్తే గిరిజనుల ఆధిక్యం ఉన్న కొండ ప్రాంతాలపై వారికి కూడా హక్కు ఏర్పడుతుంది. ప్రస్తుతం కొండప్రాంతాల్లోని గిరిజన భూములకు కొన్ని ప్రత్యేక రక్షణలున్నాయి. మణిపూర్‌లో దాదాపు 10 శాతం ప్రాంతం ఇంఫాల్ లోయ, మిగిలిన అధిక భాగం కొండ ప్రాంతాలు. మెయితీలు ప్రధానంగా లోయ,మైదాన ప్రాంతాల్లోను, కుకీలు, నాగాలు కొండప్రాంతాల్లోను నివశిస్తున్నారు. అయితే కొండ ప్రాంతాలపై మెయితీల కన్ను పడడం వల్లనే సంక్షోభం మొదలయింది. ఈ ప్రధాన సమస్యను కేంద్రం సాధ్యమైనంత త్వరగా పరిష్కరించవలసి ఉంది. ముఖ్యమంత్రిని మారిస్తే సమస్య పరిష్కారం కాదనే విషయం అర్థమైంది గనుక బిజెపి అధిష్ఠానం ఇప్పటికైనా సరైన వ్యూహం రూపొందించడం అవసరం. మణిపూర్ ను మరోసారి విభజించే అవసరం తలెత్తకుండా సమస్యను పరిష్కరించాలి. మయన్మార్ నుంచి రాష్ట్రంలోకి పెరుగుతున్న అక్రమ వలసలు నిరోధించే దిశగా చర్యలు తీసుకోవాలి. మణిపూర్ గ్రామాలు కాలడాన్ని మిగిలిన దేశం చోద్యం చూస్తూ ఉంటే ఎలా? ఎన్నికలు వచ్చే లోగా పరిష్కారం లభిస్తుందా! చూడాలి.

# లీకుల కలకలం!

అమెరికా

మధ్యప్రాచ్యంపై కాలుదువ్విన అమెరికా అధ్యక్షుడికి ఏడు నెలలుగా అక్కడ చేస్తున్న యుద్ధం కొలిక్కిరాకపోవడం, ఆయుధనిల్వలు తరిగిపోతున్నాయన్న ఆందోళన, పైగా రక్షణరంగానికి సంబంధించిన కీలక సమాచారం లీకు అవుతుండటం వంటివి ట్రంప్‌నకు కంటిమీద కునుకులేకుండా చేస్తున్నాయనే చెప్పాలి. యుద్ధతంత్రంలో ఎక్కడో లోపం జరిగిందని భావిస్తున్నట్లు వస్తున్న లీకులపైదృష్టి పెట్టిన ట్రంప్ ముందు పెంటగాన్ రక్షణ వ్యవస్థను ప్రక్షాళన మొదలుపెట్టారు. పనిలోపనిగా లీకులపైనే ఫోకస్ పెంచారు. అమెరికా సైన్యంలో కీలకంగా ఉన్న జాయింట్ స్టాఫ్‌లోని అనుమానాలున్న వ్యక్తులు అధికారులకు పాలిగ్రాఫ్ పరీక్షలు నిర్వహించాలని నిర్ణయించారు. అనుకోవడమే తరువాయి జాయింట్ స్టాఫ్‌లో పనిచేస్తున్న సుమారు 50 మంది సిబ్బందికి పాలిగ్రాఫ్ పరీక్షలు నిర్వహించారు. జర్నలిస్టులకు రహస్య, వర్గీకృత సమాచారాన్ని లీక్ చేశారనే అనుమానాలపై జరుగుతున్న దర్యాప్తులో భాగంగా ఈ పరీక్షలు నిర్వహించారు. ఆగస్టులో ఈ పరీక్షలు నిర్వహించినట్లు తెలుస్తోంది. సైనిక అధికారులు లేదా పౌర సిబ్బంది వర్గీకృత సమాచారాన్ని మీడియా ప్రతినిధులకు అందించారా అనే విషయాన్ని తెలుసుకునేందుకు దర్యాప్తు అధికారులు ఈ పరీక్షలు నిర్వహించినట్లు సమాచారం. ఇరాన్‌తో జరిగిన యుద్ధం అనంతరం అమెరికా కీలక ఆయుధాల నిల్వల్లో కొరత ఏర్పడిందంటూ వెలువడిన మీడియా కథనాలపై కూడా దర్యాప్తు దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా దీర్ఘశ్రేణి క్షిపణులు, పేట్రియాట్ ఇంటర్‌సెప్టర్ల సరఫరాపై ఆందోళనలు వ్యక్తమైన విషయం తెలిసిందే. దర్యాప్తులో భాగంగా సిబ్బందిని జర్నలిస్టులకు వర్గీకృత సమాచారాన్ని వెల్లడించారా అనిప్రశ్నలు సంధించారు. అలాగే అమెరికా ఆయుధ నిల్వల్లో తగ్గుదలపై వివరాలను ఎవరితోనైనా పంచుకున్నారా అనే అంశంపైనా ప్రశ్నలువేసినట్లు సమాచారం. ఇరాన్‌తో జరిగిన ఘర్షణ సమయంలో అమెరికా ఆయుధ నిల్వలపై ఒత్తిడి పెరిగిందని పలు మీడియా కథనాలు వెలువడ్డాయి. ముఖ్యమైన ఆయుధ వ్యవస్థల లభ్యత, యుద్ధం కారణంగా అమెరికా మందుగుండు సామగ్రి నిల్వలపై పడిన ప్రభావంపై ఈ నివేదికలు ప్రశ్నలు

గన్ని మోహన్

లేవనెత్తాయి. అందరికీ తెలిసినట్లుగానేసెంట్‌కామ్ కూడా పలుపర్యాయాలు అమెరికా సెనేట్, ప్రతినిధుల సభలకు యుద్ధ నివేదికలు అందచేస్తూ ఆయుధ నిల్వల సమాచారం కూడా అందచేసింది. ఎంతో వ్యయంతో తయారుచేసినక్షిపణులను ఇరాన్ కారుచౌక క్షిపణులతోనే కూల్చి వేస్తున్న వైనంపైనా చట్టసభల్లో ప్రత్యేక నివేదికలు కూడా ఇచ్చింది. అవన్నీ కూడా మీడియా పతాకశీర్షికలకు ఎక్కిన సంగతి తెలిసిందే.



ట్రంప్

వీటన్నింటినీ కట్టడిచేయడం కోసమే అన్నట్లుగా ఇప్పుడు నేరస్తులు, కరుడుగట్టిన సిబ్బందికి నిర్వహించే పాలిగ్రాఫ్ పరీక్షలు రక్షణ రంగ సిబ్బందికి కూడా నిర్వహించారు. జాయింట్ స్టాఫ్‌లోసుమారు 1,500 నుంచి 2,000 మంది అధికారులు, సిబ్బంది ఉంటారు, పాలిగ్రాఫ్ పరీక్షలకు హాజరైన 50మంది మొత్తం సిబ్బందిలో ఒక చిన్న భాగమే. రక్షణరంగ సమాచారం లీక్ కావడంపై తీవ్రంగా పరిగణిస్తున్న పెంటగాన్ ఈ ప్రక్రియ మొత్తం రహస్యంగానే నిర్వహించినా చివరకు లీక్ అవక తప్పలేదు. వర్గీకృత జాతీయ భద్రతా సమాచారానికి సంబంధించిన ఏదైనా లీక్‌ను అమెరికా రక్షణశాఖ తీవ్రంగా పరిగణిస్తుందని, అమెరికా జాతీయ భద్రతతోపాటు ప్రపంచ వ్యాప్తంగా విధులు నిర్వహిస్తున్న అమెరికా సైనికుల భద్రతకు వర్గీకృత సమాచారాన్నిరక్షించడం అత్యంత కీలకమని పెంటగాన్ ప్రతినిధి సీన్ పార్నెల్ సమర్థించుకోవడం చూస్తుంటే సిబ్బంది అధికారులకు పరీక్షలు నిర్వహించినట్లు చెప్పకనే చెప్పినట్లయింది. పాలిగ్రాఫ్ పరీక్షలకు గురైన50 మంది సిబ్బందిలో ఎవరైనా వాస్తవంగా రహస్య సమాచారాన్ని లీక్ చేశారా అన్నది దర్యాప్తు నిర్ధారించలేదు. కానీ ఈ లీకుల వ్యవహారంతో ఒక్కసారిగా పెంటగాన్ రక్షణ వ్యవస్థ మొత్తం వార్తల్లోకి ఎక్కింది. నిజానికి ఇరాన్‌కు ఆయుధపరంగా చైనా, ఇంటెలిజెన్స్‌పరంగా రష్యా సహకరిస్తున్నాయని ముందు నుంచి అనుమానాలు తొలిచేస్తున్నాయి. ఒకటిరెండు సార్లు బహిరంగంగానే తన అక్కసుకూడా వెళ్లగక్కారు. చైనాతో పటిష్టబంధం పేరిట ఆదేశంలో పర్యటించి మరీ వచ్చిన ట్రంప్ చైనా నుంచి ఆశించిన మేర ఫలితం రాబట్టలేకపోయారు. అదేవిధంగా ఆంక్షలు కూడా లెక్కకుమించిన స్థాయిలో విధించారు. ఇరాన్‌కు సహకరించే ఏదేశం అయినా సరే తమ ఆంక్షలకు గురికావాల్సిందేనని తెగేసి చెప్పారు. అనుకున్నట్లుగానే తన ఖజానా నింపుకోడానికో, లేక శత్రు, మిత్రదేశాలపై తన పట్టును కొనసాగించుకోడానికో అన్నట్లు మొత్తం సుంకాలు ఎడాపెడా వేసారు. కోర్టులు మొట్టికాయలు వేస్తున్నా వాటికి ప్రత్యామ్నాయాలు ఆలోచించి మరీ ముందుకు సాగారు. ఈక్రమంలో ముందు సొంత ఇంటిని చక్కదిద్దుకోవాలని భావించారో ఏమో కానీ పెంటగాన్ ప్రక్షాళన కూడాచేపట్టారు. వెనువెంటనే పలువురిపేర్లను కూడా పరిశీలించారు. వీరిలో మార్క్ ఆండర్సన్,సీన్ పార్నెల్‌లపేర్లు ఇపుడు పరిశీలనలో ఉన్నాయి. రక్షణమంత్రి పీట్‌హెగ్సెత్‌తో విభేదాలు పొడసూపిన తర్వాత అప్పటివరకూ ఉన్న డాన్ డ్రిస్కాల్ రాజీనామా చేయడంతో ఆస్థానం అత్యవసరంగా భర్తీచేయాల్సిఉంది. తాత్కాలికంగా ఆ బాధ్యతలు ఆడమ్ టెల్లె నిర్వహిస్తున్నా శాశ్వత ప్రాతిపదికన నియామకాలు జరగాలి. ఇప్పటికే జాయింట్ స్టాఫ్ చీఫ్ రాండి జార్జి వైదొలిగారు. వారితోపాటు స్టీవ్‌ఫీన్ బెర్గ్‌నుకూడా హెగ్సెత్, ట్రంప్ కూడా పరిశీలిస్తున్నారని రక్షణరంగంలో విస్తృతప్రచారానికి నాంది పలికింది. ఈక్రమంలోనే ముందు లీకులు అరికట్టేందుకు మొత్తం వ్యవస్థనే ప్రక్షాళన చేసేదిశగా ట్రంప్ అడుగులు వేస్తున్నారనిచెప్పవచ్చు. న్యాయస్థానాల బ్రేకులు, కొనసాగుతున్న సుదీర్ఘయుద్ధం, కొలిక్కిరాని శాంతి యత్నాలు వంటివి ట్రంప్‌లో అసహనం పెంచుతున్నాయనడానికి ఆయన వైఖరే ప్రత్యక్ష నిదర్శనంగా కనిపిస్తోంది.

# బిసిలకు 34 శాతం రిజర్వేషన్లు ఎలా?



పాపని నాగరాజు

ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ పునరుద్ధరణ మరోసారి రాజకీయ చర్చకువచ్చింది. ప్రభుత్వం గ్రామీణ స్థానిక సంస్థల్లో 34 శాతం, పట్టణ స్థానిక సంస్థల్లో 33 శాతం రిజర్వేషన్‌కు నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయం వెనుక న్యాయపరమైన చరిత్ర, కమిషన్ల పాత్ర ఇప్పటికే బహిరంగ చర్చలో ఉన్నాయి. కానీ ఇంకా చర్చకు రాని దాచిపెట్టిన మరో ప్రశ్న ఏమంటే, 34 శాతానికి జనాభా ప్రాతిపదిక ఏమిటి? బీసీల వాస్తవ సంఖ్య తెలియకుండానే ఈ శాతం ఎలా ఖరారైంది? ప్రభుత్వం ఇదే సమయంలో ఓటర్ల జాబితా ఆధారంగా బీసీ జనాభాను గుర్తించే ప్రక్రియను చేపట్టిందే తప్ప, ఆ ప్రక్రియ పూర్తయ్యేలోగానే శాతాన్ని ప్రకటించింది. లెక్కలు వాటాను నిర్ణయించాలా, లేక వాటా ముందే నిర్ణయించి లెక్కలు తరువాత సర్దుబాటు చేయాలా అన్నదే ఇక్కడ అసలు ప్రశ్న. 2019లో ఇదే 34 శాతం రిజర్వేషన్ న్యాయస్థానంలో నిలబడలేదు అన్నది తెలిసిన విషయమే. ఆ అనుభవం ఒక్కటే చాలు, రిజర్వేషన్‌శాతాన్ని కేవలం రాజకీయ ప్రకటనగా కాకుండా, గణాంక ఆధారంతో నిలబెట్టాల్సిన అవసరాన్ని గుర్తు చేయడానికి. అయితే ఈసారి కొత్తగా చూడాల్సింది ఆ చట్టపరమైన చరిత్ర కాదు, ప్రస్తుతం జరుగుతున్న గణాంక ప్రక్రియే. ఆగస్టు 18నుంచి ప్రభుత్వం ఓటర్ల జాబితా ఆధారంగా పంచాయతీల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ జనాభాను గుర్తించే ప్రక్రియను ప్రారంభించింది. సెప్టెంబర్ 7లోగా దీన్ని పూర్తి చేయనున్నట్లు ప్రకటించింది. అంటే బీసీల స్థానిక జనాభా వివరాలను ప్రభుత్వం ఇంకా సేకరిస్తున్న సమయంలోనే 34 శాతం ఇప్పటికే ఖరారైంది. లెక్కలు వాటా నిర్ణయానికి ఆధారం అయితే ముందుగా లెక్కలు రావాలి, ఆ తరువాతే శాతం ఖరారు కావాలి. కానీ ఇక్కడ ముందే శాతం నిర్ణయించి, తరువాత జనాభాను గుర్తిస్తున్న పరిస్థితి కనిపిస్తోంది. రేపు ఈ లెక్కల్లో బీసీల జనాభా 34 శాతానికి భిన్నంగా తేలితే, ఇప్పటికే ఖరారైన శాతానికి సమర్థన ఏమిటన్నది ప్రభుత్వం చెప్పాల్సి ఉంటుంది. లెక్కలు తీయడం తప్పు కాదు, కానీ లెక్కలు పూర్తి కాకముందే నిర్ణయం ఎందుకు అన్నదే ప్రశ్న. అయితే ఈ స్థానిక జనాభా గుర్తింపు ప్రక్రియను దేశవ్యాప్త సమగ్ర కులగణనగా భావించకూడదు. ఓటర్ల జాబితా ఆధారంగా స్థానిక సంస్థల పరిధిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ జనాభాను గుర్తించడం ఎన్నికల రిజర్వేషన్‌కు ఉపయోగపడే పరిపాలనా సమాచారం కావచ్చు. కానీ దేశంలోని బీసీల వాస్తవ జనాభా ఎంత, కులాల వారీగా వారి సామాజిక స్థితి ఏమిటి, విద్య, ఉపాధి, ఆర్థిక వనరులు, భూమి, రాజకీయ ప్రాతినిధ్యం వంటి అంశాల్లో వారి పరిస్థితి ఏమిటి అన్నది తెలుసుకోవాలంటే సమగ్ర కుల గణన అవసరం. రాష్ట్రంస్థానిక సంస్థల కోసం సేకరించే ఈ లెక్కలు కేంద్ర స్థాయిలోని దేశవ్యాప్త జనాభా గణనకు ప్రత్యామ్నాయం కావు. ఈ రెండు ప్రక్రియల మధ్య తేడాను స్పష్టంగా గుర్తించడమే ఇక్కడ అవసరం. మండల్ కమిషన్ 1980లో సమర్పించిన నివేదికలో ఓబీసీ జనాభాను సుమారు 52శాతంగా అంచనా వేసిన చారిత్రక విషయం ఈ చర్చకు ఒక నేపథ్యం మాత్రమే. ఇది ప్రస్తుత జనాభా గణాంకం కాదు, రిజర్వేషన్ కోటా కూడా కాదు. దశాబ్దాలనాటి అంచనా మాత్రమే. అయినా ఒక ముఖ్యమైన ప్రశ్నకు ఇది నేపథ్యాన్ని ఇస్తుంది. దశాబ్దాలుగా బీసీల జనాభా గురించి చర్చిస్తున్న దేశం, నేటి వాస్తవ జనాభాను ఎందుకు స్పష్టంగా లెక్కించకూడదు? ప్రస్తుత రిజర్వేషన్ నిర్ణయాలు పాత అంచనాలపై కాకుండా తాజా, విశ్వసనీయ గణాంకాలపై ఆధారపడాలి. అందుకే కుల గణన కేవలం ప్రధాన బీసీ కులాల సంఖ్యను తెలుసుకునే ప్రక్రియ మాత్రమే కాదు, ఉపకులాలు, అర్ధ సంచార, సంచార జాతులు వంటి ఇప్పటికీ గుర్తింపు, గణాంక ప్రాతినిధ్యం లేని అట్టడుగు వర్గాలను కూడా వెలుగులోకి తెచ్చే ప్రక్రియ. అదే రాబోయే విధానాలకు శాస్త్రీయ పునాది కాగ



లదు. నిజంగా బీసీలకు న్యాయం చేయాలనే చిత్తశుద్ధి ఉంటే, రాష్ట్ర ప్రభుత్వం కేవలం స్థానిక ఎన్నికల కోసం తాత్కాలిక లెక్కలతో సరిపెట్టుకోకుండా, కేంద్ర జనాభా గణనలోనే కులాలు, ఉపకులాల వారీగా జనాభా వివరాలను నమోదు చేసే స్థిరమైన వ్యవస్థ కోసం కేంద్రంపై రాజకీయ ఒత్తిడి ఎందుకు తేవడం లేదు? బీసీలు ఒకే సామాజిక యూనిట్ కాదు. అనేక కులాలు, ఉపకులాలు, వృత్తులు, ప్రాంతాలు, ఆర్థిక స్థాయిలతో కూడిన సమూహం. మొత్తం బీసీలు ఎంతమంది అన్నది తెలిసినా, వారిలో ఎవరు అత్యంత వెనుకబడి ఉన్నారో తెలియకపోతే విధాన రూపకల్పన అసంపూర్ణంగానే ఉంటుంది. ఇక్కడ ఒక మరో ముఖ్యమైన అంశం ఉంది. ఓటర్ల జాబితా ఆధారంగా జనాభాను గుర్తించే పద్ధతికే ఒక పరిమితిఉంది. ఓటర్ల జాబితాలో నమోదైన కులం వివరాలు ఎంత కచ్చితమైనవి, ఎంత మంది తమ కులాన్ని సరిగ్గా నమోదు చేసుకున్నారు, వలస కార్మికులు, తాత్కాలికంగా వేరే ప్రాంతాల్లో ఉంటున్నవారు ఈ లెక్కల్లోకి వస్తారా అన్న ప్రశ్నలు వెంటనే వస్తాయి. ఓటర్ల జాబితా ప్రధానంగా ఎన్నికల నిర్వహణ కోసం రూపొందించినది, అది జనాభాను శాస్త్రీయంగా, సమగ్రంగా వర్గీకరించే సాధనం కాదు. అటువంటి జాబితా ఆధారంగా వచ్చే గణాంకాలను రిజర్వేషన్ నిర్ణయానికి తుది ప్రాతిపదికగా చూపిస్తే, ఆ గణాంకాల విశ్వసనీయతపైనేన్యాయస్థానంలో ప్రశ్నలు తలెత్తే అవకాశం ఉంటుంది. కచ్చితమైన సామాజిక న్యాయం, న్యాయమైన వనరుల పంపిణీ కోసం ఓటర్ల జాబితా కాదు, స్వతంత్రమైన, శాస్త్రీయమైన కులగణనే విశ్వసనీయమైన ఆధారం కాగలదు. ఇక్కడ బీసీఉద్యమం కూడా తన పాత్రను పునరాలోచించుకోవాలి. ప్రభుత్వాలు ఇచ్చే ప్రతి శాతాన్ని స్వాగతించడమే ఉద్యమం కాదు. పాలకపక్షాలకు అనుకూలంగా ఉన్న కొన్ని సంఘాలు 34 శాతాన్ని సమర్థించవచ్చు. కానీ వాటి స్పందనను మొత్తం బీసీ సమాజం అభిప్రాయంగా చూపించడం సరి కాదు. నిజమైన బీసీ సంఘం 'ఈ శాతానికి జనాభా ఆధారం ఏమిటి, లెక్కలు పూర్తికాకముందే శాతం ఎందుకు, కేంద్ర జనాభా గణనలో కులాల కాలమ్ ఎందుకు ఉండకూడదు' అని అడగాలి. ఇంకా ఒక ముఖ్యమైన విషయం. బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం వచ్చినా అది ఇతర రంగాలకు విస్తరించకపోతే సామాజిక న్యాయం పూర్తికాదు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో నాణ్యత, ఉన్నత విద్యలో ప్రవేశం, ఉద్యోగాల్లో ప్రాతినిధ్యం వంటి అంశాలు బలోపేతం కావాలి. సంప్రదాయ వృత్తులపై ఆధారపడిన బిసి కుటుంబాలు ఆధునిక ఆర్థిక వ్యవస్థలో ఎక్కడ నిలుస్తున్నాయో, సూక్ష్మ పరిశ్రమలకు మూలధనం, మార్కెట్ ఎవరికెంత అందుతోందో, గ్రామీణ సమాజంలో భూమి యాజమాన్యం ఎలా ఉందో కూడా ఈ రాజకీయ అజెండాలో భాగం కావాలి. విద్యలో వాటా, ఉద్యోగంలో వాటా, ఆర్థిక వనరుల్లో వాటా, పరిశ్రమల్లో వాటా, భూమిలో వాటా, రాజకీయ నిర్ణయాధికారంలో వాటా. ఇవన్నీ పరస్పరం అనుసంధానమైన అంశాలు. ఎన్నికల్లో ఒక సీటు దక్కడం వల్ల సమాజంలోని వనరుల పంపిణీ మారదు, నిర్ణయాధికారంలో స్థిరమైన భాగస్వామ్యం ఏర్పడినప్పుడే మార్పు సాధ్యమవుతుంది. లెక్కలు పూర్తికాకముందే నిర్ణయం ఎలా తీసుకున్నారో వివరించాలి. స్థానిక సర్వేను సమగ్ర కులగణనగా చిత్రించకూడదు. కేంద్ర జనాభా గణనలో కులాల కాలమ్ కోసం రాజకీయంగా పోరాడాలి. స్థానిక యూనిట్ విధానాన్ని పారదర్శకంగా ప్రకటించాలి. బీసీలకు కావాల్సింది మరో ఎన్నికల హామీ కాదు. హామీని చట్టబద్ధమైన హక్కుగా మార్చే రాజకీయ సంకల్పం. ప్రభుత్వం ఇచ్చే శాతం కాదు, గణాంకం నిర్ధారించే వాటా కావాలి. కాగితంపై రిజర్వేషన్ కాదు, వాస్తవ రాజకీయ ప్రాతినిధ్యం కావాలి. 34 శాతం ఈ ప్రయాణంలో ఒక అడుగు కావచ్చు. కానీ అది ముగింపు కాదు. బీసీలకు నిజమైన న్యాయం జరిగిందని చెప్పాలంటే, వారి జనాభా ఎంత అన్నది నమ్మదగిన లెక్కల్లో కనిపించాలి, ఆ జనాభా మేరకు వారి వాటా విధానాల్లో ప్రతిబింబించాలి, ఆ వాటా రాజకీయ అధికారంగా మారాలి.

### ప్రపంచంలోని స్ఫూర్తిదాయక నేతల్లో
# ప్రధాని మోడీయే టాప్
## బెల్జియం ప్రధాని ప్రశంసలు



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 5:** ప్రపంచ రాజకీయాల్లో తీవ్ర అస్థిరత, భౌగోళిక ఉద్రిక్తతలు నెలకొన్న ప్రస్తుత తరుణంలో భారత ప్రధాని మోదీ అనుసరిస్తున్న దౌత్య విధానాలు, నాయకత్వ పటిమపై బెల్జియం ప్రధాని బార్ట్ డె వెవర్ ప్రశంసలు కురిపించారు. ప్రపంచంలోని అత్యంత స్ఫూర్తిదాయకమైన, తెలివైన నేతల్లో మోదీ అగ్రగామి అని అభివర్ణించిన ఆయన మోదీతో భేటీ కావడం తనకు లభించిన గొప్ప గౌరవంగా భావిస్తున్నట్లు వెల్లడించారు. ప్రపంచంలోని పలువురు అగ్రనేతల ప్రసంగాలు విన్నప్పుడు ఆందోళన, అభద్రతా భావం కలుగుతాయని కానీ ప్రధాని మోదీమాట్లాడితే ఆయన చెప్పిన దార్శనికతను అనుసరించాలనే నమ్మకం, స్ఫూర్తి కలుగుతాయని వ్యాఖ్యానించారు. విశ్వవేదికపై భారత్ పాత్ర అత్యంత కీలకంగా మారిందని కొనియాడిన బెల్జియం ప్రధాని ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా, వేగంగా ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థగా భారత్‌ను బెల్జియం ఒక విశ్వసనీయ భాగస్వామిగా చూస్తోందని పేర్కొన్నారు. ఇరు దేశాల మధ్య దౌత్య, ఆర్థిక, వ్యూహాత్మక సంబంధాలను సరికొత్త శిఖరాలకు తీసుకెళ్లేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఇదే సమయంలో అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధానాలు, టారిఫ్‌లపై ఆయన పరోక్షంగా విమర్శలు గుప్పించారు. ఏ క్షణాన ఏ నిర్ణయం తీసుకుంటారో తెలియని అస్థిరత వల్ల ప్రపంచ వాణిజ్యమే ప్రమాదంలో పడుతుందని స్వేచ్ఛా వాణిజ్యం, బలమైన ద్వైపాక్షిక భాగస్వామ్యాల ద్వారానే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు.

## గూఢచర్యం కేసులో 15మందిపై ఎన్ఐఏ ఛార్జిషీట్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 5:** పాకిస్థాన్‌కు గూఢచర్యం చేసిన కేసులో 15 మంది నిందితులపై ఎన్ఐఏ (నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ) శనివారం ఛార్జిషీటు దాఖలు చేసింది. ఈ కేసులో ప్రవీణ్, రాజ్ వాల్మీకి, శివ వాల్మీకి, రితికా గ్యాంగ్వార్, సమీర్ షూటర్, దుర్గేష్ నిషాద్, నౌషద్, గగన్ కుమార్, వివేక్, శివరాజ్, మీరా లాకూర్, షేన్ ఇరామ్ మహక్ అనే 15 మంది నిందితులుగా పేర్కొంది. వీరిపై ఉత్తర ప్రదేశ్, లక్నోలోని స్పెషల్ కోర్టులో నేడు ఛార్జిషీటు సమర్పించింది. ఐదుగురు జువైనల్ నిందితులకు సంబంధించిన నివేదికను గత మే 18న, జువైనల్ జస్టిస్ బోర్డుకు సమర్పించారు. ఈ ఐదుగురు మైనర్లు కావడం వల్ల వీరికి విధించే శిక్షలు వంటి అంశాల్లో ఇంకా నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ఘజియాబాద్ కమిషనరేట్ పరిధిలోని, కౌశంబి పోలీస్ స్టేషన్‌లో నిందితులపై గత మార్చి 14న ఎఫ్ఐఆర్ నమోదైంది. దీనిలో భాగంగా 21 మందిని అరెస్టు చేశారు. భారత దేశ సమగ్రతకు, సార్వభౌమాధికారానికి భంగం కలిగించేలా నిందితులు కుట్ర చేశారని ఎన్ఐఏ ఆరోపించింది. పాకిస్థాన్ కోసం గూఢచర్యం చేస్తూ నిందితులు దేశానికి చెందిన కీలక, సున్నితమైన సమాచారాన్ని చేరవేశారని ఆరోపించింది. నిషేధిత ప్రదేశాలకు చెందిన జీపీఎస్ లోకేషన్స్‌ను కూడా వీరు శత్రువులకు అందించారు. ఇలాంటి చట్టవిరుద్ధమైన కార్యకలాపాలకు భారతీయ సిమ్ కార్డులను వినియోగించారు.

దేశ ఐక్యత, సమగ్రత, భద్రతకు భంగం కలిగించే పని చేశారు. మిగతా నిందితులపై కూడా విచారణ కొనసాగుతోంది. వారిని నిపుణుల అభిప్రాయం తీసుకున్న అనంతరం తదుపరి విచారణ జరిపి, పూర్తిస్థాయి ఛార్జిషీటు దాఖలు చేస్తారు. మరో ఘటనలో పాకిస్థాన్‌కు గూఢచర్యం చేస్తున్న ఏడుగురిని ఢిల్లీ పోలీసులు అరెస్టు చేశారు.

# ఆఫ్రికా పెద్దది.. గ్రీన్‌లాండ్ చిన్నది!
## త్వరలో కొత్త ప్రపంచ పటం విడుదల



**న్యూయార్క్, సెప్టెంబరు 5:** కొత్త ప్రపంచ పటం కోసం యుఎన్ అసెంబ్లీలో తీర్మానం చేశారు. అయితే ఆ కొత్త మ్యాప్‌లో ఆఫ్రికా ఖండం సైజు పెరగనుంది. మెర్కేటర్ మ్యాప్‌లో వాస్తవానికన్నా ఎక్కువ సైజులో కొన్ని ఖండాలు, దేశాలు ఉన్నాయి. ఈక్వేటార్‌కు దూరంగా ఉన్న గ్రీన్‌ల్యాండ్.. మెర్కేటర్ మ్యాప్‌లో ఆఫ్రికా కన్నా పెద్దగా ఉన్నట్లు కనిపిస్తుంది. కానీ నిజానికి గ్రీన్‌ల్యాండ్ కన్నా ఆఫ్రికా 14 రెట్లు పెద్దది. ఇక కొత్త వరల్డ్ మ్యాప్‌తో ఆ సైజులో స్పష్టత రానుంది. ఉత్తర యూరోప్, ఉత్తర అమెరికాను కూడా పాత మ్యాప్‌లో ఈక్వేటర్ దగ్గర ఉన్న దేశాల కన్నా ఎక్కువ పెద్ద సైజులో చూపించారు. అయితే కొత్త మ్యాప్‌తో ఆ సైజుల్లో మార్పులు జరగనున్నాయి. మ్యాప్ తమకు సమస్య కాదు అని, కానీ ప్రపంచం మమ్మల్ని మ్యాప్‌ల ఆధారంగా అర్థం చేసుకుంటుందని టోగో విదేశాంగ మంత్రి రాబర్ట్ దుస్సే తెలిపారు. మ్యాప్‌ల ద్వారా ఆఫ్రికా సైజు మారదు అని, కానీ ఆఫ్రికా ఖండం గురించి ప్రజల ఆలోచన మారుతుందని కొందరంటున్నారు. మ్యాప్ మార్పు తీర్మానాన్ని ఆఫ్రికా యూనియన్ స్వాగతించింది.

2018లో ఈక్వల్ ఎర్త్ ప్రొజెక్షన్ చేశారు. మెర్కేటర్ మ్యాప్‌లా కాకుండా.. వాస్తవ సైజుకు దగ్గరగా ఖండాల భూభాగాన్ని ఆ మ్యాప్‌లో చూపించాలనుకున్నారు. ఇక ఆఫ్రికా ఎంత పెద్ద సైజులో ఉందో.. ఈక్వల్ ఎర్త్ ప్రొజెక్షన్ ప్రకారం అంతే సైజులో కనిపించనున్నది. మెర్కేటర్ మ్యాప్‌లో పెద్దగా ఉన్న గ్రీన్‌ల్యాండ్ ఇప్పుడు కొత్త మ్యాప్‌తో తన సైజును కోల్పోనుంది. అయితే ఈ అంశాన్ని అమెరికా వివాదంగా మార్చింది. తీర్మానానికి వ్యతిరేకంగా ఓటేసిన.. ఇది సైద్ధాంతిక చర్య అని విమర్శలు చేసింది. మెర్కేటర్ మ్యాప్ బదులుగా కొత్త మ్యాప్‌లను ప్రోత్సహించనున్నట్లు ఫ్రాన్స్ విదేశాంగ మంత్రి జీన్ నోయల్ బారట్ తెలిపారు. ఇక వివాదాస్పద భూభాగాల అంశంలో మరో ఆందోళన మొదలైంది. ఈక్వెల్ ఎర్త్ మ్యాప్ ప్రకారం ఉక్రెయిన్‌లోని భూభాగాన్ని రష్యా ఆక్రమించినట్లుగా ఉంది. దీంతో ఆ మ్యాప్ విధానాన్ని ఉక్రెయిన్ వ్యతిరేకించింది. ఓటింగ్‌లో ఉక్రెయిన్ పాల్గొనలేదు. తీర్మానానికి యురోపియన్ యూనియన్ మద్దతు ఇచ్చింది. మ్యాప్‌లు మారినా బోర్డర్‌లు మారవని ఇయు పేర్కొన్నది. పర్ఫెక్ట్ మ్యాప్ ఏదీ లేదన్న అభిప్రాయం కూడా వెల్లడైంది. భూమి గుండ్రంగా ఉన్నా.. మ్యాప్‌లు మాత్రం ఫ్లాట్‌గా ఉన్నాయన్నారు. విస్తీర్ణం, ఆకారం, దూరం, డైరెక్షన్ అంశంలో మ్యాప్‌లో మార్పులు ఉండనున్నాయి. కేవలం భూమి సైజుతో పోలుస్తూ.. ఈక్వెల్ ఏరియా మ్యాప్‌లను ప్రోత్సహించాలని యుఎన్ భావిస్తున్నది. ఈ ప్రతిపాదనకు భారత్ కూడా మద్దతు తెలిపింది.

### లోన్‌రికవరీ కోసం మహిళ దుస్తులు విప్పించి విడియో చిత్రీకరణ
#### పోలీసులు రంగ ప్రవేశంచేసి నలుగురి అరెస్టు

**బెంగళూరు, సెప్టెంబరు 5:** బెంగళూరులో అత్యంత దారుణమైన ఘటన వెలుగులోకి వచ్చింది. తీసుకున్న అప్పు తిరిగి చెల్లించలేదన్న కారణంతో ఓ మహిళను కొందరు కిడ్నాప్ చేసి, రోజుల తరబడి నిర్బంధించి చిత్రహింసలకు గురిచేశారు. బలవంతంగా ఆమె దుస్తులు విప్పించి వీడియో తీసి, డబ్బు ఇవ్వకపోతే దాన్ని వైరల్ చేస్తామని బెదిరించారు. ఈ అమానుష ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు నలుగురు నిందితులను అరెస్ట్ చేశారు. బెంగళూరు సుంకడకట్టే ప్రాంతానికి చెందిన 30 ఏళ్ల మహిళ రెండేళ్ల క్రితం రేష్మా బాను వద్ద రూ. లక్ష, నజ్రత్ బేగం వద్ద రూ.50 వేలు వడ్డీకి అప్పుగా తీసుకున్నారు. ఆర్థిక ఇబ్బందుల వల్ల కొన్ని నెలలుగా వాయిదాలు చెల్లించలేకపోయారు. దీంతో ఆగస్టు 27న పని ఇప్పిస్తానని చెప్పి నజ్రత్ ఆమెను తన ఇంటికి పిలిచింది. అక్కడికి వెళ్లగానే, రేష్మా, ఆమె భర్త సుహైల్, సైఫ్‌లు ఆమెపై దాడి చేసి, కత్తితో బెదిరించి కుంబల్‌గోడులోని రేష్మా ఇంటికి తీసుకెళ్లి కిడ్నాప్ చేశారు. అక్కడ ఆమెను నాలుగు రోజుల పాటు బంధించి, కర్రలతో కొట్టారు. అసలు, వడ్డీ కలిపి రూ.11 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. గతనెల ఆమెను బలవంతంగా అర్ధనగ్నంగా మార్చి వీడియో తీశారు. డబ్బు చెల్లించకపోతే వీడి యోను సోషల్ మీడియాలో పెడతామని, వేశ్యా వృత్తిలోకి దించుతామని బెదిరించారన్నారు.




# అమెరికా ఉద్యోగం ఆశలు ఆవిరి!
## హెచ్1బి వీసా ఫీజులు ఇక రెండులక్షల డాలర్లు పైనే!

**వాషింగ్టన్,సెప్టెంబరు 5:** అమెరికాలో ఉద్యోగం చేయాలనుకునే వారు ఇక ఆశలు వదిలేసుకోవాల్సిందే. విదేశీయులు ఉద్యోగం పేరుతో అమెరికాలో అడుగుపెట్టే ధైర్యం చేయకుండా డొనాల్డ్ ట్రంప్ కఠిన నియమాలు తీసుకువస్తున్నారు. ఇప్పటికే లక్ష డాలర్ల ఫీజుతో బెంబేలెత్తించిన ట్రంప్ దాన్ని ఏకంగా రెండు లక్షల డాలర్లకు పెంచే ప్రయత్నం చేస్తున్నాడు.

దీంతో అమెరికాలో ఉద్యోగం చేయాలనుకునే వారికి బిగ్ షాక్ తగలబోతోంది. విదేశాల నుండి కొత్తగా హెచ్1బి ఉద్యోగులను దేశంలోకి తీసుకురావడానికి అయ్యే ఖర్చును ఊహించని రీతిలో పెంచేందుకు డొనాల్డ్ ట్రంప్ యంత్రాంగం కఠిన చర్యలకు శ్రీకారం చుట్టింది. హోంల్యాండ్ సెక్యూరిటీ విభాగం ప్రచురించిన ఫెడరల్ రిజిస్టర్ ప్రకటన ప్రకారం అమెరికా వెలుపల నుండి వచ్చే ప్రతీ కొత్త హెచ్1బి దరఖాస్తుదారుపై అదనంగా 103,265 డాలర్లు అంటే సుమారు రూ. 86 లక్షల రుసుమును విధిస్తూ ప్రతిపాదనలు చేసింది. గతంలో ప్రభుత్వం సవాలు చేసిన 100,000 డాలర్ల రుసుము గనక న్యాయస్థానంలో నిలబడితే విదేశాల నుండి ఒక కొత్త హెచ్1బి ఉద్యోగిని స్పాన్సర్ చేయడానికి అమెరికన్ కంపెనీలు చెల్లించాల్సిన మొత్తం రుసుము 203,265 డాలర్లు అంటే రూ. 1.70 కోట్లు దాటే అవకాశం ఉందని యూఎస్ఏ టుడే నివేదిక స్పష్టం చేసింది. హెచ్1బి ప్రోగ్రామ్‌ను మరింత ఖరీదైనదిగా, తగ్గించేలా మార్చేందుకు అమెరికా ప్రభుత్వం చేపడుతున్న విస్తృత వ్యూహంలో భాగంగా ఈ నిర్ణయం వెలువడింది.

ఈ భారం కేవలం సాంకేతిక దిగ్గజాలపైనే కాకుండా విదేశీ నిపుణులపై ఆధారపడే విశ్వవిద్యాలయాలు, పరిశోధనా సంస్థలు, ఆరోగ్య సంరక్షణ రంగాలపై తీవ్ర ప్రభావం చూపనుంది. గతంలో విధించిన 100,000 డాలర్ల రుసుమును మసాచుసెట్స్ ఫెడరల్ కోర్టు కొట్టివేయగా దానిపై ప్రభుత్వం అప్పీల్ చేసింది. ప్రస్తుతం ఆ విచారణ కొనసాగుతుండగానే, అమెరికా వలస వ్యవస్థ నిర్వహణకు అవసరమైన నిధులను సమకూర్చుకోవడానికి ఈ కొత్త 103,265 డాలర్ల ఛార్జీని తెరపైకి తెచ్చినట్లు డిహెచ్ఎస్ పేర్కొంది. రాబోయే దశాబ్ద కాలంలో ఈ రుసుముల ద్వారా సుమారు 8.8 బిలియన్ డాలర్ల రాబడి వస్తుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది. ప్రతి ఏటా కేటాయించే 85,000 వీసాల కోసం తీవ్రమైన పోటీ నెలకొంటున్న తరుణంలో, అమెజాన్, యాపిల్, గూగుల్, మెటా వంటి బహుళజాతి సంస్థలు మరియు గ్రామీణ ప్రాంతాల్లో సేవలందించే ఆసుపత్రులు ఈ ప్రతిపాదనల పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ కఠిన ప్రతిపాదనల వల్ల భారతీయ ఐటీ నిపుణులకు భారీగా ప్రతికూల పరిణామాలు ఎదురయ్యే అవకాశం ఉంది. ప్రతి సంవత్సరం ఆమోదం పొందుతున్న మొత్తం హెచ్1బి వీసాల్లో 70 శాతానికి పైగా భారతీయ పౌరులకే లభిస్తున్నాయి. విదేశాల నుండి నేరుగా అమెరికా వెళ్లి పనిచేయాలనుకునే భారతీయ టెక్ ఉద్యోగులకు 200,000 డాలర్లకు పైగా ఫీజు కావడం వల్ల అనేక కంపెనీలు స్పాన్సర్‌షిప్‌లను తగ్గించుకునే ప్రమాదం ఉంది.

ఈ కొత్త రుసుము కేవలం దేశం వెలుపల నుండి వచ్చే కొత్త దరఖాస్తుదారులకు వర్తిస్తుందని, ఇప్పటికే అమెరికా విశ్వవిద్యాలయాల్లో చదివి ఉద్యోగాల్లో చేరే విద్యార్థులకు, అలాగే దేశంలోనే ఉన్న వీసాదారులకు వేర్వేరు నిబంధనలు ఉంటాయని తెలుస్తోంది. ప్రస్తుతం ఈ ప్రతిపాదనపై సెప్టెంబర్ 24 వరకు ప్రజాభిప్రాయ సేకరణ ప్రక్రియ కొనసాగుతుండగా, తుది నిర్ణయం వెలువడితే అమెరికా వలస విధానంలో ఇది ఒక చారిత్రాత్మక మార్పుగా నిలవనుంది.



## నేపాల్ సొరంగంలో సజీవంగా చైనీస్ దేశస్థుడు
### శిథిలాల కింద ప్రాణాలతో మహిళ

**ఖాట్మండ్, సెప్టెంబరు 5:** నేపాల్‌లో వరదల్లో చిక్కుకున్న మరో ఇద్దరిని శనివారం రక్షించారు. త్రిశూలీ సొరంగం నుంచి ఓ చైనీస్ దేశస్థుడిని కాపాడారు. వరదలు సంభవించిన పది రోజుల తర్వా ఆ చైనా దేశస్థుడు టన్నెల్‌లో సజీవంగా ఉన్నాడు. చికిత్స కోసం అతడిని కాట్మాండుకు తరలించినట్లు నేపాలీ ఆర్మీ ప్రకటించింది. వరద ప్రభావిత ప్రాంతాల్లో ఉన్న జల విద్యుత్ టెన్నెల్‌లో చిక్కుకున్న వారిని వెలికితీసేందుకు భారీ ఆపరేషన్ కొనసాగుతున్న విషయం తెలిసిందే. సుమారు 900 మంది కార్మికులు వివిధ టన్నెళ్లలో ఉంటారని భావిస్తున్నారు. ఆగస్టు 26న సంభవించిన నేపాల్ జల విలయంలో సుమారు 1300 మంది ప్రాణాల కోల్పోయారు. మరో 5 వేల మంది మిస్సింగ్ అయ్యారు. భారత, నేపాలీ బృందాలు రెస్క్యూ ఆపరేషన్ చేపడుతున్నాయి. శుక్రవారం 9వ రోజు ఇద్దరు నేపాలీ దేశస్థులను త్రిశూలీ టన్నెల్ నుంచి సజీవంగా రక్షించిన విషయం తెలిసిందే. సువాకోట్ పట్టణంలో పూర్తిగా దెబ్బతిన్న ఓ ఇంటి నుంచి ఓ మహిళను కూడా నేపాల్ ఆర్మీ రక్షించింది. 64 యేళ్ల చండికా శ్రేష్ఠ అనే మహిళ ఆ ఇంట్లో ఉన్నట్లు గుర్తించారు. బేత్రావతిలో ఇంటి శిథిలాల కింద నుంచి ఆమెను సురక్షితంగా బయటకు తీశారు.

# ఖర్గ్ ఐలాండ్ సమీపంలో ఇరాన్ ట్యాంకర్‌పై దాడి

**టెహ్రాన్, సెప్టెంబరు 5:** ఖర్గ్ ఐలాండ్ సమీపంలో అమెరికా దళాలు ఇరాన్‌కు చెందిన ఒక ఆయిల్ ట్యాంకర్‌ను లక్ష్యంగా చేసుకుని దాడి చేసినట్లు అంతర్జాతీయ మీడియా పేర్కొంది. స్థానికంగా పలు పేలుళ్ల శబ్దాలు వినిపించినట్లు స్థానిక ఫార్స్ న్యూస్ ఏజెన్సీ తెలిపినప్పటికీ, పేలుళ్లకు గల స్పష్టమైన కారణాలను వెల్లడించలేదు, అటు, ఈ దాడులను ఇరాన్ అధికార వర్గాలు ఇంకా అధికారికంగా ధ్రువీకరించలేదు. మూడోసారి లక్ష్యంగా ఖర్గ్ ఐలాండ్‌పై దాడిజరిగింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో అమెరికాఇరాన్ మధ్య యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి ఖర్గ్ ఐలాండ్‌పై దాడి జరగడం ఇది మూడోసారి. మొదటి దాడి మార్చిలో ఇరాన్ హోర్ముజ్ జలసంధిని మూసివేసి గ్లోబల్ ఆయిల్ సరఫరాకు ఆటంకం కలిగించడంతో, అమెరికా ఖర్గ్ ఐలాండ్‌లోని మిలిటరీ స్థావరాలను ధ్వంసం చేసింది. అయితే అప్పట్లో ఆయిల్ మౌలిక సదుపాయాలపై దాడి చేయలేదు. రెండో దాడి ఏప్రిల్ 7న జరిగింది. ఇరాన్ వైఖరి మారకపోవడంతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరికల అనంతరం మరోసారి ఇరాన్ సైనిక స్థావరాలపై వైమానిక దాడులు జరిగాయి. ఇప్పుడు తాజాగా ఖర్గ్ ద్వీపం సమీపంలోని ఆయిల్ ట్యాంకర్‌ను లక్ష్యంగా చేసుకుని దాడులు జరగడం వల్ల ఈ ప్రాంతంలో తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఇరాన్ తీరానికి దాదాపు 33 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఖర్గ్ ఐలాండ్, ఆ దేశానికి అతిపెద్ద చమురు ఎగుమతి కేంద్రం. ఇరాన్ ఎగుమతి చేసే క్రూడ్ ఆయిల్‌లో అత్యధిక శాతం ఈ ద్వీపం ద్వారానే సరఫరా అవుతుంది. చైనా వంటి దేశాలకు ఇక్కడి నుంచే ప్రధానంగా ఆయిల్ రవాణా జరుగుతుంది. ఇరాన్ ఆర్థిక వ్యవస్థకు, ప్రభుత్వ ఆదాయానికి ఈ ఐలాండ్ వెన్నెముక లాంటిది. చమురు నిల్వ కేంద్రాలు, రిఫైనరీలు మాత్రమే కాకుండా, ఈ ద్వీపంలో వేలాది మంది కార్మికుల నివాసాలు, చారిత్రక పోర్చుగీస్ కోట, పురాతన క్రైస్తవ మఠం వంటి చారిత్రక ప్రాధాన్యం ఉన్న ప్రదేశాలు కూడా ఉన్నాయి.

# బస్తర్ మావోయిస్టు దాడిలో ఎన్ఐఎ కోర్టు తీర్పు
## పది మంది దోషులుగా నిర్ధారణ, 16న శిక్షలు ఖరారు

**జగ్‌దల్‌పూర్, సెప్టెంబరు 5:** ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ ప్రాంతంలో 2013లో కాంగ్రెస్ నాయకుల కాన్వాయ్‌పై జరిగిన ఘోర మావోయిస్టు దాడి కేసులో జగదల్‌పూర్ ప్రత్యేక ఎన్ఐఏ కోర్టు కీలక తీర్పు వెలువరించింది. ఈ దాడిలో ముగ్గురు మహిళలతో సహా మొత్తం 10 మందిని దోషులుగా కోర్టు నిర్ధారించింది. ప్రత్యేక న్యాయమూర్తి అభయ్ సింగ్ రాజ్‌పుత్ ఈ తీర్పును వెల్లడించగా, దోషులకు విధించే శిక్షల వివరాలను ఈనెల 16న ప్రకటించనున్నారు. ఛత్తీస్‌గఢ్ చరిత్రలోనే దారుణమైన దాడిగా ప్రాసిక్యూషన్ వర్ణించింది. 2013లో మే 25న బస్తర్ జిల్లా దర్భా పోలీస్ స్టేషన్ పరిధిలోని జీరమ్ లోయ వద్ద జాతీయ రహదారిపై ఈ ఘాతుకం జరిగింది. కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన పరివర్తన్ ర్యాలీముగించుకుని తిరిగి వస్తుండగా మావోయిస్టులు కాన్వాయ్‌పై దాడి చేశారు. ఈ ఘటనలో మొత్తం 29 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడిలో నాటి ఛత్తీస్‌గఢ్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు నంద్ కుమార్ పటేల్, ఆయన కుమారుడు దినేష్, అసెంబ్లీ మాజీ ప్రతిపక్ష నేత మహేంద్రకర్మ, మాజీ కేంద్ర మంత్రి విద్యాచరణ్ శుక్లా, మాజీ ఎమ్మెల్యే ఉదయ్ ముద్లియార్ వంటి అగ్రనేతలతో పాటు పలువురు భద్రతా సిబ్బంది, పౌరులు అమరులయ్యారు. ఈ ఘటనతో అప్పట్లో కాంగ్రెస్ రాష్ట్ర నాయకత్వం తీవ్రంగా దెబ్బతింది. ప్రారంభంలో బస్తర్ పోలీసులు ఈ కేసును నమోదు చేసినప్పటికీ, ఘటన తీవ్రత దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం విచారణను జాతీయ దర్యాప్తు సంస్థకి అప్పగించింది. ఎన్ఐఏ 2014 సెప్టెంబర్‌లో జగదల్‌పూర్ ప్రత్యేక కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేసి, ఈ కేసులో 101 మంది సాక్షులను విచారించింది. కేసు సమగ్ర విచారణకు రెండు జుడీషియల్ కమిషన్లు కూడా ఏర్పాటయ్యాయి. ఈ తీర్పుపై రాష్ట్రంలో రాజకీయ వేడి రాజుకుంది. ఎన్ఐఏ అనేక వాస్తవాలను తప్పుదోవ పట్టించిందని, రాష్ట్ర ప్రభుత్వం స్వతంత్రంగా విచారణ జరపకుండా అడ్డుకుందని మాజీ ముఖ్యమంత్రి భూపేష్ బాఘేల్ ఆరోపించారు. నాటి బీజేపీ ప్రభుత్వం కాంగ్రెస్ నాయకులకు సరైన భద్రత కల్పించడంలో విఫలమైందని ఆయన విమర్శించారు. ఈ ఆరోపణలను మాజీ ముఖ్యమంత్రి, బీజేపీ నేత రమణ్ సింగ్ ఖండించారు. కాంగ్రెస్ నాయకులు ఈ సున్నితమైన అంశంపై కేవలం రాజకీయం చేయడానికే ప్రాధాన్యం ఇచ్చారని ఆయన తిప్పికొట్టారు.


# ఆగి ఉన్న లారీని ఢీకొన్న కారు: 8 మంది యువకులు మృతి



**తిరువనంతపురం, సెప్టెంబరు 5:** కేరళలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. త్రిస్సూర్ జిల్లాలో ఆగి ఉన్న లారీని ఓ కారు వేగంగా ఢీకొట్టిన ఘటనలో 8 మంది యువకులు దుర్మరణం పాలయ్యారు. శుక్రవారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఈ దారుణ ఘటన చోటుచేసుకుంది. మృతులను తమిళనాడుకు చెందిన ఇంజనీరింగ్ విద్యార్థులుగా అనుమానిస్తున్నారు. శుక్రవారం రాత్రి 11:40 గంటల సమయంలో త్రిస్సూర్ జిల్లాలోని కైపమంగలం సమీపంలోని పనంబిక్కున్ను వద్ద జాతీయ రహదారి 66పై ఈ ప్రమాదం జరిగింది. తమిళనాడు రిజిస్ట్రేషన్ టిఎన్ 59 డిడబ్ల్యు 8299 ఉన్న కారులో 8 మంది యువకులు గురువాయూర్ నుంచి కొడుంగల్లూర్ వైపు ప్రయాణిస్తున్నారు. అదే సమయంలో, నిర్మాణ పనులు జరుగుతున్న హైవేపై రోడ్డు పక్కన ఆగి ఉన్న గూడ్స్ లారీని వెనుక నుంచి కారు బలంగా ఢీకొట్టింది. ప్రమాద తీవ్రతకు కారు ముందు భాగం పూర్తిగా నుజ్జునుజ్జయి లారీ కిందకు చొచ్చుకుపోయింది. దీంతో కారులోని వారంతా అందులోనే చిక్కుకుపోయారు. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, స్థానికులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.

# బ్రిటన్‌లో చదివే విదేశీ విద్యార్థులకు ఫండ్ పరిమితి పెంపు
## కఠిన నిబంధనలు అమలుచేస్తున్న బ్రిటన్ సర్కార్

**లండన్, సెప్టెంబరు 5:** ఉన్నత చదువులు చదవాలని ఆశిస్తున్న భారతీయ విద్యార్థులకు బ్రిటన్ ప్రభుత్వం షాక్ ఇచ్చింది. యూకే వీసా నిబంధనలను మరింత కఠినతరం చేసింది. అక్కడ చదువుకునేందుకు వెళ్లే అంతర్జాతీయ విద్యార్థులు ఇకపై తమ నివాస ఖర్చుల కోసం చూపించాల్సిన కనీస మెయింటెనెన్స్ ఫండ్ పరిమితిని భారీగా పెంచింది. ఈ ఏడాది నవంబర్ 30 నుంచి దరఖాస్తు చేసుకునే విద్యార్థులకు ఈ నూతన నిబంధనలు వర్తిస్తాయి. యూకే హోమ్ శాఖ విడుదల చేసిన తాజా మార్గదర్శకాల ప్రకారం విద్యార్థులు చదువుకునే ప్రాంతాన్ని బట్టి వారు చూపించాల్సిన ఫండ్ పరిమితి మారుతుంటుంది. లండన్‌లో నివసిస్తూ చదువుకునే విద్యార్థులు ప్రతి నెలా చూపించాల్సిన ఫండ్ మొత్తం 1,529 అంటే.. సుమారు రూ. 1.95 లక్షల నుంచి 1,570 పౌండ్ లకుఅంటే సుమారు రూ. 2.01 లక్షలకు పెంచారు. ఈ తాజా పెంపు వల్ల విద్యార్థులు తమ నిధులను ముందుగానే సమకూర్చుకోవాల్సి ఉంటుంది. లండన్ వెలుపల గల యూనివర్సిటీల్లో ప్రవేశాలు పొందే విద్యార్థుల జీవన వసతి ఖర్చుల నిబంధన కూడా పెరిగింది. ప్రస్తుతం ఉన్న నెలవారీ పరిమితి 1,171 నుంచి 1,203 యూరోలకు పెరిగింది. భారతీయ కరెన్సీలో ఈ మొత్తం రూ. 1.54 లక్షలు అవుతుంది. విద్యార్థులు గరిష్టంగా తొమ్మిది నెలల కాలానికి సరిపడా మెయింటెనెన్స్ ఫండ్స్ నిల్వలను దరఖాస్తు సమయంలో పొందుపర్చాల్సి ఉంటుంది. దీని ప్రకారం లండన్ పరిధిలో చదువుకునే వారు గరిష్టంగా రూ. 18.06 లక్షలు అంటే 14,130 పౌండ్లు, ఇతర ప్రాంతాలలో విద్యనభ్యసించే వారు దాదాపు రూ. 13.84 లక్షలు 10,827 పౌండ్లను మెయింటెనెన్స్ ఫండ్స్ చూపించాలి. ఈ మొత్తం మెయింటెనెన్స్ ఫండ్స్ కోసం మాత్రమే. కాలేజీ ట్యూషన్ ఫీజు దీనికి అదనం. బ్రిటన్ ప్రభుత్వం స్థానిక విద్యార్థులకు అందించే వార్షిక మెయింటెనెన్స్ లోన్లకు అనుగుణంగానే అంతర్జాతీయ విద్యార్థుల ఆర్థిక పరిమితులను కూడా సమం చేయాలని నిర్ణయించడమే దీనికి ప్రధాన కారణం. దీంతో పాటు వీసాలో జరిగే దుర్వినియోగాన్ని అరికట్టడం, అర్హత గల విద్యార్థులకు మాత్రమే వాటిని మంజూరు చేయడానికి ఈ కఠిన నిబంధనలను తీసుకువచ్చినట్లు హోమ్ ఆఫీస్ స్పష్టం చేసింది. భారతీయ విద్యార్థులు ఈ ఫండ్ మొత్తాన్ని యూకే ప్రభుత్వానికి ఎలాంటి ఫీజుల రూపంలో చెల్లించనక్కర్లేదు. వీసా ఆమోదం కోసం తమ బ్యాంక్ ఖాతాలలో ఈ




నిధుల లభ్యతను చూపించితే సరిపోతుంది. ఈ ఏడాది నవంబర్ 30 తర్వాత వీసా దరఖాస్తులు సమర్పించే వారంతా పాత నియమాలను కాకుండా ఈ నూతన రేట్లను పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది. లేకపోతే వారి వీసా రిజెక్ట్ అవుతుందని హోమ్ శాఖ తెలిపింది. జనవరి ఇన్‌టేక్‌లో లండన్ లేదా బ్రిటన్ లోని ఇతర నగరాల్లో విద్యాభ్యాసం చేయాలనుకునే అభ్యర్థులు తప్పనిసరిగా ఈ కొత్త మార్పులను గమనించాలి. బ్రిటిష్ వీసా పొందడానికి వీసా కార్యాలయానికి సమర్పించే బ్యాంక్ ఖాతాలలో మునుపటి కంటే చాలా ఎక్కువ నిల్వ నిధులను చూపించాల్సి ఉంటుంది. విద్యార్థులు అక్కడికి వెళ్లిన తర్వాత వారి స్థానిక నివాసం, ఆహారం, ఇతర అత్యవసర ఖర్చులకు లోటు లేకుండా ఉండేందుకే ఈ మార్పులు చేసినట్లు బ్రిటన్ హోమ్ శాఖ స్పష్టం చేసింది.

# సంక్షిప్త వార్తలు

### 280 ఎన్నికల్లో పోటీచేసిన నాగర్‌మల్ బజోరియా మృతి



**పాట్నా, సెప్టెంబరు 5:** భారత ఎన్నికల చరిత్రలో తనకంటూ ఓ ప్రత్యేక అధ్యాయాన్ని లిఖించుకున్న ధర్తి పకడ్ నాగర్‌మల్ బాజోరియా (96) కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన, పాట్నాలోని మెడికల్ కాలేజ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం తుదిశ్వాస విడిచారు. వందల సార్లు ఎన్నికల బరిలో నిలిచి, ఒక్కసారి కూడా గెలవకపోయినా ప్రజాస్వామ్య ప్రక్రియలో పాల్గొనడమే ముఖ్యమని చాటిచెప్పిన ఆయన మృతితో ఒక శకం ముగిసింది.

### కోర్టు ఉత్తర్వులతో సహరాన్‌పూర్ కలెక్టరేట్ మసీదు కూల్చివేత


**సహరాన్‌పూర్, సెప్టెంబరు 5:** ఉత్తర ప్రదేశ్‌లోని సహరన్‌పూర్‌లో ఒక మసీదును అధికారులు కూల్చివేశారు. భారీ భద్రత నడుమ శనివారం ఈ కార్యక్రమాన్ని అధికారులు చేపట్టారు. సహరన్‌పూర్‌ని కలెక్టరేట్ కాంప్లెక్స్‌లో ఒక మసీదు చాలా కాలంగా ఉంది. అయితే, ఆ మసీదు ఉన్న స్థలం ప్రభుత్వ భూమి. ఇక్కడ ఎలాంటి అనుమతులు లేకుండా ఈ మసీదు కొనసాగుతోంది. దీంతో ఈ మసీదును తొలగించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

### అమెరికాలో మోస్ట్ వాంటెడ్.. పంజాబ్‌లో అరెస్ట్

**అమృత్‌సర్, సెప్టెంబరు 5:** అమెరికాలో భారీ మోసానికి పాల్పడి, ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (ఎఫ్‌బీఐ) 'మోస్ట్ వాంటెడ్' జాబితాలో ఉన్న భారత సంతతి వ్యక్తిని పంజాబ్ పోలీసులు అరెస్ట్ చేశారు. సుమారు దాదాపు రూ. 5.7 కోట్లు మోసం కేసులో నిందితుడైన మంజీత్ సింగ్ బేడీ (65)ని జలంధర్‌లో శుక్రవారం అదుపులోకి తీసుకున్నారు. అమెరికా పౌరసత్వం పొందిన బేడీ, వాషింగ్టన్ రాష్ట్రంలోని టకోమాలో కిరాణా దుకాణం నడిపేవాడు. అక్కడ ప్రభుత్వం పేదలకు అందించే సప్లిమెంటల్ న్యూట్రిషన్ అసిస్టెన్స్ ప్రోగ్రామ్ (ఎస్ఎన్ఏపీ) ప్రయోజనాలను దుర్వినియోగం చేశాడు.

### సౌదీ అరేబియాకు ఐదు బిలియన్ డాలర్ల అమెరికా ఆయుధ సామగ్రి

**దుబాయి, సెప్టెంబరు 5:** ఇరాన్‌తో ఉద్రిక్తతలు, ప్రాంతీయ పోరాటాలు పరాకాష్టకు చేరిన తరుణంలో, గల్ఫ్ మిత్రదేశమైన సౌదీ అరేబియాకు 5 బిలియన్ డాలర్ల విలువైన అత్యాధునిక బాంబులు, గైడెన్స్ కిట్లు, రక్షణ పరికరాలను విక్రయించేందుకు అమెరికా విదేశాంగ శాఖ ఆమోదం తెలిపింది. పశ్చిమాసియా ప్రాంతంలో ఇరాన్ దళాలు, యెమెన్‌లోని హూతీ రెబెల్స్ నుంచి నిరంతరం ఎదురవుతున్న క్షిపణి, డ్రోన్ దాడులను తిప్పికొట్టేలా సౌదీ అరేబియా వైమానిక రక్షణ సామర్థ్యాన్ని బలోపేతం చేయడానికే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వాషింగ్టన్ ప్రకటించింది.



### లడఖ్‌లో తొలిసారిగా రాక్ చెక్‌డామ్

**లేహ్, సెప్టెంబరు 5:** లడఖ్‌లో నీటి కొరతతో ఇబ్బంది పడుతున్న రైతులకు భారత్ ఊరటనిచ్చింది. సింధు నదిపై దేశంలోనే తొలి రాక్ చెక్ డ్యామ్‌ను నిర్మించింది. లేహ్‌లోని ఉప్షి వద్ద నిర్మించిన ఈ డ్యామ్ వల్ల నదిలో నీటి మట్టం దాదాపు 10 అడుగులు పెరిగింది. వసంతకాలంలో సాగుకు నీరు అందక ఇబ్బంది పడుతున్న గ్రామాల పొలాలకు నీటిని మళ్లించే అవకాశం ఏర్పడింది. ఈ డ్యామ్‌ను సిమెంట్ ఉపయోగించకుండా పూర్తిగా సహజమైన పెద్ద రాళ్లతో నిర్మించారు. ఇందులో దాదాపు 4 కోట్ల లీటర్ల నీటిని నిల్వ చేయవచ్చు. ఈ నీటిని ఇగూ ఫే సాగునీటి కాలువ ద్వారా పొలాలకు అందిస్తున్నారు.





## ఉన్నత విద్యలో సంస్కరణలు, పరిశోధనలకు ప్రాధాన్యమివ్వాలి

### తెలంగాణ జర్నల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ సంచికలను విడుదల చేసిన గవర్నర్ శివప్రతాప్‌శుక్లా

### జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 5:** ఉన్నత విద్యారంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా విశ్వవిద్యాలయాలు నిరంతరం సంస్కరణలు చేపట్టి, పరిశోధన, ఆవిష్కరణలు, జ్ఞాన సృష్టికి ప్రాధాన్య మివ్వాలని గవర్నర్ శివప్రతాప్‌శుక్లా అన్నారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా యువతను జ్ఞానం, నైపుణ్యాలతో తీర్చిదిద్దడంలో విశ్వవిద్యాలయాలు కీలక పాత్ర పోషించాలని సూచించారు.

జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులకు గవర్నర్ శుభాకాంక్షలు తెలిపారు. దేశ నిర్మాణంలో, భవిష్యత్ తరాలను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల సేవలు అమూల్యమైనవని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉన్నత విద్యామండలి (టిజిసిహెచ్ఈ) ప్రచురించిన 'తెలంగాణ జర్నల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ (టిజెహెచ్ఈ) వాల్యూమ్-2, సంచిక-1 ను గవర్నర్ విడుదల చేశారు. యూనివర్సిటీస్ ఇన్ ద ట్వెంటీ-ఫస్ట్ సెంచరీ: రెన్యూవల్,రిఫార్మ్ అండ్ రోడ్ మ్యాప్స్ అనే ఇతివృత్తంతో వెలువడిన ఈ జర్నల్ ఉన్నత విద్యారంగంలో సమకాలీన అంశాలపై పరిశోధనాత్మక చర్చకు దోహదపడుతుందని అన్నారు.

సాంకేతిక పరిజ్ఞానం, మారుతున్న నైపుణ్య అవసరాలు, ప్రపంచ పరిణామాలకు అనుగుణంగా విశ్వవిద్యాలయాలు తమ విద్యా విధానాలను పునరుద్ధరించుకోవాలని గవర్నర్ సూచించారు. అంతరశాఖా విద్య, పరిశోధన-ఆవిష్కరణలు, అంతర్జాతీయ భాగస్వామ్యాలను ప్రోత్సహిస్తూ విద్యా ప్రమాణాలను బలోపేతం చేయాలని అన్నారు. టిజెహెచ్ఈ వంటి అకడమిక్ వేదికలు పరిశోధకులు, అధ్యాపకులు, విద్యావేత్తలు, విధాన నిర్ణేతల మధ్య జ్ఞాన మార్పిడికి, ఉన్నత విద్యపై సమర్థవంతమైన విధాన చర్చలకు దోహదపడతాయని పేర్కొన్నారు.


జర్నల్‌కు ఐఎస్ఎస్ఎన్ నెట్‌వర్క్ ద్వారా ఆన్‌లైన్, ప్రింట్ ఐఎస్ఎస్ఎన్‌గుర్తింపు లభించడం అభినందనీయ మన్నారు. టిజిసిహెచ్ఈ ఛైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టారెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో పరిశోధనా సంస్కృతి, అకడమిక్ ఎక్సలెన్స్‌ను బలోపేతం చేసేందుకు చేస్తున్న కృషిని గవర్నర్ అభినందించారు.

ఈ నెల 26న హైదరాబాద్‌లో నిర్వహించనున్న రీసెర్చ్ ఎడ్యుకేషన్ అడ్వాన్స్‌మెంట్ కాన్‌క్లేవ్ ఇన్ హైదరాబాద్(ఆర్ఈఏసిహెచ్)-2026 గురించి తెలంగాణ హైర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్(టిజిసిహెచ్ఈ) ఛైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి గవర్నర్‌కు వివరించారు. పరిశోధన, ఆవిష్కరణలు, సంస్థల మధ్య సహకారం, ఉన్నత విద్య భవిష్యత్‌పై ఈ సదస్సులో చర్చించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టిజిసిహెచ్ఈ కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్ పాల్గొన్నారు. అంతకుముందు కొండా లక్ష్మణ్ తెలంగాణ హార్టికల్చరల్ యూనివర్సిటీ (ఎస్‌కెఎల్‌టిజిహెచ్‌యు) వైస్‌ఛాన్సలర్ డాక్టర్ డి. రాజి రెడ్డి, పద్మశ్రీ అవార్డు గ్రహీత, ఉషాలక్ష్మి బ్రెస్ట్ క్యాన్సర్ ఫౌండేషన్ వ్యవస్థాపక ఛైర్మన్ , ప్రముఖ బ్రెస్ట్ క్యాన్సర్ శస్త్రచికిత్స నిపుణుడు డాక్టర్ పి. రఘురామ్‌లు గవర్నర్ శివప్రతాప్ శుక్లాను లోక్‌భవన్‌లో కలిశారు.

## కొండా సురేఖ పదవిని కాపాడేందుకు చాలా యత్నించాం

### పిసిసి చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్ సెప్టెంబరు 5,ప్రభాతవార్త:** కొండా సురేఖ బర్తరఫ్ పూర్తిగా ఎఐసిసి నిర్ణయమని, మంత్రిపదవి పోకుండా కాపాడేందుకు తీవ్రంగా ప్రయత్నించామని హైకమాండ్ ఒప్పుకోలేదని టిపిసిసి అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ తెలిపారు. గాంధీభవన్‌లో ఆయన మాట్లాడుతూ ఢిల్లీలో మంత్రివర్గ విస్తరణపై చర్చ జరగలేదని ఇప్పట్లో మంత్రివర్గ విస్తరణ లేనట్లే అని ప్రకటించారు. కేవలం కొండా సురేఖ, చిన్నా రెడ్డి అంశంపైనే చర్చ జరిగినట్లు చెప్పారు. సురేఖ విషయంలో అందరం తమ వంతు ప్రయత్నం చేసినట్లు వివరించారు. క్యాబినెట్ విస్తరణపై హైకమాండ్ నుంచి ఎలాంటి సమాచారం లేదని తెలిపారు. మంత్రివర్గ విస్తరణ ఎప్పుడు చేయాలనేది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇష్టమన్నారు. నాకు మంత్రి పదవి అన్న ప్రచారంపై సమాచారం లేదు అని వెల్లడించారు. ఎఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ ఆశయాన్ని రేవంత్ నెరవేర్చారని టిపిసిసి చీఫ్ అన్నారు.



## 18 గంటల పని ప్రజల కోసం కాదు.. సంపాదన, వాటాల కోసమే

### ప్రజల చేతిలో కాంగ్రెస్‌కు చావుదెబ్బ తప్పదు: మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి

**యాదాద్రి భువనగిరి బ్యూరో, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనను గాలికొదిలేసి దోచుకోవడం, దాచుకోవడానికే పరిమితమైందని మాజీమంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్‌రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రోజుకు 18 గంటలు పని చేస్తున్నానని చెబుతున్నారని, ఆ శ్రమ ప్రజల కోసం కాదని, సంపాదన, భూములు, వాటాల పంపకాల కోసమేనని ఆయన ఆరోపించారు. వాటా అడిగినందుకే కొండా సురేఖను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేశారని సంచలన వ్యాఖ్యలు చేశారు. విద్యార్థుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భువనగిరిలో నిర్వహించిన ధర్నాలో జగదీశ్‌రెడ్డి పాల్గొనడానికి వచ్చిన సందర్భంలో మీడియాతో మాట్లాడారు. ప్రజా సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం నిత్యం వాటాల కోసం కుమ్ములాడుకుంటూ కాలం వెళ్లదీస్తోందని ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో అమలు చేసిన ఉచిత విద్యుత్, ప్రతి ఇంటికీ మంచినీటి సరఫరా వంటి కార్యక్రమాలను ప్రస్తుత ప్రభుత్వం సక్రమంగా కొనసాగించలేకపోతోందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ విద్యార్థి, యువజన విభాగాలు రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడుతున్నాయని తెలిపారు. భువనగిరిలో ప్రారంభమైన ఆందోళనలతో పాటు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ర్యాలీలు, ధర్నాలు నిర్వహించి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల ముందుంచుతామని అన్నారు.

# ఒబిసి సాధికారత పేరిట ప్రకటనలేనా?

### బిజెపిపై ఎఐసిసి సిడబ్ల్యుసి సభ్యుడు కొప్పుల రాజు

### జనాభా లెక్కల్లో కులగణన కోసం వంద రోజుల బిసి గర్జన : మహేశ్‌కుమార్‌గౌడ్

### బీహార్ ఎన్నికల తర్వాత కేంద్రం మాట తప్పింది : రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** ఒబిసి సాధికారత పేరిట ప్రకటనలు చేయడం, కానీ ఆచరణ అమలలో వెనుకబడిన తరగతుల ప్రజలను బలహీనపరచడమే బిజెపి స్థిరమైన విధానంగా మారిందని గతంలో రోహిణి కమిషన్, యుజిసి మార్గదర్శకాలు, ఇప్పుడు కుల గణన విషయంలో కూడా ఇదే జరుగుతోందనీ ఎఐసిసి సిడబ్ల్యుసి సభ్యుడు కొప్పుల రాజు ఆరోపించారు. గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ ఒబిసి ఒక భారీ సామాజిక గ్రూపుగా అవతరిస్తే ఇది బిజెపికి పెద్ద ముప్పు మారుతోందని వాస్తవ జనాభాలెక్కలు చేయకుండా కుట్ర చేస్తున్నారని ఆరోపించారు.

హౌస్‌లిస్టింగ్ దశలో ఇంకా కుల సంబంధిత వివరాలు సేకరించలేదనీ జనాభా గణన ఫిబ్రవరి 2027 నుండి దేశవ్యాప్తంగా ప్రారంభ మవుతుంది. వాస్తవ జనాభాగణన వెనుకబాటుతనాన్ని, ఆర్థిక, రాజకీయ, ఉద్యోగ ప్రాతినిధ్యాన్ని బయటపెడితే కేంద్ర పాలకుల అధికా రానికి ముప్పు సంభవి స్తోందని భావిస్తున్నారని విమర్శించారు. కేంద్ర హోం మంత్రి త్వ శాఖ నోటిఫై చేసిన 2027 జనాభా లెక్కల్లో ఎస్సి ఎస్‌టి కోసం నోటిఫై చేయబడిన కులాల జాబితాలను ఉపయోగిస్తారు. అయితే ఒబిసి, జనరల్ కేటగిరీ కులాల కోసం ఓపెన్ ఎండెడ్ (స్వేచ్ఛాయుతమైన) కుల నమోదు నిబంధనను ఉంచారు. ఈ పద్ధతి వల్ల ఒకే కులం వేర్వేరు పేర్లు, ఉపకులాల కింద నమోదయ్యే అవకాశం ఉండటంతో ఈ పద్ధతి విఫలమవుతుందని బిజెపి గ్రహించి దానినే ఆచరణలో పెట్టిందని అన్నారు. 2021లో కేంద్ర ప్రభుత్వమే స్వయంగా సుప్రీకోర్టుకు ఈ సమాచారం తప్పులు, లోపాలతో నిండి ఉందని, డ్రాప్ డౌన్ ఆధారిత కుల రిజిస్ట్రీయే సరైన పద్ధతి అని ఉన్నత న్యాయస్థానం తెలిపిందనీ ఆయన వివరించారు. అయినప్పటికీ అదే లోపభూయిష్టమైన విధానాన్ని మళ్లీ పునరావృతం చేస్తున్నారు. నమ్మదగిన గణాంకాలు లేకపోతే అదనపు రిజర్వేషన్లు, ఒబిసి ఉపవర్గీకరణ, న్యాయమైన ప్రాతినిధ్యం, 50 పరిమితి పునఃపరిశీలన వంటి డిమాండ్లను మళ్లీ వాయిదా వేసే అవకాశం ఉందనీ అన్నారు. ముందు కేటగిరీ (వర్గం), తర్వాత కులం. రాష్ట్రాలవారీగా ధృవీకరించబడిన డ్రాప్ డౌన్.ఇది మొట్టమొదటి డిజిటల్ జనాభా లెక్కలు, యాప్ ద్వారా డేటా సేకరించబడుతుంది కాబట్టి, దీనిని సులభంగా అమలు చేయవచ్చు.తెలంగాణ ఇప్పటికే దీనిని విజయవంతంగా ఎలా నిర్వహించవచ్చో నిరూపించిందనీ తెలిపారు. అక్కడ 3.55 కోట్ల మంది ప్రజల కులాలవారీ జనాభాను, వారి సామాజికఆర్థిక స్థితిగతులను సేకరించి ప్రచురించారనీ తెలిపారు.వాటాదారులతో (స్టేక్ హోల్డర్లతో) సంప్రదింపులు జరపాలని, ఏప్రిల్ 2025 ప్రకటన తర్వాత తెలంగాణ మోడల్ వంటి నమూనాను రూపొందించాలని లేదా దాన్ని ప్రాతిపదికగా తీసుకోవాలని మేము 2023 నుండి ప్రభుత్వానికి నిరంతరం డిమాండ్ చేస్తూ, సూచనలు ఇస్తూ వస్తున్నామని అన్నారు.

పిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ జనాభాలెక్కల్లో కులగణన చేపట్టడం కోసం వందరోజుల బిసిగర్జన కార్యక్రమం చేపడుతామని హెచ్చరించారు. తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాస్త్రీయంగా కుల సర్వే చేశారనీ కుల సర్వేలో తెలంగాణ రోల్ మోడల్ గా మారిందనీ అన్నారు. 100 రోజుల పాటు బసిహక్కుల గర్జన కార్యక్రమం జరగబోతుందనీ కొప్పుల రాజు,సిడబ్ల్యుసి సభ్యులు గత ఐదు ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ,రాహుల్ గాంధీ, ఖర్గే జనాభా లెక్కలతో పాటు కులగణన చేయాలని మోదీపై ఒత్తిడి తెస్తున్నారనీ ఆయన వివరించారు. ఫ్యామిలీ సర్వేతో పాటు ఒబిసి కులగణన చేస్తామని పార్లమెంట్ లో అమిత్ షా చెప్పారు కానీ ఫామ్ లో ఒబిసి ప్రస్తావన లేదని ఆయన ఆరోపించారు. తెలంగాణలో కులగణన చేసినప్పుడు ఒబసి కుల సంఘాలతో మాట్లాడి 134 ఒబిసి కులాలను గుర్తించారని తెలిపారు. తెలంగాణలో పర్ఫెక్ట్ గా ఒబిసి కులగణన జరిపారని గతంలో కేంద్ర ప్రభుత్వం సోషియో ఎకనమిక్ సర్వే చేసినప్పుడు 46 లక్షల కులాలు వచ్చాయి అని తెలిపారు, కులాల సంఖ్య జనాభా శాస్త్రీయంగా తేలకపోవడంతో రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు 50 శాతం సీలింగ్ విధించిందని అన్నారు.రిజర్వేషన్లపై 50 శాతం సీలింగ్ ఎత్తివేయాలని సీడబ్ల్యూసీలో నిర్ణయం తీసుకున్నామనీ అన్నారు. రవాణా, బిసిసంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ బీహార్ ఎన్నికల ముందు దేశ వ్యాప్తంగా కులగణన చేస్తామని గత సంవత్సరం ఏప్రిల్ 1 న కేంద్రం చెప్పిందనీ బీహార్ ఎన్నికల తర్వాత కేంద్రం మాట తప్పిందనీ ఎద్దేవా చేశారు. బండి సంజయ్, ఈటల రాజేందర్, ధర్మపురి అరవింద్, పాయల శంకర్ బిజెపి నాయకత్వాన్ని ఒప్పించండని కోరారు. బిజెపి నాయకత్వంపై మాట్లాడితే పదవులు పోతాయని భయపడుతున్నారా అని ప్రశ్నించారు.

## మైనారిటీ సంక్షేమ సంస్థలు సమన్వయంతో పనిచేయాలి

### సమీక్షా సమావేశంలో మంత్రి అజహరుద్దీన్



**హైదరాబాద్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** మైనారిటీల సంక్షేమ శాఖ పరిధిలోని వివిధ విభాగాలు, సంస్థలు సమన్వయంతో పనిచేస్తూ పెండింగ్ సమస్యల పరిష్కారానికి వేగంగ చర్యలు తీసుకోవాలని మైనారిటీల సంక్షేమం, ప్రభుత్వ రంగ సంస్థల శాఖ మంత్రి మహ్మద్ అజహరుద్దీన్ అధికారులను ఆదేశించారు. శనివారం సచివాలయంలోని తన ఛాంబర్‌లో మైనారిటీల సంక్షేమ శాఖ పరిధిలోని వివిధ సంస్థల చైర్మన్లు, శాఖాధిపతులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు తగిన గుర్తింపు, ప్రచారం లభించేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి సూచించారు. తమ పరిధిలోని సమస్యలను జాబితా రూపొందించుకుని, వాటిని ఒక్కొక్కటిగా పరిష్కరించుకోవాలని ఆదేశించారు.తాను తన వద్దకు వచ్చే ఫైళ్లను వెంటనే పరిశీలించి, ఎలాంటి జాప్యం లేకుండా పరిష్కరిస్తున్నానని అజహరుద్దీన్ గారు తెలిపారు. అదే విధంగా అధికారులు కూడా తమ పనుల్లో వేగం పెంచాలని, "సంక్షేమం" అనే పదానికి నిజమైన అర్థం వచ్చేలా పనిచేయాలని సూచించారు.సమీక్షా సమావేశంలో వక్ఫ్ బోర్డు, ఉర్దూ అకాడమీ, షాహీ మసీదు, టిజిఎంఆర్ఐఎస్, ఖాజీలకు సంబంధించిన అంశాలతో పాటు మైనారిటీల సంక్షేమ శాఖ పరిధిలోని ఇతర సంస్థలకు సంబంధించిన పలు సమస్యలపై చర్చించారు.

ఈ సమావేశానికి ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్, మైనారిటీల సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి అహ్మద్ నదీమ్, కార్యదర్శి బి. షఫీఉల్లా, టిజిఎంఆర్ఐఎస్ అధ్యక్షుడు ఫహీమ్ ఖురేషీ, హజ్ కమిటీ చైర్మన్ గులాం అఫ్జల్ బియాబానీ, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఉబైదుల్లా కోత్వాల్, క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ తదితర అధికారులు హాజరయ్యారు.

మైనారిటీ సంక్షేమ సంస్థల చైర్మన్లు, అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని, ప్రభుత్వానికి విమర్శలకు తావులేకుండా కార్యక్రమాలను సమర్థ వంతంగా అమలు చేయాలని మంత్రి సూచిం చారు. ఈ సందర్భంగా ఫహీమ్ ఖురేషీ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని, ప్రభుత్వ పనితీరుపై ప్రతిపక్షాలు విమర్శించేందుకు ఎలాంటి అవకాశం లేకుండా అధికారులు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని అన్నారు. ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు, పని తీరును వివరించే సమాచారంతో వక్ఫ్ బోర్డు అధికారులు సిద్ధంగా ఉండాలని సూచించారు.ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ, శ్మశానవాటికలు, సమాధుల స్థలాలకు సంబంధించిన వివాదాస్పద అంశాలు సహా పలు సమస్యలను కలెక్టర్ల సమావేశం అజెండాలో చేర్చాలని సూచించారు. తద్వారా ఇటువంటి సమస్యలను సకాలంలో పరిష్కరించే అవకాశం ఉంటుందని తెలిపారు.

మైనారిటీల సంక్షేమ శాఖ కార్యదర్శి బి. షఫీఉల్లా పలు ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలు, అత్యవసరంగా పరిష్కరించాల్సిన అంశాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

మైనారిటీల సంక్షేమ శాఖ పరిధిలోని వివిధ సంస్థలు సజావుగా పనిచేసేందుకు వాటిని పరిష్కరించాలని కోరారు.తన శాఖ పరిధిలోని విభాగాల పనితీరుకు ఎలాంటి పరిపాలనా అవరోధాలు ఎదురుకాకుండా చూస్తానని మంత్రి అజహరుద్దీన్ హామీ ఇచ్చారు.

## 22-ఎపై బిజెపి నేతల ధర్నా హాస్యాస్పదం

### పిసిసి అధికార ప్రతినిధి గౌరిసతీష్

**హైదరాబాద్, సెప్టెంబరు 5,ప్రభాతవార్త:** బిజెపి నేతలు 22ఎ పై ధర్నాలు చేయడం హాస్యాస్పదంగా ఉందనీ టిపిసిసి అధికార ప్రతినిధి గౌరి సతీష్ అన్నారు .గాంధీభవన్‌లో శనివారం మాట్లాడుతూ గతంలో 22 ఎ లేనట్లుగా మాట్లాడడం విడ్డూరం అని అన్నారు.రైతు ల గురించి మాట్లాడే హక్కు లేదనీ బిజెపి రైతు లను మోసం చేసే నల్ల చట్టాలు తెచ్చిందనీ అన్నారు.22ఎ ఉన్న అన్ని కేసులు పరిష్కరించేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నామనీ వివరించారురైతు ల పై ప్రేమ ఉంటె గిట్టుబాటు ధర ఇవ్వండనీ కోరారు. పదేళ్ల ప్రభుత్వం లో ఉన్నప్పుడు యువత ,ఉద్యోగులు కెటిఆర్‌కు కు గుర్తురాలేదా?.ఆర్థిక విధ్వంసం చేసిన మిమ్మల్ని ప్రజలు క్షమించరని అన్నారు. తెలంగాణ అభివృద్ధి, సంక్షేమం సమ స్థాయిలో ముందుకు తీసుకెళ్తున్నామని అన్నారు.



మాట్లాడుతున్న ప్రభుత్వ సలహాదారులు వి.హనుమంతరావు

## కొండా సురేఖ కాంగ్రెస్‌ను వీడరు

### ఆ అంశాన్ని అధిష్ఠానానికే వదిలేశాం

### ప్రభుత్వ సలహాదారులు వి.హనుమంతరావు

**గజ్వేల్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** కొండా సురేఖ కాంగ్రెస్ పార్టీని వీడరు అని మాజీ ఎంపి, ప్రభుత్వ సలహాదారులు వి.హనుమంతరావు అన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు అసెంబ్లీ సమావేశాలకు వెళ్లాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూంకుంట ఆంక్షరెడ్డి, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన నిరసన బైక్ ర్యాలీలో విహెచ్.హనుమంతరావు పాల్గొని మాట్లాడారు. విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా కొండా సురేఖ అంశం అధిష్ఠానానికే వదిలేశామని, కొండా సురేఖ గురించి నేనేమీ మాట్లాడదలుచుకోలేదన్నారు. కొండా సురేఖ మాత్రం కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతారని, పార్టీ వీడడంపై వస్తున్న ఊహాగానాలను నమ్మాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం బిసిలకు ప్రాధాన్యత కల్పిస్తూ వారికి తగిన రాజకీయ అవకాశాలు కల్పిస్తుందన్నారు. బిసిలకు మంత్రి పదవులు సైతం కేటాయిస్తున్నారని, సామాజిక న్యాయం, అన్ని వర్గాలకు సముచిత ప్రాధాన్యత కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్య మన్నారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఫాంహౌజ్‌ను వీడి ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి గజ్వేల్ నియోజకవర్గంలో పర్యటించాలన్నారు. గజ్వేల్‌లోనే పర్యటిస్తలేవు కానీ రాష్ట్రాన్ని ఏమి ఉద్దరిస్తావని విమర్శించారు. ఇప్పటికైనా అసెంబ్లీకి వస్తే మా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన సంక్షేమం, అభివృద్ధిపై చర్చిస్తారని, అసెంబ్లీకి రాకపోతే రాజీనామా చేసి ఫాంహౌజ్‌లోనే ఉండాలని హెచ్చరించారు.

## దేశ ఆర్థిక వ్యవస్థ 7.8 శాతం వృద్ధి

### ఆర్థిక ఉత్పత్తి విలువ రూ.81.36 లక్షల కోట్లు

### కేంద్ర గణాంకాల మంత్రిత్వ శాఖ వెల్లడి

**హైదరాబాద్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** దేశ ఆర్థిక వ్యవస్థ ప్రస్తుత 2026-27 ఆర్థిక సంవత్సరంలోని తొలి మూడు నెలల్లో 7.8 శాతం వృద్ధి సాధించింది. 2022-23ను ప్రాతిపదిక సంవత్సరంగా తీసుకున్న కొత్త జిడిపి లెక్కల ప్రకారం, ఈ మూడు నెలల్లో ధరల పెరుగుదల ప్రభావాన్ని తీసేసిన ఆర్థిక ఉత్పత్తి విలువ రూ.81.36 లక్షల కోట్లుగా ఉంది. ఈ మేరకు శనివారం కేంద్ర గణాంకాల శాఖ వీటి వివరాలను ప్రకటించింది. ప్రస్తుత ధరల ప్రకారం జిడిపి రూ.88.27 లక్షల కోట్లుగా ఉంది. 2025 ఆగస్టులో పాత 2011-12 ఆధారిత జిడిపి సిరీస్ ప్రకారం 2025-26 తొలి త్రైమాసికం (ఏప్రిల్ నుంచి జూన్ వరకు) నామినల్ జిడిపి రూ.86.05 లక్షల కోట్లుగా ఉంది. 2022-23 ఆధారిత లెక్కల విధానంలో అది రూ.80.32 లక్షల కోట్లకు వచ్చింది. తర్వాత రూ.80.44 లక్షల కోట్లకు మారి, కొత్త పారిశ్రామిక ఉత్పత్తి సూచీ, ఉత్పత్తిదారుల ధరల సూచీ వంటి గణాంకాలను చేర్చిన తర్వాత చివరకు రూ.80 లక్షల కోట్లుగా నిలిచింది. గత అంచనాతో పోలిస్తే రూ.6.05 లక్షల కోట్ల మేర నమోదైంది. బేస్ ఇయర్ మార్పు, కొత్త డేటా వనరులు, మెరుగైన లెక్కల పద్ధతులు, అందుబాటులోకి వచ్చిన కొత్త సూచికలను చేర్చడం వల్ల వరుసగా సవరణలు జరిగాయని కేంద్ర గణాంకాల శాఖ పేర్కొంది. కాగా 7.8 శాతం వృద్ధికి మద్దతుగా కొన్ని సూచికలు బలంగా ఉన్నాయి. గనులు, ఖనిజాల రంగంలో దేశ ఆర్థిక వ్యవస్థకు జోడించిన విలువ 2.4 శాతం, గనుల పారిశ్రామిక ఉత్పత్తి 1.2 శాతం, రైల్వే సరుకు రవాణా సూచీ 0.7 శాతం, సహజ వాయువు వినియోగం 2.6 శాతం, అంతర్జాతీయ విమాన ప్రయాణికులు మరియు సరుకు రవాణాకు సంబంధించిన సూచీ 19.5 శాతం వంటి ప్రతికూల సంకేతాలూ ఉన్నాయన వెల్లడించింది.

## మహబూబాబాద్ జిల్లాలో నాటుబాంబు కలకలం

**ఉమ్మడి వరంగల్ బ్యూరో, సెప్టెంబరు 5:** మహబూబాబాద్ జిల్లాలో నాటు బాంబు కలకలం సృష్టించింది. నెల్లికుదురు మండలంలోని పడమటి చెరువు ప్రాంతంలో గుర్తుతెలియని వ్యక్తులు నాటు బాంబులను దాచినట్లు తెలుస్తోంది. అక్కడ ఉన్న ఓ కుక్క బాంబును కొరకడంతో ఒక్కసారిగా భారీ శబ్దంతో పేలుడు సంభవించింది. ఈ ఘటనలో కుక్క అక్కడికక్కడే మృతి చెందింది.



పేలుడు శబ్దం వినిపించడంతో స్థానికులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. జనసంచారం ఉండే ప్రాంతంలో నాటు బాంబు లభించడంతో తీవ్ర కలకలం రేగింది. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే అక్కడికి చేరుకుని పరిశీలించారు.నాటు బాంబు అక్కడికి ఎలా వచ్చింది? ఎవరు అమర్చారు? ఏదైనా లక్ష్యంతోనే దానిని అక్కడ ఉంచారా? అనే కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. పేలుడు పదార్థాల తయారీ, వినియోగానికి సంబం ధించిన అంశాలపైనా పోలీసులు ఆరా తీస్తున్నారు. ఘటనాస్థలంలో మరేదైనా పేలుడు పదార్థాలు ఉన్నాయా అనే అనుమానంతో పరిసరాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. నాటు బాంబు పేలడంతో కుక్క మృతి చెందిన నేపథ్యంలో స్థానికుల్లో భయాందోళనలు నెల కొన్నాయి. ఈ ఘటనకు పాల్పడిన వ్యక్తులను గుర్తించేందుకు పోలీసులు వివిధ కోణాల్లో విచారణ కొనసాగిస్తున్నారు. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఎవరు పడితే వాళ్లను పార్టీలోకి చేర్చుకోం

### కొండా సురేఖ బిజెపిలో చేరతారన్న ప్రచారంపై మురళీధర్‌రావు స్పందన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,సెప్టెంబరు5:** మాజీ మంత్రి కొండా సురేఖ బీజేపీలో చేరనున్నారంటూ వస్తున్న వార్తలపై ఆ పార్టీ సీనియర్ నేత మురళీధర్‌రావు స్పందించారు. ఈ ప్రచారాన్ని ఆయన తోసిపుచ్చుతూ, పార్టీలో చేరికలపై తమకంటూ ఒక స్పష్టమైన విధానం ఉందని తెలిపారు. 'ఎవరిని పడితే వారిని పార్టీలో చేర్చుకోబోం' అని ఆయన శనివారం స్పష్టం చేశారు. కొండా సురేఖ చేరిక ప్రచారం వెనుక రాజకీయ కారణాలు ఉన్నాయని మురళీధర్‌రావు ఆరోపించారు. 'ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో అంతర్గత సంక్షోభం నెలకొంది. ఆ అంశం నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఇటువంటి కథనాలను ప్రచారంలోకి తెస్తున్నారు' అని ఆయన విమర్శించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాజకీయాలపై మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు బీజేపీనే సరైన ప్రత్యామ్నాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో బీజేపీ మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. మురళీధర్ రావు చేసిన ఈ వ్యాఖ్యలతో కొండా సురేఖ చేరికపై జరుగుతున్న ప్రచారానికి తెరపడినట్లయింది.

## జపాన్, జర్మనీలతో భాగస్వామ్యాలు.. రాష్ట్ర యువతకు ప్రపంచస్థాయి అవకాశాలు

### 119 అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా ఆధునిక నైపుణ్యాలపై శిక్షణ : మంత్రి వివేక్‌వెంకటస్వామి

**హైదరాబాద్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** తెలంగాణ యువతకు ప్రపంచస్థాయి నైపుణ్యాలు, మెరుగైన ఉపాధి అవకాశాలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్మని శక్తి, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. జర్మనీతో విజయవంతంగా కొనసాగుతున్న భాగస్వామ్య అనుభవంతోఇప్పుడు జపాన్‌లోనూ తెలంగాణ యువతకు అందుబాటులో ఉన్న విస్తృత ఉద్యోగ, విద్య, సాంకేతిక అవకాశాలను అందిపుచ్చుకునే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. ఈ మేరకు శనివారం సాయంత్రం సచివాలయంలో మీడియాతో మాట్లాడారు. తెలంగాణ యువతకు జర్మన్ భాషలో శిక్షణ ఇచ్చి, జర్మనీలో ఉపాధి అవకాశాలు కల్పించే కార్యక్రమాన్ని టామ్‌కామ్ ద్వారా ప్రభుత్వం విజయవంతంగా అమలు చేస్తోందని మంత్రి తెలిపారు. అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా ఆధునిక నైపుణ్యాలను అందించడంతో పాటు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా కరిక్యులమ్ రూపొందిస్తున్నామని చెప్పారు. జపాన్‌లో తమ పర్యటన సందర్భంగా అక్కడి ప్రభుత్వాలు, పరిశ్రమలు, సంస్థలతో జరిపిన చర్చల ద్వారా విదేశీ ఉపాధికి అవసరమైన నైపుణ్యాలు, భాష, పని సంస్కృతి, పరిశ్రమల అంచనాలపై మంచి అనుభవం లభించిందన్నారు. 'జర్మనీతో మాకు వచ్చిన అనుభవాన్ని ఇప్పుడు జపాన్‌కు విస్తరిస్తున్నాం' అని మంత్రి అన్నారు.

జర్మనీతో పాటు జపాన్‌లోనూ తెలం గాణ యువతకు పెద్దఎత్తున అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించడంతో జపాన్ పర్యటన చేపట్టినట్లు మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి సూచన మేరకు చేపట్టిన పర్యటనలో ప్రభుత్వ అధికారులు, టామ్‌కామ్ ప్రతినిధులతో పాటు అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్‌లో టాపర్‌గా నిలిచిన విద్యార్థి, ప్రిన్సిపల్‌ను కూడా ప్రతినిధి బృందంలో భాగస్వాములను చేసినట్లు చెప్పారు. విద్యార్థులు, ప్రిన్సిపల్స్‌కు నేరుగా అంతర్జాతీయ అనుభవం కల్పిస్తే.. వారు తిరిగి వచ్చి మన విద్యార్థులు, లెక్చరర్లకు ఆ అనుభవాన్ని అందించగలుగుతారు అని మంత్రి వివరించారు. జర్మనీలో మాదిరిగానే జపాన్‌లోనూ వృద్ధుల జనాభా పెరుగుతుండటంతో అనేక రంగాల్లో మానవ వనరుల కొరత ఉందని మంత్రి తెలిపారు.

దీంతో ఇంజినీర్లు, పాలిటెక్నిక్, ఐటీఐ విద్యార్థులు, నర్సులు, డ్రైవర్లు తదితరులకు భారీగా ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని చెప్పారు. జపాన్‌లో బస్ డ్రైవర్లకు కూడా భారీ డిమాండ్ ఉందని, సుమారు 10 వేల మంది డ్రైవర్ల అవసరం ఉన్నట్లు తమ పర్యటనలో వెల్లడైందని తెలిపారు. తెలంగాణలోనూ ఇదే విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోందన్నారు. 'యూనివర్సిటీ స్థాయి నుంచే విద్యార్థులను పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా సిద్ధం చేస్తే.. హైటెక్ ఉద్యోగాల్లో వారు మరింత సులభంగా రాణించ గలుగుతారు' అని మంత్రి అన్నారు. హిరోషిమా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీతో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ భాగస్వామ్యంపై చర్చలు జరిపినట్లు మంత్రి తెలిపారు. భారత్ నుంచి మరింత మంది విద్యార్థులు జపాన్‌కు వస్తే వారికి శిక్షణ, విద్య, పరిశోధనకు సహకరించేందుకు జపాన్ సంస్థలు ఆసక్తి చూపుతున్నాయని తెలిపారు.

మహిళల ఆసియా కప్

# భారత్ హ్యాట్రిక్ విక్టరీ

## పాక్‌పై 8.4 ఓవర్లలోనే భారత్ జట్టు విజయం

### సెమీస్‌కు దూసుకెళ్లిన హార్మన్‌ప్రీత్ జట్టు

**దుబాయి, సెప్టెంబరు 5:** మహిళల ఆసియా కప్‌లో భారత జట్టు హ్యాట్రిక్ విజయం సాధించింది. తక్కువ స్కోరింగ్ మ్యాచ్‌లో పాకిస్థాన్‌ను టీమిండియా చిత్తుగా ఓడించింది. శ్రీ చరణి37, ప్రేమా రావత్39ల విజృంభణతో 55కే పాక్ కుప్పకూలగా భారత మహిళ జట్టు స్వల్ప లక్ష్యాన్ని 8.4 ఓవర్లలోనే ఛేదించింది. టాపార్డర్‌ను ఫాతిమా సనా(3-17) త్వరగా వెనక్కి పంపినా కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్(18 నాటౌట్), దీప్తి శర్మ(12 నాటౌట్)లు ఒత్తిడికి లోనవ్వకుండా ఆడారు. దాంతో ఈ మెగా టోర్నీలో దాయాదిపై ఏడో విజయంతో సెమీస్‌కు దూసుకెళ్లింది భారత్. ఆసియా కప్‌లో భారత మహిళల జట్టు జైత్రయాత్ర కొనసాగుతోంది. వరసగా రెండు విజయాలతో జోరుమీదున్న టీమిండియా ఎప్పటిలానే పాకిస్థాన్‌ను చిత్తు చేసింది. ఏకపక్ష పోరులో పాక్‌ను వికెట్ల తేడాతో ఓడించింది. తొలుత స్పిన్నర్లు పంజా విసరడంతో దాయాదిని 55కే కట్టడి చేసిన భారత్ చిన్న లక్ష్యాన్ని అలవోకగా ఛేదించింది. అ టీమిండియా స్పిన్నర్లు చెలరేగిన చోట పేసర్ ఫాతిమా సనా(3-17) చకచకా మూడు వికెట్లు తీసింది.తన మొదటి ఓవర్లోనే డేంజరస్ ఓపెనర్ షఫాలీ వర్మ(12)ను ప్రతీకా రావల్(4)ను ఔట్ చేసింది. ఆ తర్వాతి బౌండరీతో ఆత్మవిశ్వాసంగా కనిపించిన స్మృతి మంధాన(9)ను సైతం ఎల్బీగా వెనక్కి పంపింది పాక్ కెప్టెన్. దాంతో 29 పరుగులకే మూడు వికెట్లు పడ్డాయి. ఆ తర్వాత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్(18 నాటౌట్), దీప్తి శర్మ(12 నాటౌట్) నింపాదిగా ఆడి పవర్ ప్లేలో వికెట్ ఇవ్వలేదు. నష్ర వేసిన 9వ ఓవర్లో వరసగా 4, 6 బాదిన కౌర్ జట్టుకు 7 వికెట్ల విజయాన్ని అందించింది. అనిశ్చితికి కేరాఫ్ అయిన పాకిస్థాన్ ఆసియా కప్‌లో టీమిండియా స్పిన్నర్లకు తలొగ్గింది. టాస్ గెలిచి బ్యాటింగ్ తీసుకున్న పాక్‌కు షఫాలీ షాకిచ్చింది. ఓపెనర్ మునీబా అలీ(13)ని బౌల్డ్ చేసి తను బ్రేకివ్వగా అక్కడి నుంచి చరణి, రావత్ చుట్టేశారు. మరో ఓపెనర్ జుల్ఫికర్(14)ను చరణి ఎల్బీగా వెనక్కి పంపింది. వీరిద్దరూ స్పిన్ మ్యాజిక్ చూపించగా పాక్ బ్యాటర్ల తడబాటు మొదలైంది.భారత బౌలర్ల ధాటికి నలుగురు డకౌటవ్వగా మునీబ చేసిన 13 రన్స్ మినహా ఎవరూ రెండంకెల స్కోర్ దాటలేదు. దాంతో.. 18.1 ఓవర్లో 55 పరుగులకే దాయాది జట్టు ఆలౌటైంది. అంతర్జాతీయ టీ20ల్లో అత్యల్ప స్కోర్‌తో చెత్త రికార్డు మూటగట్టుకుంది ఫాతిమా సనా బృందం. గతంలో 2024లో న్యూజిలాండ్‌పై 56 రన్స్‌కే పాక్ పది వికెట్లు కోల్పోయింది.

## 12న దక్షిణాఫ్రికాకు వెళ్లనున్న అసెంబ్లీ స్పీకర్, మండలి చైర్మన్?

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,సెప్టెంబరు 5:** ఈ నెల 13 నుంచి 19 వరకు 6 రోజుల పాటు దక్షిణాఫ్రికాలోని కేప్‌టౌన్‌లో జరిగే కామన్‌వెల్త్ పార్లమెంటరీ సదస్సులకు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి హాజరుకానున్నట్లు సమాచారం. దీంతో ఈ నెల 7వ తేదీన ప్రారంభమయ్యే వర్షాకాల అసెంబ్లీ సమావేశాలు 11వ తేదీలోగా ముగిసే అవకాశం ఉందని తెలుస్తోంది.



# తెలంగాణ విద్యుత్ భద్రతకు పటిష్ట కార్యాచరణ

### అంతరాయం లేకుండా బొగ్గు సరఫరా

### విద్యుత్ సంస్థల ఆర్థిక బలోపేతానికి కృషి

### అవసరాలకు అనుగుణంగా దీర్ఘకాలిక ప్రణాళిక

### డిప్యూటీ సిఎం భట్టివిక్రమార్క

**హైదరాబాద్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త :** తెలంగాణ విద్యుత్ భద్రతకు పటిష్టమైన కార్యాచరణతో ముందుకెళ్లాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. వ్యవసాయం, పరిశ్రమలు, సాగునీరు, పట్టణాభివృద్ధి రాష్ట్ర భవిష్యత్ ప్రగతికి సరిపడే ఉత్పత్తి, ప్రసార సామర్థ్యాన్ని పెంచాలన్నారు. హైదరాబాద్‌లో శనివారం రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి విద్యుత్ శాఖపై సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధి వేగాన్ని మరింత పెంచేలా రాష్ట్ర విద్యుత్ రంగాన్ని బలోపేతం చేయాలన్నారు. విద్యుత్ ఉత్పత్తిలో ఎలాంటి అంతరాయం కలగకుండా తగినంత బొగ్గు నిల్వలు, నిరంతర సరఫరా ఉండేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. సింగరేణి ద్వారా విద్యుత్ ఉత్పత్తి అవసరాలకు అనుగుణంగా బొగ్గు సరఫరా వ్యవస్థను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.

ఒడిశాలోని నైనీ బొగ్గు గని నుంచి తెలంగాణ విద్యుత్ కేంద్రాలకు బొగ్గును సకాలంలో తరలించేందుకు అవసరమైన రవాణా, లాజిస్టిక్స్‌పై తగిన చర్యలు తీసుకోవాలన్నారు. గని నుంచి రాష్ట్రంలోని విద్యుత్ కేంద్రాలకు జాప్యం జరగకుండా బొగ్గు సరఫరా చేయాలని తెలిపారు. రాష్ట్ర ఇంధన భద్రతలో నైనీ గని కీలక పాత్ర పోషించేలా పూర్తి సామర్థ్యాన్ని వినియోగించుకోవాలని పేర్కొన్నారు. విద్యుత్ సంస్థల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచడం ఒక్క శాఖ బాధ్యత కాదని, విద్యుత్ సంస్థలు, సంబంధిత శాఖతో పాటు, ఆర్థిక శాఖ సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. నగదు ప్రవాహం, పెండింగ్ చెల్లింపులు, వ్యయ అవసరాలు, ఇతర ఆర్థిక అంశాలను నిరంతరం పర్యవేక్షిస్తూ సమస్యలను ముందుగానే గుర్తించి పరిష్కరించాలని చెప్పారు. ఇందుకోసం రెగ్యులర్ కోఆర్డినేషన్ మెకానిజాన్ని ఏర్పాటు చేసి, ఆర్థిక అంశాలపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించాలని పేర్కొన్నారు. తెలంగాణ వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో భవిష్యత్ విద్యుత్ అవసరాలను ముందుగానే అంచనా వేసి సమగ్ర దీర్ఘకాలిక ఇంధన ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. వ్యవసాయం, పరిశ్రమలు, సాగునీటి ప్రాజెక్టులు, పట్టణాభివృద్ధి, కొత్తగా అభివృద్ధి చెందుతున్న రంగాల నుంచి పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌ను పరిగణనలోకి తీసుకుని ప్రణాళిక రూపొందించాలన్నారు. విశ్వసనీయమైన, అందుబాటు ధరల్లో, తగినంత విద్యుత్ ఉత్పత్తి, బలమైన ప్రసార వ్యవస్థ, పటిష్టమైన భద్రత, విద్యుత్ సంస్థల దీర్ఘకాలిక ఆర్థిక స్థిరత్వం లక్ష్యంగా ఈ ప్రణాళిక ఉండాలని స్పష్టం చేశారు. రాష్ట్ర విద్యుత్ రంగంలోని అన్ని సంస్థలు సమన్వయంతో ఒకే వ్యవస్థగా పనిచేయాలని సూచించారు.

## దివ్యాంగ విద్యార్థులకు ఫ్రీ డివైజ్‌లు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,సెప్టెంబరు5:** ప్రభుత్వ స్కూళ్లలో చదువుతున్న 46,300 మంది ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం సమగ్ర శిక్షా అభియాన్ కీలక నిర్ణయం తీసుకుంది. సెప్టెంబర్ 7 నుంచి 25 వరకు ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించనుంది. 40శాతం అంగవైకల్య ధృవీకరణ పత్రం ఉన్న విద్యార్థులకు రూ.3,500 విలువైన ఫ్రీ డివైజ్‌లను అందజేయనుంది. ఆధార్,2 ఫోటోలు,దిసబిలిటీ సర్టిఫికేట్,రేషన్ కార్డ్, ఇన్‌కమ్ కార్డులతో హాజరు కావాలి.

# బిఆర్ఎస్ పదేళ్లతో కాంగ్రెస్ వెయ్యి రోజులు బేరీజు వేయండి

### నల్లగొండ జిల్లా కాంగ్రెస్‌కు కంచుకోట

### రైతు సంక్షేమం, మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

### రూ. 344.92 కోట్లతో 11 అభివృద్ధి పనులకు శ్రీకారం

### నకిరేకల్ బహిరంగ సభలో సిఎం రేవంత్‌రెడ్డి

**నకిరేకల్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త :** నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీకి కంచుకోట అని, 2029 అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఇందిరమ్మ పాలన కొనసాగడం ఖాయమని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనను కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనతో ప్రజలు బేరీజు వేసి పోల్చి చూడాలని పిలుపునిచ్చారు. రైతు సంక్షేమం, మహిళల సాధికారత, యువతకు ఉపాధి, సామాజిక న్యాయం, అన్ని వర్గాల అభివృద్ధే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఉద్యోగాలు, రైతు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, వరి బోనస్, సంక్షేమ పథకాల అమలు వంటి ఏ అంశంపైనైనా శాసనసభలో చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రకటించారు. శనివారం నకిరేకల్ నియోజకవర్గంలో రూ.344.92 కోట్లతో చేపట్టిన 11 అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. అనంతరం ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అధ్యక్షతన నిర్వహించిన వెయ్యి రోజుల ప్రజాపాలన ప్రగతి సభ భారీ బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెయ్యి రోజుల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనను కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనతో ప్రజలు పోల్చి చూడాలని కోరారు. నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీకి కంచుకోట అని, 2029 ఎన్నికల్లోనూ కాంగ్రెస్ విజయాన్ని ఎవరూ అడ్డుకోలేరని ధీమా వ్యక్తం చేశారు. ప్రజల ఆశీర్వాదంతో ఇందిరమ్మ పాలన మరింత బలోపేతమవుతుందని అన్నారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొంటూ రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేసి రూ.30 వేల కోట్లకు పైగా ఖర్చు చేశామని తెలిపారు. గత 30 నెలల్లో రైతు భరోసా, ఉచిత విద్యుత్, వరి బోనస్, సాగునీటి పథకాలు తదితర కార్యక్రమాల కోసం రూ.1.70 లక్షల కోట్లకు పైగా వెచ్చించినట్లు వెల్లడించారు. వరి రైతులకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందిస్తున్నామని, రైతు రుణమాఫీ అంశంపై శాసనసభలో చర్చకు సిద్ధమని, ప్రతిపక్షం కూడా రావాలని సవాల్ విసిరారు. మహిళల సాధికారత కోసం అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని కొనసాగిస్తు న్నామని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ పథకాన్ని రద్దు చేయబోమని స్పష్టం చేశారు. మహిళా సంఘాలకు పెట్రోల్ బంకులు, ఆర్టీసీ నిర్వహణ, సోలార్ విద్యుత్ ప్రాజెక్టులు, స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని, సున్నా వడ్డీ రుణాలు అందిస్తున్నామని తెలిపారు. యువత కోసం భారీ ఎత్తున ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేశామని, బీఆర్ఎస్ పాలనలో నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆరోపించారు. పారదర్శకంగా ఉద్యోగ నియామకాలు చేపడుతూ యువతకు భవిష్యత్తు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమ అమరవీరుల త్యాగాలను స్మరించిన ముఖ్యమంత్రి, వారి ఆశయాలకు అనుగుణంగానే కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగిస్తోందన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై విమర్శలు గుప్పించిన సీఎం, బీఆర్ఎస్ పాలనలో కుటుంబ పాలన సాగిందని, అధికారాలు కొద్దిమందికే పరిమితమయ్యాయని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పిస్తూ ప్రజా పాలన అందిస్తోందన్నారు. ఉద్యోగాలు, రైతు సంక్షేమం, మహిళా సంక్షేమం, విద్య, అభివృద్ధి వంటి ఏ అంశంపైనైనా శాసనసభలో చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ప్రతిపక్షం సభకు వచ్చి ప్రజా సమస్యలపై చర్చించాలని సూచించారు. రానున్న రోజుల్లో సిరిసిల్ల, సిద్ధిపేట సహా రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ సభలు నిర్వహించి ప్రభుత్వ పనితీరును ప్రజలకు వివరిస్తామని తెలిపారు. తెలంగాణ ప్రజల ఆశీర్వాదంతో రైతు సంక్షేమం, మహిళల సాధికారత, యువతకు ఉపాధి, సామాజిక న్యాయం, సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ప్రజా పాలనను మరింత బలోపేతం చేస్తామని స్పష్టం చేశారు.

**రూ.344.92 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం..**

నకిరేకల్ నియోజకవర్గంలో మొత్తం రూ.344.92 కోట్ల విలువైన 11 అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. నకిరేకల్ మున్సిపాలిటీలో రూ.32 కోట్లతో నిర్మించిన 100 పడకల ప్రాంతీయ ఆసుపత్రిని ప్రారంభించారు. కేతేపల్లి మండలం గుడిపల్లిలో రూ.2.74 కోట్లతో నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ను ప్రజలకు అంకితం చేశారు. అనంతరం రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, రూ.45.60 కోట్లతో నకిరేకల్-గురజాల రోడ్డు నుంచి భైరవునిబండ, భైరవునిబండ నుంచి అమ్మనబోలు, అమ్మనబోలు నుంచి రామన్నజాపురం వరకు రహదారి నిర్మాణం, రూ.20 కోట్లతో ఇంటిగ్రేటెడ్ మండల కార్యాలయాల సముదాయం, రూ.9.85 కోట్లతో తెలంగాణ పబ్లిక్ స్కూల్, రూ.1.10 కోట్లతో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్, రూ.3.63 కోట్లతో మునిపాముల 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్, రూ.17.50 కోట్లతో పాత ఎన్‌హెచ్9 రహదారి విస్తరణ, బలోపేతం, రూ.6.25 కోట్లతో నకిరేకల్ మున్సిపల్ కార్యాలయ భవనం, రూ.6.25 కోట్లతో చిట్యాల మున్సిపల్ కార్యాలయ భవనం నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ అభివృద్ధి పనుల ద్వారా నకిరేకల్ నియోజకవర్గంలో వైద్య, విద్య, రహదారులు, విద్యుత్, పరిపాలన, మున్సిపల్ మౌలిక వసతులు మరింత బలోపేతం కానున్నాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, నల్గొండ జిల్లా ఇన్‌చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, ఎమ్మెల్సీలు నెల్లికంటి సత్యం, శంకర్ నాయక్, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# సంక్షోభాల మధ్య సమున్నత వృద్ధి

### 7.8 శాతం వృద్ధి రేటుతో ముందుకు

### ఎస్ఆర్‌సిసి పూర్వ విద్యార్థులంతా రియల్ ఓజీలే

### నక్సలిజాన్ని కూకటివేళ్లతో పెకలించాం:

### ఎస్ఆర్‌సిసి శతాబ్ది వేడుకల్లో ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 5:** యువతను ఆకట్టుకునే ప్రయత్నంలో భాగంగా ప్రధాని నరేంద్ర మోడీ జెన్‌జీ పరిభాషను ఉపయోగించారు. శ్రీరామ్ కాలేజ్ ఆఫ్ కామర్స్ శతాబ్ది వేడుకల్లో ప్రసంగించిన ఆయన తాను ఎస్ఆర్‌సీసీ పూర్వ విద్యార్థినని చెప్పుకోవడం గర్వంగా చెప్పుకునే అంశం అని పేర్కొన్నారు. ఎస్ఆర్‌సీసీ పూర్వ విద్యార్థులను ఆయన రియల్ ఓజీలు'గా అభివర్ణించారు. ఈ సందర్భంగా దేశ ఆర్థిక, విధాన రంగాల్లో చోటుచేసుకున్న మార్పులను కూడా ప్రధాని మోడీ ప్రస్తావించారు. ఒకప్పుడు భారత్‌లో పాలసీ ప్యారలసిస్ నెలకొందని ప్రపంచం ఆందోళన వ్యక్తం చేసేదని, ప్రస్తుతం దేశం అనుసరిస్తున్న డైనమిక్ విధానాన్ని ప్రపంచవ్యాప్తంగా ప్రశంసిస్తున్నారని మోడీఅన్నారు.

దేశంలో నక్సలిజాన్ని ప్రభుత్వం కూకటి వేర్లతో సహా పెకిలించి వేసిందన్నారు.ఇటీవల వెలువడిన ఆర్థిక గణాంకాలను ప్రస్తావిస్తూ భారత్ 7.8 శాతం వృద్ధిరేటుతో పునరుజ్జీవనం సాధించిందని ప్రధాని అన్నారు. జపాన్‌కు చెందిన ఓ క్రెడిట్ రేటింగ్ సంస్థ భారత్ సార్వభౌమ రేటింగ్‌ను ఇటీవల అప్‌గ్రేడ్ చేసిందని తెలిపారు. పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధ పరిస్థితులు, ప్రపంచ వాణిజ్యం ఎదుర్కొంటున్న సవాళ్ల మధ్య కూడా భారత్ ఈ వృద్ధిని సాధించిందని మోడీఅన్నారు. గత ప్రభుత్వంపై రాజకీయ విమర్శలు చేస్తూ భారత్‌ను ఫ్రాజైల్ ఫైవ్ అంటే ఐదు స్తబ్ద దేశాల జాబితాలోకి నెట్టిన వారికి ప్రస్తుత వృద్ధి గణాంకాలను అంగీకరించడం, జీర్ణించుకోవడం కష్టంగా ఉంటుందని ఎద్దేవాచేసారు. 2013లో భారత్, బ్రెజిల్, ఇండోనేషియా, దక్షిణాఫ్రికా, టర్కీలను ఫ్రాజైల్ ఫైవ్"గా పేర్కొన్నారు. బాహ్య ఆర్థిక ఒత్తిళ్లకు ఎక్కువగా గురయ్యే అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలుగా అప్పట్లో ఈ దేశాలను అభివర్ణించారు. 2013లో తాను ఈ ఎస్ఆర్‌సిసి విద్యాసంస్థను సందర్శించిన సందర్భాన్ని గుర్తుచేసుకున్నారు. అప్పటి రాజకీయ, ఆర్థిక పరిస్థితులను ప్రస్తావించారు. 2013లో ఎస్ఆర్‌సీసీకి వచ్చినప్పుడు తాను గుజరాత్ ముఖ్యమంత్రిగా మాత్రమే కాకుండా దేశంలోనే అతిపెద్ద ప్రతిపక్ష పార్టీకి నాయకుడిగా ఉన్నానని మోడీ తెలిపారు. ఆ సందర్భంగా అప్పటి ప్రభుత్వంపై విమర్శలు, రాజకీయ వ్యాఖ్యలు చేస్తారని చాలామంది భావించారని గుర్తుచేశారు. ప్రభుత్వాన్ని విమర్శించే వ్యక్తినైనప్పటికీ ఆ సందర్భంగా అలాంటి వ్యాఖ్యలు చేయకూడదని నేను నిర్ణయించుకున్నానని మోడీ చెప్పారు. ఒకే పరిస్థితిని వివిధ కోణాల్లో చూడవచ్చని ఆయన పేర్కొన్నారు. యూపీఏ2 ప్రభుత్వ చివరి సంవత్సరాల్లో భారత్ ఎదుర్కొన్న ఆర్థిక, రాజకీయ సవాళ్ల నేపథ్యంలో ప్రధాని మోడీ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది.

## చేయూత కొత్త పెన్షన్ల మంజూరుకు క్షేత్రస్థాయి పరిశీలన ప్రారంభం

### పారదర్శకంగా వెరిఫికేషన్.. 25లోపు

### వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేయాలి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబరు5:**చేయూత సామాజిక భద్రత పెన్షన్ పథకం కింద కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారికి పెన్షన్లు మంజూరు చేసేందుకు క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియను తెలంగాణ గ్రామీణాభివృద్ధి శాఖ ప్రారంభించింది. దరఖాస్తుల స్వీకరణ కొనసాగుతున్నప్పటికీ, పెన్షన్ల మంజూరులో ఎలాంటి జాప్యం లేకుండా పరిశీలన ప్రక్రియను సమాంతరంగా పూర్తి చేయాలని మంత్రి సీతక్క ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో తొలి దశలో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, అర్హులైన వారిని గుర్తించి పెన్షన్లు మంజూరు చేసేలా శాఖ మార్గదర్శకాలు జారీ చేసింది. దరఖాస్తుదారుల అర్హతను క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించేందుకు ప్రత్యేక అధికారులను నియమించారు. గ్రామీణ ప్రాంతాల్లో మండల స్థాయి అధికారులు, మున్సిపాలిటీల్లో సంబంధిత అధికారులు, మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సర్కిల్ స్థాయి అధికారులు ఈ వెరిఫికేషన్ ప్రక్రియలో పాల్గొంటారు.క్షేత్రస్థాయి పరిశీలన కోసం ప్రత్యేకంగా చేయూత వెరిఫికేషన్ మొబైల్ యాప్‌ను రూపొందించారు. నియమిత అధికారులు దరఖాస్తుదారుల వివరాలు, పత్రాలు, అర్హత ప్రమాణాలను పరిశీలించి తమ వెరిఫికేషన్ నివేదికను యాప్‌లో నమోదు చేయాల్సి ఉంటుంది. ప్రతి దరఖాస్తుదారుడి సామాజిక, ఆర్థిక పరిస్థితి, నివాస స్థితి, పెన్షన్ కేటగిరీ, పథకానికి సంబంధించిన ఇతర అర్హతలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తారు.దరఖాస్తుతో పాటు అవసరమైన పత్రాలు సమర్పించకపోతే, అర్హత నిర్ధారణకు అవసరమైన పత్రాలను సంబంధిత అధికారి సేకరించి యాప్‌లో అప్‌లోడ్ చేయాలి. అర్హతను నిర్ధారించుకుని తమ వెరిఫికేషన్ నివేదికను యాప్‌లో నమోదు చేయాల్సి ఉంటుంది.

# భిన్న ఆలోచన, భాగస్వామ్యంతో నూతన ఆవిష్కరణలు

### రష్యన్ ఫెడరేషన్ కాన్సులేట్ జనరల్ డిప్యూటీ కాన్సుల్ జనరల్ అలెగ్జాండర్ ఫోమిన్

### వైభవంగా విఐటి చెన్నై రెండురోజుల అంతర్జాతీయ సాంకేతిక ఉత్సవం

**హైదరాబాద్, సెప్టెంబరు 5,ప్రభాతవార్త:** పర్యావరణం ఇంధనభద్రత, ఆరోగ్యసంరక్షణ వంటి అంశాలలో నూతన ఆవిష్కరణలకు కొద్ది మందికే అవకాశాలు లభించడంకాదని భిన్న ఆలోచనలకు భాగస్వామ్యం కల్పిస్తే జనబాహుళ్యంకు మరింత చేరువయ్యే ఫలితాలు వస్తాయని రష్యన్ ఫెడరేషన్ కాన్సులేట్ జనరల్ డిప్యూటీ కాన్సుల్ జనరల్ అలెగ్జాండర్ ఫోమిన్ అన్నారు. వెల్లూరు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ చెన్నై యొక్క ప్రతిష్టాత్మక విద్యార్థుల అంతర్జాతీయ సాంకేతిక ఉత్సవమైన రెండు రోజుల టెక్నోవిఐటి26, గురువారం అంగరంగవైభవంగా ప్రారంభమైంది. చెన్నైలోని రష్యన్ ఫెడరేషన్ కాన్సులేట్ జనరల్ డిప్యూటీ కాన్సుల్ జనరల్ అలెగ్జాండర్ ఫోమిన్ ముఖ్య అతిథిగా హాజరుకాగా, డైమ్లర్ ఇండియా కమర్షియల్ వెహికల్స్ వైస్ ప్రెసిడెంట్ - ఆపరేషన్స్ లాజిస్టిక్స్ అరుల్సెల్వం హరికృష్ణన్ గౌరవ అతిథిగా విచ్చేశారు. వెల్లూరు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వ్యవ స్థాపకులు ఛాన్సలర్ అయిన డాక్టర్ జి. విశ్వనాథన్ ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించగా, వైస్ ప్రెసిడెంట్ అయిన డాక్టర్ జి.వి. సెల్వం ప్రత్యేక ప్రసంగం చేశారు. విఐటి చెన్నైలో బుధ,గురువారం జరిగిన టెక్నోవిఐటి 26లో 'నూతన ఆవిష్కరణలు-భిన్న ఆలోచనల భాగస్వామ్యం' ఇతివృత్తంగా 140కి పైగా కార్యక్రమాలు చేపట్టారు. టెక్నోవిఐటి26లో భారతదేశంతోపాటు 14 విదేశీ దేశాలఉజ్బెకిస్తాన్, ఫిలిప్పీన్స్, సింగపూర్, ఇండోనేషియా, దక్షిణ కొరియా, మలేషియా, జపాన్, ఫ్రాన్స్, నార్వే, రష్యా, ఆస్ట్రేలియా, టాంజా నియా, యూఏఈ ఉత్తర అమెరికా నుండి 15,000 మందికి పైగా ప్రతినిధులు పాల్గొన్నారు. టెక్నో విఐటి26ను ప్రారంభిస్తూ,అలెగ్జాండర్ ఫోమిన్ మాట్లాడుతూ, ఇంజనీరింగ్, రోబోటిక్స్, కోడింగ్, డిజైన్ అనేక ఇతర రంగాలలో పనిచేస్తున్న విద్యార్థులు యువ నిపుణులను టెక్నోవిఐటి ఒకచోట చేర్చుతుందని అన్నారు. ఈ ఉత్సవం వెనుక ఉన్న ఆలోచనే అత్యంత ముఖ్యమైనదని ఆయన తెలిపారు. ఆవిష్కరణ అనేది కేవలం కొద్దిమంది నిపుణులకే పరిమితం కాకూడదు. అది ఉత్సుకత, ప్రతిభ కొత్తదనాన్ని సృష్టించాలనే అభిరుచితో ఏకమైన విభిన్న రంగాలు నేపథ్యాలకు చెందిన ప్రజలందరికీ అందుబాటులో ఉండాలనీ కోరారు. ఆవిష్కరణ ప్రజల జీవితాలను మెరుగుపరిచినప్పుడే అది నిజంగా అర్థవంతంగా మారుతుంది' అని ఆయన అన్నారు. ఇంధన భద్రత, ఆరోగ్య సంరక్షణ, పర్యావరణ సుస్థిరత, రవాణా, ఆహార భద్రతవిద్య అందుబాటు వంటి ఉమ్మడి సవాళ్లను పరిష్కరించడంలో సాంకేతికత మనకు సహాయపడాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సవాళ్లు జాతీయ సరిహద్దులకే పరిమితం కావు, వాటి పరిష్కారాల అన్వేషణ కూడా అక్కడితో ఆగకూడదు' అని ఆయన పేర్కొన్నారు.

అరుల్సెల్వం హరికృష్ణన్ ప్రసంగిస్తూ ఏదైనా ఆవిష్కరణ లేదా సృష్టి వెనుక ఒక ఉద్దేశం లేకపోతే అది నిలవదని, ఆ ఉద్దేశం మానవాళి కోసమే ఉండాలని సూచించారు. అలా కాకపోతే, అది నిజమైన పరివర్తన కాదన్నారు. డాక్టర్ జి. విశ్వనాథన్ అధ్యక్షోపన్యాసంలో, అభివృద్ధి చెందాలని, ఆర్థికంగా ఎదగాలని కోరుకునే ఏ సమాజానికైనా విజ్ఞానశాస్త్రం, సాంకేతికత ఉపయోగపడతాయన్నారు. 'వ్యవసాయంలో ఉత్పాదకతను పెంచడానికి మనం సాంకేతికతను ఉపయోగించుకోవచ్చు.

ఇతర విదే శాలతో పోటీ పడటానికి భారతదేశం తయారీ రంగంతో సహా పలు రంగాలలో తన ఉత్పాదకతను మెరుగుపరచుకోవాలి' అని ఆయన అన్నారు. డాక్టర్ జి.వి. సెల్వం ప్రసంగిస్తూ టెక్నోవిట్ అనేది విద్యా ర్థులచే, విద్యార్థుల కోసం, విద్యార్థుల కోసమే నిర్వహించబడే కార్యక్రమం అని పేర్కొన్నారు.

ఈ ఉత్సవంలోని ప్రతి కార్యక్రమాన్ని నిర్వహించడంలో విద్యార్థులు పూర్తిగా పాలుపంచుకోవడం ద్వారా వారి నాయకత్వ లక్షణాలను పెంపొందించుకునే అవకాశం లభిస్తుంది. కార్యక్రమంలో చెన్నై ప్రోవైస్‌ఛాన్సలర్ డాక్టర్ టి. త్యాగరాజన్, డైరెక్టర్ డాక్టర్ కె. సత్య నారాయణన్, అదనపు రిజిస్ట్రార్ డాక్టర్ పి.కె. మనోహరన్ టెక్నోవిట్ కన్వీనర్ డాక్టర్ ఎం. జయసుధ కూడా పాల్గొన్నారు.

## గణేశ్ ఆగమన్‌లో అపశ్రుతి

### గుర్తుతెలియని యువకుడు డాన్స్ చేస్తూ మృతి

**హైదరాబాద్ (ముషీరాబాద్), సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** రాంనగర్ గణేష్ ఆగమన్‌లో అపశృతి చోటుచేసుకుంది. శనివారం రాత్రి రాంనగర్ చౌరస్తాలో శ్రీగణపతి ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆగమన్ కార్యక్ర మాన్ని నిర్వహిస్తున్నారు. ఆగమన్ పురస్కరించుకుని భారీ సెట్టింగ్లు, నృత్యాలు, డీజేలతో గణనాథుడిని మండపానికి తీసుకువస్తున్నారు. ఈ ఆగమన్‌లో ఒక గుర్తు తెలియని యువకుడు(18) డాన్స్ చేస్తూ క్రింద పడిపోయాడు. ఇది గమనించిన స్థానికులు డాన్స్ చేసే వారికి సమాచారం అందించగా, వారు ఆ యువకుడిని పక్కకు పడుకోబెట్టి, పట్టించుకోకుండా వెళ్లిపోయారు. ఇది గమనించిన ట్రాఫిక్ పోలీస్ కానిస్టేబుల్ అంబులెన్స్‌లో యువకుడిని గాంధీ ఆసుపత్రికి తరలించారు. అతడిని పరీక్షించిన వైద్యులు గుండెపోటుతో అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతి చెందిన యువకుడు ఎవరు, ఎక్కడి వాడు అనే విషయాలు తెలియరాలేదు. వారాసిగూడ పోలీసులు మృతుని వివరాల కోసం దర్యాప్తు చేస్తున్నారు. మృతి చెందిన యువకుడి మృతదేహాన్ని గాంధీ మార్చురీలో భద్రపరిచారు.

## అమెరికా పౌరుడికి జన్మదినం రోజున బంపర్ ఆఫర్

### రూ. లక్ష గెలిచానని అనుకుంటే రూ.9 కోట్ల బహుమతి వచ్చిన వైనం

**హైదరాబాద్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** అదృష్టవంతుడికి అన్నీ కలిసి వస్తాయి, కొండమీద వున్నా మృష్టాన్న భోజనం వచ్చేస్తుంది అన్న సామెతకు అమెరికాలోని ఇల్లినాయిస్‌కు చెందిన ఓ వ్యక్తికి సరిగ్గా సరి పోయింది. అతని పుట్టిన రోజున అదృష్టం వరించింది. స్నేహితుడు ఇ చ్చిన లాటరీ టికెట్‌తో అతను ఏకం గా మిలియన్ డాలర్లు (సుమారు తొమ్మిది కోట్ల రూపాయలు) గెలుచుకున్నాడు. అయితే తాను గెలుచుకుంది కేవలం వెయ్యి డాలర్లుగా అతను మొదట భావించగా నిర్వాహకులు ఫోన్‌చేసి మిలియన్ డాల ర్లుగా చెప్పడంతో అతను షాక్‌కు గురయ్యాడు. ఇల్లినాయిస్‌కు చెందిన ఓ వ్యక్తి తన పుట్టినరోజు సందర్భం గా చిన్నపాటి పార్టీని ఏర్పాటు చేశాడు. ఈ వేడుకకు హాజరైన అతని స్నేహితుడు కొన్ని లాటరీ టికెట్లు ఇచ్చాడు. అందులో ఆగస్టు ఎనిమిదివ తేదీన తీసిన లోట్టో మిలియన్ 2 డ్రాకు సంబంధించిన టికెట్ కూడా వుంది. ఈ టికెట్‌లోని 11, 17, 22, 26, 36, 45 నంబర్లు డ్రాలో గెలిచిన ఆరు నంబర్లతో సరి పోయాయి. అదే టికెట్‌పై మరో లైన్‌లో రెండు నంబ ర్లు సరిపోవడంతో అదనంగా రెండు డాలర్లు కూడా లభించాయి. దీంతో ఆ వ్యక్తి తనకు లాటరీ టికెట్లు ఇచ్చిన స్నేహితుడితో కలిసి టికెట్లను త నిఖీ చేసుకున్నపుడు వెయ్యి డాలర్లు మాత్రమే వచ్చాయని భావించాడు. ఇది కూడా గొప్ప విషయమని అతను భావించాడు. వెయ్యి డాలర్ల బహుమతిని తీసుకోవడానికి సదరు వ్యక్తి తన భార్యతో కలిసి ఇల్లినాయిస్‌లోని లాటరీ కార్యాలయానికి వెళ్లాడు. అయితే అక్కడ వున్న సిబ్బంది మీరు గెలుచుకుంది వెయ్యి డాలర్లు కాదు, మిలియన్ డాలర్లు అని చెప్పడంతో అతగాడు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యాడు.



చీరెను ఆవిష్కరిస్తున్న బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

# వెండి వెన్నెల చీరె

### సిరిసిల్లలో ఆవిష్కరించిన కెటిఆర్

### అత్యాధునిక హ్యాండ్‌లూమ్ మగ్గంపై తయారీ

**సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త :** చేనేత రంగంలో ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ కొత్త తరహా హ్యాండ్‌లూమ్ మగ్గాన్ని రూపొందించిన సిరిసిల్ల నేతన్న విజయ్‌ను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అభినందించారు. నేతన్న విజయ్ ఆహ్వానం మేరకు సిరిసిల్లలోని ఆయన ఇంటికి వెళ్లిన కేటీఆర్, ఎలక్ట్రానిక్ జాకార్డ్ టెక్నాలజీతో ఏర్పాటు చేసిన కొత్త హ్యాండ్‌లూమ్ మగ్గాన్ని పరిశీలించి ఆవిష్కరించారు. ఈ మగ్గంపై రూపొందించిన ప్రత్యేకమైన వెండి వెన్నెల్ల చీరను కూడా కేటీఆర్ ఆవిష్కరించారు. సిరిసిల్ల అంటే ప్రధానంగా పవర్‌లూమ్ పరిశ్రమకు పేరుగాంచిన ప్రాంతమని, అదే సమయంలో హ్యాండ్‌లూమ్ రంగాన్ని కూడా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఆధునిక సాంకేతికతను వినియోగిస్తున్నామని నేతన్న విజయ్ తెలిపారు. గతంలో సిరిసిల్లలో హ్యాండ్‌లూమ్ మగ్గాలకు మంచి ప్రాధాన్యం ఉండేదని, కాలక్రమంలో పవర్‌లూమ్‌ల విస్తరణతో హ్యాండ్‌లూమ్ రంగం తగ్గిందన్నారు. ప్రస్తుత సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని ఎలక్ట్రానిక్ జాకార్డ్‌లను హ్యాండ్‌లూమ్‌లకు అనుసంధానం చేసి కొత్త డిజైన్లతో చీరలను తయారు చేస్తున్నామని తెలిపారు. గోల్డ్, సిల్వర్ సారీస్ వంటి ప్రత్యేకమైన చీరలను ఈ మగ్గాలపై రూపొందిస్తున్నామని, వీటికి వినియోగదారుల నుంచి మంచి ఆదరణ లభిస్తోందన్నారు. ప్రత్యేకత కలిగిన చీరలకు వినియోగదారులు అదనంగా ధర చెల్లించేందుకు కూడా ముందుకు వస్తుండటంతో నేతన్నలకు మరింత ఆదాయం సమకూరుతోందన్నారు.




# మహిళల హాకీ ఆసియా కప్: భారత్ విజయంతో ప్రారంభం

## దక్షిణ కొరియాపై 4-1 తేడాతో గెలుపు

**మోకి:** మహిళల జూనియర్ ఆసియా కప్‌ను దక్షిణ కొరియాపై భారత్ ఘన విజయంతో ప్రారంభించింది. శనివారం మోకిలో జరిగిన తమ ప్రారంభ మ్యాచ్‌లో దక్షిణ కొరియాపై 4-1 తేడాతో ఘన విజయం సాధించింది. భారత్ తరఫున సానికా చంద్రకాంత్ మానే, పూర్ణిమా యాదవ్, పూజా సాహూ, మధు సిదర్ గోల్స్ చేశారు. భారత్ బలంగా ప్రారంభించి, తొలి పావుగంటలో అనేక అవకాశాలను సృష్టించుకోవడంతో 8వ నిమిషంలో ఫలించింది. సానికా చంద్రకాంత్ మానే గోల్ చేసి భారత్‌కు 1-0 ఆధిక్యాన్ని అందించింది. తదుపరి తొలి పావుగంటలో భారత్ రెండు పెనాల్టీ కార్నర్‌లను సంపాదించగా ఆ రెండు అవకాశాలను కూడా గోల్స్‌గా మలచలేకపోయింది. రెండవ క్వార్టర్ మొదటి ఐదు నిమిషాల్లోనే మరో పెనాల్టీ కార్నర్‌ను సంపాదించినా, దక్షిణ కొరియా రక్షణ పటిష్టంగా నిలిచింది. క్వార్టర్ చివరి క్షణాల్లో 30వ నిమిషంలో పూర్ణిమా యాదవ్ గోల్ చేసి భారత్ ఆధిక్యాన్ని రెట్టింపు చేసింది. దీంతో డిఫెండింగ్ ఛాంపియన్లు 2-0 ఆధిక్యంతో హాఫ్ టైంకు వెళ్లారు. మూడవ క్వార్టర్‌లో మరో పెనాల్టీ కార్నర్ లభించగా, పూజా సాహూ గోల్ చేసి స్కోరును 3-0కి చేర్చింది. ఆఖరి క్వార్టర్‌లో కూడా భారత్ మరో పెనాల్టీ కార్నర్ లభించినా దక్షిణ కొరియా ఆ ప్రయత్నాన్ని విజయవంతంగా అడ్డుకుంది. 51వ నిమిషంలో మధు సిద్ధర్ గోల్ చేసి ఆధిక్యాన్ని 4-0కి పెంచడంతో, భారత ఒత్తిడి చివరికి ఫలించింది. దక్షిణ కొరియా ఆఖరి విజిల్ వరకు పోరాడి, 57వ నిమిషంలో ఒక గోల్‌ను తిరిగి సాధించింది. చివరకు భారత్ పట్టుదలతో పోరాడి 4-1 తేడాతో విజయం సాధించింది.




## వాలీబాల్ ఛాంపియన్‌షిప్: తొలి మ్యాచ్‌లో

# చైనా చేతిలో భారత్ ఓటమి

**జపాన్:** పురుషుల వాలీబాల్ ఛాంపియన్‌షిప్‌లో హోరాహోరీగా జరిగిన తొలి మ్యాచ్‌లో భారత్, చైనా చేతిలో స్ట్రెయిట్ సెట్స్‌లో ఓటమి పాలైంది. శనివారం చైనాతో జరిగిన ఈ వాలీబాల్ కాంటినెంటల్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ 0-3 తేడాతో ఓటమిని చవిచూసింది. అయితే, జపాన్‌లోని కితాక్యూషు సిటీ జనరల్ జిమ్నాసియంలో జరిగిన పూల్ బి పోటీలో, తమ కంటే ఉన్నత ర్యాంకులో ఉన్న ప్రత్యర్థులకు గట్టి పోటీ ఇచ్చింది. చివరి దశలలో చైనా సంయమనం పాటించడంతో, రెండవ, మూడవ సెట్లు నిర్ణీత పాయింట్లను దాటి సాగడంతో భారత్ 21-25, 26-28, 25-27 తేడాతో ఓడిపోయింది. ఈ ఫలితంతో, పూల్ బిలో ఇరాన్, న్యూజిలాండ్‌లతో జరగనున్న మిగిలిన మ్యాచ్‌లలో భారత్ గట్టిగా పుంజుకోవాల్సిన అవసరం ఏర్పడింది. అయితే, జూన్‌లో అహ్మదాబాద్‌లో జరిగిన ఏవీసీ పురుషుల వాలీబాల్ కప్‌లో కాంస్యం గెలుచుకోవడంతో భారత్ ఈ టోర్నమెంట్‌లోకి ఆత్మవిశ్వాసంతో అడుగుపెట్టింది. ఆ టోర్నమెంట్ పూల్ దశలో భారత్ 5-0 రికార్డుతో అజేయంగా నిలిచి, కాంస్య పతకం కోసం జరిగిన మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ బహ్రెయిన్‌ను 3-1 తేడాతో ఓడించింది. అంతకుముందు ఇండోనేషియాతో జరిగిన ఉత్కంఠభరితమైన సెమీఫైనల్‌లో వారు 2-3 తేడాతో ఓడిపోయారు. ఈ పరిస్థితుల్లో భారత్ కీలకమైన ఇరాన్ పరీక్షను ఎదుర్కొంటోంది. ఇందులో గెలిచిన వారు 2028 లాస్ ఏంజిల్స్ ఒలింపిక్ క్రీడలలో జరిగే పురుషుల వాలీబాల్ పోటీకి నేరుగా అర్హత సాధిస్తారు. భారత్, చైనా, ఇరాన్, న్యూజిలాండ్‌లతో పాటు కఠినమైన పూల్ బిలో ఉంది.

# దులీప్ ట్రోఫీ: నేడే ఫైనల్ సమరం

## ఈస్ట్, సౌత్ మధ్య హోరాహోరీ పోరు

**చెన్నై:** దులీప్ ట్రోఫీ 2026 ఫైనల్ సమరంలో భాగంగా సౌత్ జోన్, ఈస్ట్ జోన్ జట్లు ఢీకొట్టబోతున్నాయి. ఈ నెల 6న చెన్నైలోని ఎం.ఏ. చిదంబరం స్టేడియం (చెపాక్) వేదికగా రెండ్‌బాల్ మ్యాచ్ జరగనుంది. టైటిల్ కైవసం చేసుకునేందుకు రెండు జట్లు దూకుడు కనపరుస్తున్నాయి. ఈ ఫైనల్ పోరుకు ముందు సౌత్ జోన్ జట్టుకు భారీ ఊరట లభించింది. మరోపక్క 14 సంవత్సరాల క్రితం ఇదే వేదికపై చివరి టైటిల్ గెలుచుకున్న ఈస్ట్ జోన్ దులీప్ ట్రోఫీ ఫైనల్ కోసం చెన్నైకి తిరిగి వస్తోంది చరిత్ర అడుగుజాడలను తిరగరాయాలని చూస్తుంది. ఇటీవల శ్రీలంకతో టెస్టు సిరీస్ ఆడి వచ్చిన స్టార్ పేసర్ మహమ్మద్ సిరాజ్, బ్యాటర్ దేవదత్ పడిక్కల్ తిరిగి సౌత్ జోన్ జట్టులోకి వచ్చారు. మరో ఇద్దరు స్టార్లతో పాటు సూర్యవంశీ ప్రాతినిధ్యంపై సస్పెన్స్ కొనసాగుతోంది. ఈ ఫైనల్ మ్యాచ్ కోసం సౌత్ జోన్ స్క్వాడ్‌ను మరింత బలోపేతం చేశారు. శ్రీలంకతో ముగిసిన రెండు టెస్టుల సిరీస్‌లో పాల్గొన్న హైదరాబాదీ పేసర్ మహమ్మద్ సిరాజ్, యువ బ్యాటర్ దేవదత్ పడిక్కల్ సౌత్ జోన్ జట్టులో చేరారు. వీరిద్దరి చేరికతో సౌత్ జోన్ బౌలింగ్, బ్యాటింగ్ విభాగాలు మరింత బలంగా మారాయి. కేఎల్ రాహుల్ కూడా ఈ ఫైనల్లో ఆడతాడని ప్రచారం జరిగినప్పటికీ, అతడి పాల్గొనడంపై ఇంకా ఎలాంటి అధికారిక సమాచారం వెలువడలేదు. సౌత్ జోన్ కెప్టెన్ తిలక్ వర్మ, ఈస్ట్ జోన్ సారథి ఇషాన్ కిషన్ ఫైనల్ మ్యాచ్ ఆడటంపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఈ ఇరువురు ఆటగాళ్లు ఈ నెల 13 నుంచి అఫ్గానిస్థాన్‌తో జరిగే మూడు టీ20ల సిరీస్‌కు ఎంపికయ్యారు. కాగా డిఫెండింగ్ ఛాంపియన్ సెంట్రల్ జోన్ను సెమీఫైనల్లో ఓడించి ఫైనల్కు దూసుకొచ్చిన ఇషాన్ కిషన్ నేతృత్వంలోని ఈస్ట్ జోన్ జట్టులో అనుభవజ్ఞులైన స్టార్లతో పాటు ఉత్సాహవంతులైన యువ ఆటగాళ్లు ప్రధాన బలంగా నిలిచారు.




కెప్టెన్ ఇషాన్ కిషన్ మిడిలార్డర్‌లో జట్టుకు వెన్నెముకగా నిలుస్తున్నాడు. మహ్మద్ షమీ, ముకేష్ కుమార్ ఈస్ట్ జోన్ బౌలింగ్ విభాగానికి ప్రధాన బలాలు. సెమీఫైనల్‌లో ముకేష్ కుమార్ (మొత్తం మ్యాచ్‌లో 7 వికెట్లు) ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలవగా, షమీ అనుభవం జట్టుకు అదనపు బలాన్ని ఇస్తోంది. టాప్ ఆర్డర్ విషయానికి వస్తే అభిమన్యు ఈశ్వరన్ లాంటి నమ్మకమైన ఓపెనర్లు బ్యాటింగ్ విభాగానికి పటిష్టమైన పునాదిని అందిస్తున్నారు.




## వరల్డ్ టెన్నిస్ టోర్నమెంట్..

# శ్రీనితికి డబుల్ స్వర్ణాలు

**బెంగళూరు:** భారత్‌కు చెందిన శ్రీనితి వరల్డ్ టెన్నిస్ జూనియర్ జే30 బెంగళూరు టోర్నమెంట్‌లో బాలికల సింగిల్స్, డబుల్స్ టైటిల్స్ రెండింటినీ గెలుచుకుని స్వర్ణ డబుల్ సాధించింది. బెంగుళూరులోని ఎస్ఎం కృష్ణ టెన్నిస్ స్టేడియంలో శనివారం జరిగిన ఈ మ్యాచ్‌లో 15 ఏళ్ల నాలుగో సీడ్ క్రీడాకారిణి బాలికల సింగిల్స్ ఫైనల్‌లో అహిదా సింగ్‌ను 6-4, 6-2 తేడాతో ఓడించి, ఆ తర్వాత రిద్ధి షిండేతో జతకట్టి డబుల్స్ టైటిల్‌ను కైవసం చేసుకుంది. బాలికల సింగిల్స్ ఫైనల్‌లో ఆహిదా బలమైన ఆరంభాన్ని కనబరిచింది. మొదటి, మూడవ గేమ్‌లలో శ్రీనితి సర్వ్‌ను బ్రేక్ చేసి 3-0 ఆధిక్యాన్ని సాధించింది. దీనికి ప్రతిస్పందనగా శ్రీనితి దూకుడుగా రిటర్న్‌లు చేస్తూ, నెట్ వద్ద తరచుగా దాడులు చేసింది. 4-4తో స్కోరును సమం చేసిన తర్వాత, తర్వాతి రెండు గేమ్‌లను గెలుచుకుని తొలి సెట్‌ను కైవసం చేసుకుంది. ఆమె ఆ ఊపును రెండవ సెట్‌లోకి కొనసాగించి, ఆరంభంలోనే అహిదా సర్వీస్‌ను బ్రేక్ చేసి, మ్యాచ్‌పై పట్టు సాధించింది. అహిదా తిరిగి పుంజుకోవడానికి ప్రయత్నించినప్పటికీ, శ్రీనితి సంయమనం కోల్పోకుండా మ్యాచ్‌ను 6-2 తేడాతో ముగించింది. అలాగే హోరాహోరీగా సాగిన డబుల్స్ ఫైనల్‌లో శ్రీనితి-షిండే జోహా జోడీ తమ ప్రత్యర్థి జోడీ ఖురేషీ-దీప్తి వెంకటేశన్‌పై 4-6,6-2, 13-11తో విజయంసాధించింది. ఇకబాలుర సింగిల్స్ ఫైనల్‌లో, ఆరోసీడ్ ఫజల్ అలీమీర్,అమెరికాకు చెందిన మూడోసీడ్ నియంత్ బద్రీనారాయణన్‌ను 6-4,4-6,2-0 తేడాతో ఓడించాడు. నిర్ణయాత్మక సెట్‌లో నియంత్ తొందరగా వైదొలగడంతో ఈ విజయం సాధ్యమైంది.

## యుఎస్ ఓపెన్..

# రౌండ్ 2కు శ్రీరామ్


**న్యూయార్క్:** యుఎస్ ఓపెన్‌లో జరిగిన పురుషుల డబుల్స్ తొలి రౌండ్‌లో, ఎన్ శ్రీరామ్ బాలాజీ-అతని అమెరికన్ భాగస్వామి ఇవాన్ కింగ్, డచ్ జంట సాండర్ అరెండ్స్-డేవిడ్ పెల్‌పై 3-6, 7-6(7), 7-6(10) తేడాతో విజయం సాధించే క్రమంలో ఆరు మ్యాచ్ పాయింట్లను కాపాడుకుని అద్భుతంగా తప్పించుకున్నారు. శనివారం జరిగిన ఈ టోర్నమెంట్‌లో తొలుత ఆరెండ్స్-పెల్, మొదటి సెట్‌ను 6-3తో గెలుచుకుని విజయం దిశగా సాగుతున్నట్లు కనిపించారు. కానీ బాలాజీ, కింగ్ మ్యాచ్‌ను చేజార్చుకోని వ్వలేదు. వారు రెండవ సెట్ టైబ్రేక్‌లో రెండు మ్యాచ్ పాయింట్లను కాపాడుకుని, నిర్ణయాత్మక సూపర్ టైబ్రేక్‌కు దారితీశారు. మూడవ సెట్‌లో 6-5 ఆధిక్యంలో ఉన్నప్పుడు మూడు మ్యాచ్ పాయింట్లతో సహా, డచ్ జంట మళ్లీ విజయానికి చేరువైనప్పటికీ, బాలాజీ-కింగ్ నెగ్గుకొచ్చారు.



నిర్ణయాత్మక టైబ్రేక్‌లో ఇండోఅమెరికన్ ద్వయం చివరికి తమ సంయమనాన్ని కోల్పోకుండా 12-10 తేడాతో గెలిచి, రెండో రౌండ్‌లో స్థానాన్ని ఖాయం చేసుకుంది. ఆగస్టులో కెరీర్‌లో అత్యుత్తమ డబుల్స్ ర్యాంక్ అయిన 54వ స్థానానికి చేరుకున్న ఈ 36 ఏళ్ల భారత ఆటగాడు, ఈ ఏడాది ఇప్పటికే ఫ్రెంచ్ ఓపెన్ క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నాడు. రౌండ్ ఆఫ్ 32లో బాలాజీ మరియు కింగ్ తదుపరి మొనాకోకు చెందిన 12వ సీడ్ హ్యూగో నైస్-ఫ్రాన్స్‌కు చెందిన ఎడ్వర్డ్ రోజర్‌వాసెలిన్‌లను ఎదుర్కొంటారు. ఈ సీడెడ్ జంట ఇప్పటికే తమ తొలి మ్యాచ్‌లో విజయం సాధించింది.

## రూ.980 కోట్ల రుణాల వ్యవహారంలో

# సుభాష్ చంద్రపై సిబిఐ కేసు



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 5:** ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ నుంచి సుమారు రూ.980 కోట్ల రుణాలు పొందిన వ్యవహారంలో జీగ్రూప్‌ఛైర్మన్ సుభాష్ చంద్రపై సిబిఐ కేసు నమోదుచేసింది. ఈ రుణాల కారణంగా తమకు మొత్తం సుమారు రూ.1,322 కోట్ల నష్టం వాటిల్లిందని ఎల్ఐసి హెచ్ఎఫ్ఎల్ సిబిఐకి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది.నేరపూరిత కుట్ర, మోసం, నమ్మకద్రోహం, అనుచిత ప్రయోజనాలు కల్పించడంవంటి ఆరోపణలపై సిబిఐ ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ఎల్ఐసిహెచ్ఎఫ్ఎల్ ప్రధాన కార్యాలయం నుంచి అందిన ఫిర్యాదు ఆధారంగా ఈ కేసు నమోదైంది.రెండు రుణ సదుపాయాలు.. రూ.980 కోట్లు వివిధ రుణగ్రహీత సంస్థలకు ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ మంజూరు చేసిన రెండు రుణ సదుపాయాలకు సంబంధించినదని వెల్లడించింది. మొదటి రుణం సుమారు రూ.500 కోట్లు. వసంత్ సాగర్ ప్రాపర్టీస్ ప్రైవేట్ లిమిటెడ్, దాని సహ రుణగ్రహీత పాన్ ఇండియా ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు వ్యాపార విస్తరణ కోసం టేకోవర్ అండ్ టాప్‌అప్ ఫెసిలిటీ కింద మంజూరు చేశారు. అనంతరం ఈ రుణం నిరర్థక ఆస్తిగా (ఎన్‌పీఏ) మారింది. బకాయి మొత్తం సుమారు రూ.570.50 కోట్లకు చేరింది.రెండో రుణ సదుపాయం సుమారు రూ.480 కోట్లు. డిజిటల్ సబ్‌స్క్రైబర్ మేనేజ్‌మెంట్ అండ్ కన్సల్టెన్సీ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, దాని సహ రుణగ్రహీత స్పిరిట్ ఇన్‌ఫ్రా పవర్ అండ్ మల్టీ వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు అద్దె ఆదాయాన్ని ఆధారంగా చేసుకుని ఈ రుణాన్ని మంజూరు చేశారు. ఈ రుణం కూడా అనంతరం ఎన్‌పిఎగా మారింది. బకాయి మొత్తం సుమారు రూ.507.25 కోట్లుగా ఉన్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎల్ఐసి హెచ్ఎఫ్ఎల్ ఫిర్యాదు ప్రకారం, రూ.500 కోట్ల రుణానికి సుభాష్ చంద్ర 2018 మార్చి 28న వ్యక్తిగత హామీ ఇచ్చారు. రుణం మంజూరు ప్రక్రియలో భాగంగా తన నికర ఆస్తుల విలువకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాన్ని కూడా సమర్పించారు.2018 మార్చి 28న డిఐఎం అండ్ కో జారీ చేసిన ఆ ధ్రువీకరణ పత్రంలో 2017 మార్చి 31 నాటికి సుభాష్ చంద్ర నికర ఆస్తుల విలువ 6,197.62 మిలియన్ డాలర్లు, అంటే సుమారు రూ.59,113 కోట్లుగా పేర్కొన్నారు.రెండో రుణానికి సంబంధించి ఎల్ఐసి హెచ్ఎఫ్ఎల్‌కు సమర్పించిన మరో నికర ఆస్తుల ధ్రువీకరణ పత్రంలో చంద్ర ఆస్తుల విలువ సుమారు రూ.40,562 కోట్లుగా పేర్కొన్నారు. చార్టర్డ్ అకౌంటెంట్లు ఎంపిజె అండ్ కో ఈ పత్రాన్ని 2018 జూలై 6న జారీ చేశారు. రుణాలు పొందేందుకు ఈ నికర ఆస్తుల విలువలను భారీగా పెంచి చూపించిన ధ్రువీకరణ పత్రాలను ఉపయోగించారని ఎల్ఐసి హెచ్ఎఫ్ఎల్ ఆరోపించింది. దివాలా మరియు దివాళా చట్టం (ఐబిసి) కింద సుభాష్ చంద్రపై వ్యక్తిగత దివాలా ప్రక్రియ ప్రారంభమైందని ఎల్ఐసి హెచ్ఎఫ్ఎల్ ఫిర్యాదులో పేర్కొంది.



# సావరిన్ గోల్డ్‌బాండ్లకు భారీ రిటర్నులు

**ముంబయి, సెప్టెంబరు 5:** సావరిన్ గోల్డ్ బాండ్లలో పెట్టుబడి పెట్టిన వారికి భారీ లాభం వచ్చింది. 2021-22 సిరీస్ ఆరోసిరీస్ బాండ్ల ముందస్తు రిడెంప్షన్ ధరను రిజర్వుబ్యాంకు రూ.15,334గా నిర్ణయించింది. ఈ బాండ్లను 2026 సెప్టెంబర్ 7నుంచి ముందుగానే వెనక్కి తీసుకునే అవకాశం ఉంది. 2021 సెప్టెంబర్‌లో జారీచేసిన ఈ ఎస్‌జిబిసిరీస్ ఆన్‌లైన్ కొనుగోలు దారులకు గ్రాము రూ.4,682 ధరకు లభించింది. ప్రస్తుతరిడెంప్షన్ ధరతోపోలిస్తే గ్రాముకు రూ.10,652 లాభం వస్తుంది. అంటే దాదాపు 228శాతం రాబడి. వడ్డీని ఇందులో లెక్కించలేదు. 2021లో ఈ సిరీస్‌లో రూ.1 లక్ష పెట్టుబడి పెట్టినట్లయితే బాండ్ విలువ ఇప్పుడు దాదాపు రూ.3.28 లక్షలకు చేరుతుంది. ఇది 228 శాతం మూలధన రాబడిని సూచిస్తుంది. దీనికి అదనంగా ఎస్‌జిబిపై యేడాదికి 2.50 శాతం వడ్డీ కూడా లభిస్తుంది. వడ్డీని ఆరు నెలలకు ఒకసారి చెల్లిస్తారు. ఐదేళ్లు పూర్తైన తర్వాత వడ్డీ చెల్లించేతేదీన మాత్రమే ఎస్‌జిబి ముందస్తు రిడెంప్షన్ చేయవచ్చు. రిడెంప్షన్ ధరను నిర్ణయించేందుకు ముందు మూడు పనిదినాల్లో 999 స్వచ్ఛత బంగారం ముగింపు ధరల సగటును తీసుకుంటారు. సెప్టెంబర్ 7న జరగనున్న రిడెంప్షన్‌కు సెప్టెంబర్ 2,3, 4 ధరలను పరిగణనలోకి తీసుకున్నారు.

## ఎఐ బూమ్‌తో 15.1 లక్షలకోట్ల డాలర్లకు

# బిలియనీర్ల సంపద




**ముంబయి, సెప్టెంబరు 5:** కార్పొరేట్‌రంగంలో వెల్లువలా వచ్చిన కృత్రిమమేధ బూమ్‌తో బిలియనీర్ల సంపద 15.1 ట్రిలియన్ డాలర్లకు పెరిగింది. అలాగే బిలియనీర్ల సంఖ్య 2025లో రికార్డు స్థాయికి చేరుకుంది. వెల్త్ ఇంటెలిజెన్స్ సంస్థ ఆల్ట్రాటా విడుదల చేసిన నివేదిక ప్రకారం 2025లో ప్రపంచవ్యాప్తంగా బిలియనీర్ల సంఖ్య 3,795కు చేరుకోగా, వారి మొత్తం సంపద 15.1 ట్రిలియన్ డాలర్లకు పెరిగింది. 2025లో బిలియనీర్ల సంపద 12.8 శాతం పెరిగింది. అదే సమయంలో బిలియనీర్ల సంఖ్య 8.2 శాతం పెరిగింది. ఎఐ రంగంలో వృద్ధి, టెక్నాలజీ షేర్ల మెరుగైన పనితీరు బిలియనీర్ల సంపద పెరుగుదలకు దోహదపడ్డాయి.బిలియనీర్ల సంపద పెరుగుదలకు గణనీయంగా దోహదపడిన 150 లిస్టెడ్ కంపెనీలను ఆల్ట్రాటా గుర్తించింది. గత ఐదేళ్లలో కనీసం 30 మిలియన్ డాలర్లను ఎఐలో పెట్టుబడి పెట్టిన కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ 2024-25 మధ్యకాలంలో ఎఐలో ఇలాంటి పెట్టుబడులు చేయని కంపెనీలతో పోలిస్తే 23 శాతం అధికంగా పెరిగినట్లు నివేదిక వెల్లడించింది. ఎఐతో అనుసంధానమైన టెక్నాలజీ షేర్ల అద్భుతమైన పనితీరు భారీ సంపదలను సృష్టించింది. 50 బిలియన్ డాలర్లకు పైగా సంపద కలిగిన 29 మందిని ఆల్ట్రాటా సూపర్ బిలియనీర్లుగా పేర్కొంది. వీరి మొత్తం సంపద 4.1 ట్రిలియన్ డాలర్లుగా ఉంది. ప్రపంచంలోని బిలియనీర్ల మొత్తం సంపదలో ఇది దాదాపు 27 శాతానికి సమానం. 2017లో 50 బిలియన్ డాలర్లకు పైగా సంపద కలిగిన వారు కేవలం 10 మంది మాత్రమే ఉండగా, వారి వద్ద ప్రపంచ బిలియనీర్ల సంపదలో 7.2 శాతం మాత్రమే ఉండేది. ఎఐ రంగంపై మార్కెట్ అంచనాలు, ఆల్ట్రాటా థాట్ లీడర్‌షిప్ అండ్ అనలిటిక్స్ విభాగం అధిపతి మాయా ఇంబర్గ్ మాట్లాడుతూ మార్కెట్‌లో సంపద ఒకే రంగంలో కేంద్రీకృతం కావడం తప్పనిసరిగా బబుల్‌కు సంకేతం కాదని అన్నారు. టెక్నాలజీ రంగం పైనే, అందులోనూ ఎఐపై అధికంగా ఆధారపడటం వల్ల ముప్పు ఉంటుందని పేర్కొన్నారు. ప్రపంచంలో అత్యధిక మంది బిలియనీర్లు ఉన్న ప్రాంతంగా ఉత్తర అమెరికా కొనసాగింది. ఈ ప్రాంతంలో బిలియనీర్ల సంఖ్య 11.6 శాతం పెరిగి 1,337కు చేరుకుంది. అమెరికా ప్రైవేట్, పబ్లిక్ టెక్నాలజీ మార్కెట్లలో బలమైన స్థానాన్ని కలిగి ఉండటంకూడా ఈవృద్ధికి కారణమని ఆల్ట్రాటా తెలిపింది. యూరప్‌లో బిలియనీర్ల సంఖ్య 7.9శాతం పెరిగి 1,081కు చేరుకుంది. ఆసియాలో 6.5 శాతం వృద్ధితో బిలియనీర్ల సంఖ్య 881గా నమోదైంది. ప్రపంచ బిలియనీర్లలో మహిళల వాటా 13 శాతంగా ఉంది.అత్యధిక మంది బిలియనీర్లు స్వయంగా తమ సంపదను నిర్మించుకున్నవారే. పూర్తిగా వారసత్వంగా సంపదను పొందిన బిలియనీర్లు కేవలం 8 శాతం మాత్రమే ఉన్నట్లు ఆల్ట్రాటా నివేదిక వెల్లడించింది.

# బ్యాంకింగ్ వ్యవస్థలో రూ.10.5 లక్షలకోట్ల మిగులు

**ముంబయి, సెప్టెంబరు 5:** దేశ బ్యాంకింగ్ వ్యవస్థలో మిగులు నగదు రికార్డు స్థాయికి చేరింది. దీంతో దీన్ని నియంత్రించేందుకు భారతీయ రిజర్వు బ్యాంకు తక్షణచర్యకు సిద్ధమైంది. సోమవారం రూ.ఏడు లక్షల కోట్లను 30 రోజుల పాటు బ్యాంకింగ్ వ్యవస్థ నుంచి వెనక్కి తీసుకునేందుకు వేరియబుల్ రేట్ రివర్స్ రెపో వేలం నిర్వహించనున్నట్లు ఆర్‌బిఐ ప్రకటించింది. ఇటీవల నిర్వహించిన లిక్విడిటీ ఆపరేషన్లతో పోలిస్తే ఇది ఎక్కువ కాలం ఉండే చర్య. గతంలో గరిష్ఠంగా 15 రోజుల వరకు మిగులు నగదును తీసుకునేలా వేలం నిర్వహించారు. ఇప్పుడు 30 రోజుల పాటు నిధులను ఆర్‌బీఐ వద్ద ఉంచే అవకాశం ఉంది. దీంతో స్వల్పకాలిక మనీ మార్కెట్‌పై కేంద్ర బ్యాంకుకు మరింత నియంత్రణ లభించనుంది. ప్రస్తుతం దేశ బ్యాంకింగ్ వ్యవస్థలో దాదాపు




రూ.10.5 లక్షల కోట్ల మిగులు నగదు ఉన్నట్లు అంచనా. విదేశాల్లో ఉన్న భారతీయులు బ్యాంకుల్లో భారీగా డాలర్ డిపాజిట్లు చేయడంతో ఈ పరిస్థితి ఏర్పడింది.

ఆ విదేశీ కరెన్సీని ఆర్‌బిఐ రూపాయల్లోకి మార్చడంతో బ్యాంకింగ్ వ్యవస్థలోకి పెద్ద మొత్తంలో నగదు వచ్చింది. విదేశాల్లో ఉన్న భారతీయుల నుంచి డాలర్ డిపాజిట్లను ఆకర్షించేందుకు ఆర్‌బిఐ తీసుకొచ్చిన పథకం భారీగా విజయవంతమైంది. ఆగస్టులో పథకం ముగిసే సమయానికి రికార్డు స్థాయిలో 127 బిలియన్ డాలర్లు సమీకరించారు.

నిర్ణీత గడువు కంటే నెల ముందుగానే ఈ పథకాన్ని ముగించారు. బ్యాంకులు, ప్రభుత్వ రంగ సంస్థలకు కల్పించిన ఇతర రుణ సదుపాయాలతో కలిపి ఆర్థిక వ్యవస్థలోకి దాదాపు 136.4 బిలియన్ డాలర్లు వచ్చాయి. భారీగా నగదు రావడం వల్ల బ్యాంకుల మధ్య రాత్రికి రాత్రి జరిగే రుణాల వడ్డీ రేట్లు కూడా తగ్గుతున్నాయి. ప్రస్తుతం వెయిటెడ్ యావరేజ్ కాల్ రేట్ ఆర్‌బిఐ పాలసీ రేటు కంటే దిగువకు చేరింది. మిగులు నగదును క్రమంగా వెనక్కి తీసుకుంటూ మార్కెట్లపై ప్రభావం పడకుండా చూడటం ఇప్పుడు ఆర్‌బీఐ ముందున్న ప్రధాన సవాలుగా మారింది.

# మార్కెట్‌లోకి 12 కొత్త ఫండ్ ఆఫర్లు




**ముంబయి, సెప్టెంబరు 5:** మ్యూచువల్ ఫండ్ మార్కెట్లో పెట్టుబడులు పెట్టాలనుకునే వారికి, పోర్ట్ ఫోలియోను వైవిధ్యపరుచుకోవాలనుకునే ఇన్వెస్టర్లకు అసలైన సమయం వచ్చింది. ప్రస్తుతం మార్కెట్లో వివిధ ఫండ్ హౌస్‌లు ప్రారంభించిన 12 కొత్త ఫండ్ ఆఫర్లు సబ్‌స్క్రిప్షన్ కోసం అందుబాటులోకి వచ్చాయి. వివిధ కేటగిరీలకు చెందిన ఈ ఎన్ఎఫ్ఒలలో ఇండెక్స్ ఫండ్లు, థిమాటిక్ ఫండ్లు, స్థిరమైన రాబడులు ఇచ్చే డెట్ ఫండ్లు అందుబాటులో ఉన్నాయి. తక్కువ ధరలో అంటే యూనిట్ విలువ రూ.10ల ప్రాథమిక ధరతో కూడా వచ్చే న్యూఫండ్ ఆఫర్లు ఉన్నాయి. మార్కెట్ సూచీలైన నిఫ్టీ, సెన్సెక్స్ ట్రాకింగ్ ఆధారంగా తక్కువ నిర్వహణ వ్యయంతో పని చేసే అనేక ప్యాసివ్ ఇండెక్స్ ఫండ్లు ఈ లిస్టులో ఉన్నాయి. డిజిటల్ ఇండియా, ఇన్నోవేషన్, కన్జంప్షన్ రంగాలను లక్ష్యంగా చేసుకుని పనిచేసే ప్రత్యేక థిమాటిక్ ఫండ్లు సైతం ఇందులో ఉన్నాయి. మార్కెట్ హెచ్చుతగ్గుల నుంచి రక్షణ కోరుకునే ఇన్వెస్టర్ల కోసం తక్కువ రిస్క్ కలిగిన ఫిక్స్‌డ్ ఇన్‌కమ్, హైబ్రిడ్ ఆప్షన్లు సైతం అందుబాటులోకి తీసుకొచ్చారు. సాధారణంగా వీటిల్లో కనీస పెట్టుబడి రూ.100 నుంచి రూ.5000 మధ్య ఉంటుంది. లైఫ్ సైకిల్ ఫండ్స్ కేటగిరీలో ఐసిఐసిఐ ప్రూ లైఫ్ సైకిల్ ఫండ్ 2031 ఐసిఐసిఐ ప్రూ లైఫ్ సైకిల్ ఫండ్ 2036, ఐసిఐసిఐ ప్రూ లైఫ్ సైకిల్ ఫండ్ 2041, జెరోధా లైఫ్ సైకిల్ ఫండ్ 2031,న్యూ ఫండ్ ఆఫర్స్ సబ్‌స్క్రిప్షన్ ప్రారంభించాయి. ఈ మూడు పథకాలు సెప్టెంబర్ 9, 10 తేదీల్లో సబ్‌స్క్రిప్షన్ ముగించనున్నాయి. ఇండెక్స్ ఫండ్స్ కేటగిరీలో యుటిఐ బిఎస్ఇ ఇండియా సెక్టార్ లీడర్స్ ఇండెక్స్ ఫండ్, నావీ నిఫ్టీ ఆర్ఇఐటిఎస్ అండ్ రియాల్టీ ఇండెక్స్ ఫండ్ సబ్‌స్క్రిప్షన్ ప్రారంభించాయి. ఈరెండు ఫండ్లు ఈనెల 10, 11 తేదీల్లో సబ్‌స్క్రిప్షన్ ముగించనున్నాయి. పాసివ్ ఫండ్స్ కేటగిరీలో యుటిఐ బిఎస్ఇ ఇండియా లీటర్స్ ఇటిఎఫ్, ఐసిఐసిఐ ప్రూడెన్షియల్ డైనమిక్ అసెట్ అలకేషన్ పాసివ్ ఫండ్ ఆఫ్ ఫండ్ సబ్‌స్క్రిప్షన్ ఇప్పటికే ప్రారంభం కాగా ఈ 2 ఫండ్లు ఈనెల 9, 11 తేదీల్లో సబ్‌స్క్రిప్షన్ ముగించనున్నాయి. మల్టీ క్యాప్ కేటగిరీ నుంచి ద వెల్త్ కంపెనీ మల్టీ క్యాప్ ఫండ్ సబ్‌స్క్రిప్షన్ కోసం వచ్చింది. సెప్టెంబరు 10వ తేదీ వరకు కొనసాగనుంది. మోనార్క్ ఓవర్‌నైట్ ఫండ్ సబ్‌స్క్రిప్షన్ సెప్టెంబర్ 7వ తేదీతో ముగుస్తుంది. థిమాటిక్ ఫండ్ కేటగిరీ నుంచి మోతీలాల్ ఓస్వాల్ క్వాలిటీ ఫండ్ సబ్‌స్క్రిప్షన్ కోసం వచ్చింది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., IslamiaJr.College Compound, MGM Road, Warangal-506002. RNI No.64849 Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act.